నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

సంపుటి 11 | సంచిక 125

గురువారం | 1 మార్చి 2018 | హైదరాబాద్ | పేజీలు 12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, ఫాల్గుణ మాసం, శుక్ల పక్ష తిథి : చతుర్దశి ఉ.8.31, పౌర్ణమి తె.5.03, మఖ రా.12.07, వర్జ్యం మ. 12.42 నుంచి 2.14 వరకు, రాహుకాలం: మ.1.30 నుంచి 3.00 వరకు; దుర్ముహూర్తం: ఉ. 10.00 నుంచి 10.48 వరకు, తిరిగి మ. 2.48 నుంచి 3.36 వరకు సూర్యోదయం : ఉ.6.38 గం; సూర్యాస్తమయం: సా. 6.19 గం.

బిజెపితో దోస్తీ కట్?

ప్రాణం ఉన్నంత వరకు పార్టీని విలీనం చేయం

- మనతో చెప్పకుండానే పొత్తు లేదన్నారు • పొత్తు ధర్మానికి బీజేపీ నేతలు విఘాతం • రెండు రాష్ట్రాలో పార్టీని కాపాడుకోవాలి • బీజేపీ నేతల తీరుపై చంద్రబాబు ఫైర్ • పార్టీ విలీనం గురించి మాట్లాడే హక్కు ఎవరికీ లేదు • మోత్కుపల్లిపై చంద్రబాబు ఆగ్రహం • టీడీపీ పార్టీకి ఇక అందుబాటులోఉంటా • తెలంగాణ నేతలకు దశ,దిశా నిర్దేశనం • మాకు జూనియర్ ఎన్టీఆర్ కావాలి • నినాదాలు చేసిన టిడిపి శ్రేణులు • తెలుగుదేశం పార్టీ తెలంగాణలో చిరస్థాయిగా ఉంటుందన్న చంద్రబాబు



బీజేపీతో తెలుగుదేశం పార్టీకి ఉన్న బంధం తొలగిపో యినట్లైంది. వచ్చే ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామంటూ పార్టీ నేతలకు చంద్రబాబు నాయుడు చెప్పకనే చెప్పారు. బీజేపీ, తెలుగుదేశం పార్టీ పొత్తు ధర్మాన్ని బీజేపీ నేతలు తూట్లు పొడిచారంటూ పార్టీ జాతీయ అధ్యక్షు డు నారా చంద్రబాబునాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః రెండు పార్టీలు పొత్తుతో ఎన్నికల్లో గెలిచినపుడు ఏ ఒక్క పార్టీనేతలు పొత్తులపై చర్చించి నిర్ణయం తీసుకోవాలన్నారు. 2014 ఎన్నికల సమయంలో బీజేపీతో పెట్టుకున్నాం. మనం ఇరవై సీట్లు గెలిచాం. ఆ సందర్భంగా ఒక ఎమ్మెల్సీని కూడా గెలిపించాం. తర్వాత వచ్చిన రాజకీయ పరిణామాల్లో మనకు చెప్పకుండానే బీజేపీ తెలుగుదేశం పార్టీతో పొత్తు లేదని వాళ్లే ప్రకటించారు. రెండు పార్టీలు పొత్తు పెట్టుకున్నప్పుడు ఏది చేసినా చెప్పి చేయాలి. కానీ బీజేపీ అలా చేయలేదని ఆగ్ర హం వ్యక్తం చేశారు. దీంతో ఆ పార్టీతో తెగతెంపులు చేసుకుంటున్నట్లు చంద్ర బాబు నాయుడు పార్టీ నేతలకు సంకేతాలిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఇతర పార్టీలతో టీడీపీ విలీనంపై వస్తోన్న పలు ఊహాగానాలపై ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. ఏ పార్టీ లోనూ టీడీపీతో విలీనం జరగబోదని స్పష్టం చేశారు. బుధవారంనాడు హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో పార్టీ నేతలతో భేటీలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశా రు. ప్రజా సమ స్యలపై నాయకులు తిరుగులేని పోరాటం చేయాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ శ్రేయస్సు కోసం కొన్ని సార్లు ఇతర పార్టీలతో పొత్తుపెట్టుకోవడం జరుగుతుందన్నారు. జీవితంలో ఇతర పార్టీలతో తెదేపాను విలీనం చేయబోమని ఈ సందర్భ ంగా చంద్రబాబు తేల్చిచెప్పారు. తెదేపా చిరస్థాయిగా ఉంటుందన్నారు. టీడీపీని ఏ పార్టీలో కలిపే ప్రసక్తే ఉండదన్నారు. పార్టీ మనుగడ కోసం కార్యకర్తలు కొన్ని విషయాలు గుర్తుంచు కోవాలని సూచించారు. కొంతమంది నాయ కులు పార్టీ వీడినా నష్టంలేదన్నారు. కార్యకర్తలు టీడీపీ తోనే ఉన్నారన్నారు. అన్ని మిగతా 6లో



జీవితంలో ఇతర పార్టీలతో తెదేపాను విలీనం చేయబోమని ఈ సందర్భంగా చంద్రబాబు తేల్చిచెప్పారు. తెదేపా చిరస్థాయిగా ఉంటుందన్నారు. టీడీపీని ఏ పార్టీలో కలిపే ప్రసక్తే ఉండదన్నారు. పార్టీ మనుగడ కోసం కార్యకర్తలు కొన్ని విషయాలు గుర్తుంచు కోవాలని సూచించారు. కొంతమంది నాయ కులు పార్టీ వీడినా నష్టంలేదన్నారు.

కంచి స్వామి నిర్యాణం

ఆసుపత్రిలో కన్నుమూసిన జయేంద్ర సరస్వతి

- శివైక్యం చెందిన జయేంద్ర సరస్వతి • ఆయన వయసు 82 సంవత్సరాలు • ఆవేదనలో మునిగిపోయిన భక్తులు • జయేంద్ర సరస్వతి అసలు పేరు సుబ్రహ్మణ్య మహదేవ అయ్యర్ • 1935 జూలై 18న తంజావూరు జిల్లాలో జననం • 1954 మార్చి 22న జయేంద్ర సరస్వతిగా మారారు • లక్షలాది భక్తుల హృదయాల్లో జీవించారు : మోడీ • భౌతికంగా లేకపోయినా అందరి గుండెల్లో ఎప్పటికీ ఉంటారు • జయేంద్ర సరస్వతి మృతిపై మోడీ, చంద్రబాబు, కేసీఆర్, జగన్

కాంచీపురం : కంచి కామకోఠి పీఠాధిపతి జయేంద్ర సరస్వతి మహా నిర్యాణం చెందారు. బుధవారం ఉదయం ఆయన శివైక్యం చెందారు. ఆయన వయసు 82 సంవత్సరాలు. కంచి కామకోటి పీఠానికి జయేంద్ర సరస్వతి 69వ పీఠాధిపతి. కాంచీపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన దేహాన్ని వీడారు. మనకు అందుతున్న సమాచారం ప్రకారం, బుధవారం ఉదయం ఆయనను స్థానికంగా ఉన్న ఏబీసీ ఆసుపత్రికి హుటాహుటిని తరలించారు. వైద్యులు తమ వంతు ప్రయత్నం చేసినప్పటికీ, ఫలితం దక్కలేదు. గత కొన్ని రోజులుగా ఆయన అనారోగ్యంతో ఉన్నారు. ఆయన నిర్యాణం చెందారన్న వార్తతో భక్తులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. కంచి కామకోఠి పీఠాధిపతి జయేంద్ర సరస్వతి బుధవారం ఉదయం పరమపదించారు. కొంత కాలంగా శ్వాససంబంధ వ్యాధితో బాధ పడుతున్న ఆయన బుధవారం ఉదయం కాంచీపురంలోని ఓ ప్రైవేట్



ఆసుపత్రిలో తుది శ్వాస వదిలారు. జయేంద్ర సరస్వతి అసలు పేరు సుబ్రహ్మణ్య మహదేవ అయ్యార్. 1935 జూలై 18న తమిళనాడులోని తంజావూరు జిల్లా ఇరునీకల్ గ్రామంలో ఆయన జన్మించారు. 1954 మార్చి 22న ఆయన జయేంద్ర సరస్వతిగా మారారు. 1994 జనవరి 3 నుంచి కంచి పీఠాధిపతిగా మిగతా 6లో

ఆర్థికశాఖ మాజీ మంత్రి చిదంబరం కుమారుడు


కార్తి అరెస్ట్



- విదేశాల నుంచి రాగానే ఎయిర్‌పోర్టులో అరెస్ట్
- ఒకరోజు కస్టడీకి అనుమతించిన న్యాయస్థానం

5లో

సాగర్ దగ్గర ఉద్రిక్తత



- మోహరించిన ఏపీ, తెలంగాణ పోలీసులు • కృష్ణా జలాలపై ఆంధ్రా కిరికిరి • వాటాకు మించి వాడకం • ఆంధ్రాకు నీటి విడుదల నిలిపివేయాలని బోర్డు ఆదేశాలు • కుడికాలువకు నీళ్ళు విడుదల చేయాలని కోరిన ఏపీ అధికారులు • ఇప్పటికే ఎక్కువ ఇచ్చామన్న తెలంగాణ • నల్లగొండ కలెక్టర్,ఎస్పీకి సాగర్ అధికారుల ఫిర్యాదు

3లో

ఇండియాకు రానేరాను

- సీబీఐకి స్పష్టం చేసిన నీరవ్ మోడీ • విదేశాల్లో నాకు చాలా వ్యాపారాలు ఉన్నాయి • విచారణకు సహకరించలేను • సీబీఐకి నీరవ్ సమాచారం • విచారణకు హాజరు కావాలని సీబీఐ, ఈడీ నుంచి నీరవ్‌కు ఈ-మెయిల్ • తిరిగి ఈ-మెయిల్ ద్వారానే స్పందించిన నీరవ్ మోడీ • తాను ఎక్కడ ఉన్నానన్న విషయాన్ని కూడా ప్రస్తావించని నీరవ్ • కఠిన చర్యలుంటాయన్న సీబీఐ



5లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

కన్నీటి వీడ్కోలు

- అభిమానుల అశ్రునయనాల మధ్య ముగిసిన శ్రీదేవి అంత్యక్రియలు • అంత్యక్రియలకు వివిధ భాషలకు చెందిన సినీ ప్రముఖులు హాజరు • ప్రభుత్వ అధికార లాంఛనాలతో అంత్యక్రియలు • ఏడు కిలో మీటర్లు సాగిన అంతిమ యాత్ర • విల్లే పార్లేలోని సేవా సమాజ్ శ్మశానవాటికలో అంత్యక్రియలు





ముంబయి : సినీనటి శ్రీదేవి అంతిమ సంస్కారాలు బుధవారం సాయంత్రం ముంబయి విల్లే పార్లేలోని సేవా సమాజ్ శ్మశాన వాటికలో ముగిశాయి. కడసారి ఆమెను చూసేందుకు అభిమానులు భారీగా తరలి వచ్చారు. మహారాష్ట్ర ప్రభుత్వ అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి. అంత్యక్రియలకు వివిధ భాషలకు చెందిన సినీ ప్రముఖులు హాజరయ్యారు. దశాబ్దాల పాటు వెండితెరను రాణిలా ఏలిన మిగతా 6లో

అధోగతిలో రాష్ట్రం

వంద రోజులు దాటిన వైఎస్ జగన్ పాదయాత్ర

- రెండు తెలుగు రాష్ట్రాలలో వైసీపీ శ్రేణుల సంబరాలు • తమ అధినేతకు అండగా పలు సేవా కార్యక్రమాలు • గుళ్లలో పగిలిన కొబ్బరికాయలు-తమ నేతకు మేలు జరగాలని ఆలయాలలో ప్రత్యేక పూజలు • పలు చోట్ల స్వచ్ఛంద కార్యక్రమాలు • అభివృద్ధి అంటే ఏమిటో చంద్రబాబు తెలుసుకోవాలి • చీమకుర్తి బహిరంగ సభలో వైఎస్ జగన్ • ఏ వర్గం పురోగతి సాధించిందని బాబు పాలన బాగుందంటున్నారు • హోదాపై చంద్రబాబువి పుటకో మాట • హోదా వల్ల ప్రయోజనాలేమిటో నేను చెబుతా వినండి బాబు • అక్కా చెల్లెమ్మలు లక్షాధికారులు కావాలన్నది నాన్న కల • అదే నా కల కూడా • నెరవేర్చి చూపుతానన్న జగన్



తిరోగమనానికి పురోగమనానికి మధ్య తేడా చంద్రబాబుకు తెలియదా అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. ఓ ఎల్లో మీడియాలో బాబు పాలన బాగుంది అని రాశారని విమర్శించారు. అభివృద్ధి అంటే ఏమిటో చంద్ర బాబుకు నేను చెబుతానని ఆయన పేర్కొన్నారు. నాలు గేళ్ల కిందట పాలన బాగుందో ఇప్పుడు బాగుందో మీరంతా బాబు బుర్ర తిరిగేలా ప్రశ్నించాలని కోరారు.

(చీమకుర్తి నుంచి సూర్య పొలిటికల్‌బ్యూరో ప్రత్యేక ప్రతినిధి) : "రైతులు ముం దడుగు వేశారా, అప్పుల పాలయ్యారా, రైతులకు గిట్టుబాటు ధరలు వచ్చాయా, రైతులు అవస్థలు పడుతున్నారా, పొదుపు సంఘాల అక్కా చెల్లెమ్మలు లక్షాధికారులు అయ్యారా, బ్యాంకుల్లో వాళ్ల బంగారం తనఖాలో ఉన్నాయా, నాలుగేళ్ల పాలనలో ఫోన్ కొడితే ఇంటికే మద్యం వచ్చేలా చంద్రబాబు పాలన ఉందా లేదా ఆత్మ విమర్శ చేసుకోవాలి, చంద్రబాబు పాలనలో ఉద్యోగాలు వచ్చాయా పిల్లలు ఉద్యోగా లకోసం వలస వెళ్తున్నారా." అని ప్రశ్నిస్తున్నాను. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని పరిశ్రమలు అన్నీ మూతప డిపోయే పరిస్థితి వచ్చిందని ధ్వజమెత్తారు. ప్రకాశం జిల్లాలో దాదాపు రెండు వేలకు మిగతా 6లో



జగన్ 100 రోజుల పాదయాత్రపై ప్రత్యేక కథనాలు - లోపలి పేజీల్లో



అంతా ఇంతే!



నేను ఆ పార్టీలో చేరలేదు, ఇది హోళీరంగే.

టెక్నాలజీ ద్వారా అద్భుతాలు



- టీ యాప్ ఫోలియో విడుదల • 150 పౌరసేవలు అందుబాటులోకి • ఏడాదిలోగా వెయ్యి అందుబాటులోకి తీసుకొస్తాం • టీ వ్యాలెట్ ద్వారా రూ.120 కోట్ల లావాదేవీలు • ఏడాది చివరిలోపు టీ ఫైబర్ ప్రాజెక్టు పూర్తి • టీ వాలెట్ మాధ్యమంగా రూ. 120 కోట్ల లావాదేవీలు: మంత్రి కేటీఆర్

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః టీ యాప్ ద్వారా 150సేవలను వినియోగించుకునే అవకాశం ఉందని ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్‌శాఖ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. టీ యాప్ ఫోలియోను మంత్రి ఆవిష్కరించారు. ఐటీసీ కాకతీయ హోటల్లో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీ బూర నర్సయ్య గౌడ్, డీజీపీ మహేందర్‌రెడ్డి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి రాజేశ్వర్ తివారీ, ఐటీ సెక్రటరీ జయేశ్ రంజన్, పౌర సరఫరాల శాఖ కమిషనర్ సీవీ ఆనంద్, మీసేవ కమిషనర్ వెంకటేశ్వరరావు హాజర య్యారు. అన్నీ మొబైల్ ఆధారిత సర్వీసెస్‌ను ఒకే ప్లాట్ ఫామ్‌గా టీ యాప్ నిలవనుందని అధికారులు తెలి పారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీలలో తెలంగాణ ముందంజలో ఉందని తెలిపారు. ప్రభుత్వం తీసుకొచ్చిన టీ వ్యాలెట్ ద్వారా 120 కోట్ల లావాదేవీలు జరిగాయన్నారు. టెక్నాలజీ ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చని కేటీఆర్ వెల్లడించారు. ఈ ఏడాది చివరిలోపు టీ ఫైబర్ ప్రాజెక్టును పూర్తి చేయడమే లక్ష్యమన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల యాప్‌ను ఈ టీ-యాప్ మిగతా 6లో

యువత కోసం ఏం చేయడానికైనా సిద్ధమే

వైసీపీ ఎంపీ వరప్రసాద్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెట్టుబడుల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని వైసీపీ ఎంపీ వరప్రసాద్ మండిపడ్డారు. బుధవారం మీడియా తో మాట్లాడిన ఆయన, అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాలుగేళ్లలో చేసింది ఏమీ లేదని విమర్శించారు. రాష్ట్రానికి పదిహేనేళ్లు ప్రత్యేకహోదా కావాలని అడిగిన చంద్రబాబు మళ్లీ ఎందుకు మాట మార్చారని ప్రశ్నించారు. నలభై ఏళ్ల అనుభవం ఉండి కూడా రాష్ట్రానికి చంద్రబాబు చేసింది ఏమీ లేదని, అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని నిప్పులు చెరిగారు. పెట్టుబడుల పేరుతో సదస్సు పెట్టి దాదాపు 20లక్షల ఉద్యోగాలు వస్తున్నాయ ంటూ డప్పుకొట్టుకున్నారని, కానీ ఇప్పటి వరకూ సాధించింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. ప్రత్యేక హోదా వస్తేనే రాష్ట్రానికి రాయితీల రూపం లో ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. కానీ చంద్రబాబు మాత్రం ప్రత్యేక ప్యాకేజీకి ఎందుకు ఒప్పుకున్నారంటూ ప్రశ్నించారు. అసలు ప్రత్యేక ప్యాకేజీలో ఏం వచ్చిం దో, అందులో ఏముందో ఏరోజు అగిడిన పాపాన పోలేదని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదు సంతకాలు చేస్తానని చెప్పిన చంద్రబాబు ప్రజలను మోసం చేశారని విమర్శించారు.రైతులకు రుణమాఫీ పూర్తిగా చేయకపోవడంతో వడ్డీల భారంతో సతమత మౌతున్నారని అన్నారు. బెల్టు షాపులను పూర్తిగా నిషేధిస్తామని ప్రకటించిన చంద్రబాబు వాటిని రద్దు చేయకుండా మహిళలను మోసం చేశారంటూ మండి పడ్డారు. నలభై ఏళ్ల అనుభవం అని చెప్పుకొనే చంద్రబాబు రాజకీయ అనుభవం లో ఏఒక్క మంచి పనినైనా చేశారా అని ప్రశ్నించారు. అవినీతిలో ఆంధ్రప్రదేశ్ ను మొదటి స్థానంలో తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదేనని ఎద్దేవా చేశారు. పోలవరం, ప్రత్యేక ప్యాకేజీపై శ్వేతపత్రం కావాలని డిమాండ్ చేశారు. ఇన్నేళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు ఊసరవెల్లిలా రంగులు మారుస్తున్నా రంటూ విమర్శించారు. అన్నారు.



వంద రోజులు దాటిన జగన్ పాదయాత్ర

- రెండు తెలుగు రాష్ట్రాలలో వైసీపీ శ్రేణుల సంబరాలు
- తమ అధినేతకు అండగా పలు సేవా కార్యక్రమాలు
- గుళ్లలో పగిలిన కొబ్బరికాయలు-తమ నేతకు మేలు జరగాలని ఆలయాలలో ప్రత్యేక పూజలు
- పలుచోట్ల స్వచ్ఛంద కార్యక్రమాలు

(ఏపీ–పొలిటికల్‌బ్యూరో): వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర 100వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో వైసీపీ నేతలు, కార్యకర్తలు కేకులు కట్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, వారి బాధలు వింటూ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రను ముందుకు సాగిస్తున్నారు. పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగాలని ఆలయాలలో ప్రత్యేక పూజలు కూడా నిర్వహిస్తున్నారు. తమ నాయకుడి పాదయాత్ర వంద రోజులు పూర్తి కావడంతో సేవా కార్యక్రమాలు చేపట్టారు.

తూర్పుగోదావరి జిల్లా: పాదయాత్ర వంద రోజులు పూర్తయిన సందర్భంగా వైసీపీ నాయకులు పిఠాపురం పాదగయ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వైఎస్ జగన్ ప్రజాసంకల్పయాత్ర విజయవంతంగా పూర్తి చెయ్యాలని కోరుతూ పురుహూతిక అమ్మవారికి 101 కొబ్బరి కాయాలు కొట్టారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం కో ఆర్డినేటర్ పెండెం దొరబాబు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గండేపల్లి బాబి తదితరులు పాల్గొన్నారు.

కడప జిల్లా: కడప సంధ్య సర్కిల్‌లో కూడా నాయకులు కేక్ కట్ చేసి సెలబ్రేట్ చేశారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ అధ్యక్షుడు సురేష్ బాబు, ఎమ్మెల్యేలు రవీంద్రనాథ్ రెడ్డి, అంజాద్ భాషా, కమలాపురం సమన్వయకర్త దుగ్గాయపల్లి మల్లికార్జునరెడ్డి, కడప నగర అధ్యక్షుడు పులి సునీల్ కుమార్ పాల్గొన్నారు.



పాదయాత్ర 100 రోజుల సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. వైసీపీ యువజన కమిటీ ఆధ్వర్యంలో పాత కలెక్టర్ కార్యాలయం సమీపంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద విద్యార్థులు 101 టెంకాయలు కొట్టారు.

కర్నూల్ జిల్లా: వై.ఎస్.జగన్ పాదయాత్ర వంద రోజులు పూర్తైన సందర్భంగా కర్నూల్ జిల్లా ఆదోనిలో యువ నాయకులు మనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆంజనేయ్య స్వామి దేవాలయంలో 100 టెంకాయాలు కొట్టి పూజలు నిర్వహించారు.

కృష్ణా జిల్లా: వైసీపీ విజయవాడ ఈస్ట్ నియోజకవర్గ సమన్వయకర్త బొప్పన భవకుమార్ ఆధ్వర్యంలో మాచవరం ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కట్ చేశారు.

నెల్లూరు జిల్లా: వైసీపీ శ్రేణుల సంబరాలు చేసుకుంటున్నారు. పొదలకూరులో సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అంతేకాక వారి సంతోషాన్ని ఎమ్మెల్యే కేక్ కట్ చేసి తెలిపారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో వంద ప్రార్ధనాలయాలలో పూజలు చేశారు.

శ్రీకాకుళం జిల్లా: వైసీపీ సీఇసీ మెంబర్ అందవరపు సూరిబాబు ఆధ్వర్యంలో శ్రీకాకుళం కోటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక అభిషేకాలు చేయించారు. ఇందులో భాగంగా 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్యదర్శి పి. కామేశ్వరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిత్తూరు జిల్లా: వైసీపీ నేత ఆకుల గజేంద్ర గంగవరం వినాయకుని ఆలయంలో 1001 టెంకాయలు కొట్టి వృద్ధాశ్రమంలో వృద్ధులకు బట్టలు, పండ్లు పంపిణీ చేశారు. ఐరాల కన్వీనర్ బుజ్జిరెడ్డి ఆధ్వర్యంలో కాణిపాకం వరసిద్ది వినాయకుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు.

విశాఖపట్నం: విశాఖ స్టీల్ ప్లాంట్ శ్రీ వేంకటేశ్వస్వామి దేవాలయంలో 100 కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌టీయూసీ నాయకులు మస్తానప్ప తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ జిల్లా: వైసీపీ రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి బూర సుమన్ నర్సంపేటలోని సంజీవని అనాథాశ్రమంలో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు.

మార్చి 2న జాతీయ రహదారుల దిగ్బంధం


ఎన్. రఘువీరారెడ్డి



శ్రీకాకుళం, మేజర్‌న్యూస్: విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 2వతేదీన జాతీయ రహదారులను దిగ్బందిచనున్నట్లు ఏపీ పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి తెలిపారు. బుధవాం ఆయన శ్రీకాకుళంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 6,7,8 తేదీల్లో పార్లమెంట్ ముట్టడి జరగనుందన్నారు. అలాగే విభజన హామీలు అమలయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో ప్రత్యేక హోదా కోసం పోరాడుతామని రఘువీరా తెలిపారు. విభజన హామీలను అమలు చేయకుండా బీజేపీ, టీడీపీ నేతలు తుంగలో తొక్కారని, రాష్ట్ర హక్కుల కోసం ఎవరితోనైనా కలిసి పనిచేస్తామని రఘువీరారెడ్డి తెలిపారు.


ప్రత్యేక హెూదా కోసం కలిసి పోరాడదాం

ఆంధ్రుల ఆత్మగౌరవ దీక్షలో కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు



మచిలీపట్న, మేజర్‌న్యూస్: రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించే విషయంలో రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్షాలు వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసం పాకులాడ కుండా కేంద్రంపై పోరాడేందుకు కలిసి రావాలని కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు కోరారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మచిలీపట్నంలోని కృష్ణా జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ఆంధ్రుల ఆత్మగౌరవ దీక్షలో పల్లంరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యసభలో అన్ని పక్షాల ఆమోదం మేరకు అప్పటి ప్రధాని స్వయంగా ప్రకటించిన ప్రత్యేకహోదా అమలు చేయకపోవడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. చంద్రబాబు, జగన్మోహన్‌రెడ్డి ప్రధాని మోదీని చూసి భయపడుతుంటే మోదీ కాంగ్రెస్ పార్టీని చూసి భయపడుతున్నారన్నారు. రాష్ట్ర మాజీమంత్రి శైలజానాథ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే ప్రత్యేకహోదా సాధ్యపడుతుందన్నారు. మార్చి మొదటివారంలో పార్టీ పరంగా పార్లమెంట్‌ను ముట్టడించేలా ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రత్యేకహోదా కోసం అన్ని పార్టీలు కలిసి రావాలని పిలుపునిచ్చారు.

ఆత్మవిశ్వాసం ఉంటే ఏదైనా సాధ్యం



- తెలంగాణాలో పటిష్టంగా పార్టీ కేడర్
- రెండు రాష్ట్రాల అభివృద్ధే లక్ష్యం
- చిన్నప్పటి నుంచి సమస్యలను చూశా
- క్రమశిక్షణతో ముందుకు వెళితే సమస్యలు పరిష్కారం
- టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు సీఎం

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ఆత్మవిశ్వాసం ఉంటే ఏదైనా సాధ్యమని, ఆత్మవిశ్వాసంతో ముందుకు పోవాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పార్టీ నేతలకు దశ,దిశా నిర్దేశనం చేశారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు కొన్ని కొన్ని సమస్యలు వస్తుంటాయని, ఓర్పు, నేర్పుతో వాటిని అధిగమించాలని సూచించారు. సమస్యలను నేను చిన్నప్పటి నుంచి చూశాను. కాలేజీ రోజుల్లోనే సామాజిక న్యాయం కోసం పోరాడా. పోరాటాలు చేసినప్పుడే అవకాశాలు వస్తాయి. చిత్తశుద్ధి ఉన్నప్పుడు క్రమ శిక్షణతో ముందుకు వెళ్లినప్పుడు ఏదైనా సరే సునాయాసంగా జయించే శక్తి కూడా వస్తుంది. నారా చంద్రబాబునాయుడు అన్నారు. హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులతో ఆయన భేటీ అయ్యారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో టీడీపీ బలోపేతంపై నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఆ రోజు తెలంగాణలో ఒక్క తెలుగుదేశం పార్టీకే బలమైన నాయకత్వం, కేడర్ ఉంది. విభజన జరిగింది. నేను ఆ రోజు కూడా ఆలోచించింది, రెండు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ ఉండాలి.

తెలుగు జాతికోసం ఎన్టీఆర్ టీడీపీ పెట్టారు. రెండు రాష్ట్రాల్లో టీడీపీ ఉండాలనే ఆనాడు సమన్యాయం కోసం పోరాడాను. రెండు ప్రాంతాలకు న్యాయం చేయమన్నాను. విభజన చేసినా... విభజన చేయకపోయినా రెండు ప్రాంతాలకు న్యాయం చేసి తెలుగువారి మనోభావాలను గౌరవించమన్నానని బాబు అన్నారు.

హైదరాబాద్‌ను అభివృద్ధి చేశా: కానీ విభజన జరిగింది. ఏపీ పూర్తిగా కొత్త రాష్ట్రం. ఒకప్పుడు హైదరాబాద్‌ను అభివృద్ధి చేశానని చంద్రబాబునాయుడు తెలిపారు. ఇప్పుడు ప్రజలందరూ నాకు కొత్త బాధ్యత ఇచ్చారు. ఆ బాధ్యత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉండి, మళ్లీ ఆప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత ప్రజలు నా భుజస్కందాలపై పెట్టారు. కొత్తరాష్ట్రం, చాలా సమస్యలు, ఉండేందుకు ఆఫీసు కూడా లేని సమస్య. అక్కడి నుంచి పరిపాలన ప్రారంభించా. ఒక్కొక్క అడుగు ముందుకు వేశాం. ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుంటున్నాం.

కేంద్రం నుంచి మనకు సహాయం రావాలి: ఇంకా కేంద్రం నుంచి మనకు సహాయం కూడా రావాలి. విభజన చట్టంలో కొన్ని అంశాలు పొందుపర్చారు. అదేసమయంలో ఆ బిల్లు పాస్ కావడానికి రాజ్యసభలో కూడా కొన్ని హామీలు ఇచ్చి బిల్లు పాస్ చేశారు. ప్రత్యేక హోదా, పోలవరం ఫైనాన్స్‌తో పాటు 19 హామీలు ఇచ్చారు. ఇంకా చాలా సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. ఒకవైపు కేంద్రం చేయాల్సిన పనులు చేయాలన్నారు. రెండు తెలుగు రాష్ట్రా మధ్య సమస్యలు పరిష్కారం చేయాలి.

మూడేళ్లు రాత్రింబవళ్లు పనిచేశా : మొత్తం దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇంకా వెనకబడి ఉంది. అయితే మూడున్నర సంవత్సరాలుగా రాత్రింబవళ్లు పని చేశానని చంద్రబాబునాయుడు తెలిపారు. అన్నీ ప్రభుత్వాలకంటే మిన్నగా పని చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పంథాలో పెడుతున్నా. నా అనుభవం కొత్త రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి చాలా ఉపయోగపడిందని తెలిపారు. అంతకు ముందు రాజకీయాల్లో 40ఏళ్లు జర్నీ చేసిన సందర్భంగా భారీ కేక్‌ను చంద్రబాబునాయుడతో కట్ చేయించారు. కేక్‌ను ముఖ్యనేతలకు చంద్రబాబునాయుడు తినిపించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ, రావుల చంద్రశేఖర్‌రెడ్డి సీనియర్ నేతలు అరవింద్‌కుమార్‌గౌడ్, నామా నాగేశ్వర్‌రావు, గరికపాటి రామ్మోహన్‌రావు, యాదవ్, బీఎన్ రెడ్డితో పాటు టీడీపీ అనుబంధ సంస్థల నాయకులు, పార్టీ జిల్లా నేతలు హాజరయ్యారు.

మంత్రి ప్రత్తిపాటికి చెప్పినా భూ అక్రమాలు ఆగడం లేదు : మాజీ మంత్రి రావెల



గుంటూరు, మేజర్‌న్యూస్: మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు చెప్పినా తన నియోజకవర్గంలో భూ అక్రమాలు ఆగడం లేదని మాజీ మంత్రి రావెల కిశోర్‌బాబు వాపోయారు. గుంటూరు రూరల్ మండలం ఓబులనాయుడిపాలెం క్వారీల్లో బుధవారం ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మట్టిని అక్రమంగా తవ్వుతున్నారని, ఇప్పటికే వంద కోట్ల రూపాయల విలువైన మట్టిని తరలించారని ఈ సందర్భంగా ఆరోపించారు. మైనింగ్, రెవిన్యూ, పోలీస్ అధికారులకు మా మూళ్లు అందాయని పేర్కొన్నారు. తన నియోజకవర్గంలో భూ అక్రమాలు జరగ డం వల్ల తన పాత్ర ఉందని చాలా మంది అనుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది దుర్బుద్ధి వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందన్నారు. కాగా, మంత్రికి ఫిర్యాదు చేసినా అక్రమాలు ఆగడం లేదని సాక్షాత్తూ అధికార పార్టీకి చెందిన మాజీ మంత్రి చెప్పడం ఏపీలో భారీ ఎత్తున జరుగుతున్న అవినీ తి అక్రమాలకు అద్దం పడుతోందని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తు న్నారు.

ఇరుపక్షాలతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః క్యూబ్, యూఎఫ్ఓ సంస్థల నిర్వాహకులకు, సినీఎగ్జిబిటర్లకు ధరల చెల్లింపు విషయంలో ఏర్పడిన వివాదాన్ని పరిష్కరించేందుకు ఇరుపక్షాలతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర సినిమాటోగ్రఫీమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ హామీ ఇచ్చారు.

ఎఫ్‌డీసీ చైర్మన్ రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో సౌతిండియా ఫిల్మ్‌చాంబర్, తెలుగు ఫిల్మ్ చాంబర్, తెలంగాణ ఫిల్మ్‌చాంబర్ ప్రతినిధులు బుధవారం మంత్రిని కలిశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం సినిమా థియేటర్లలో సినిమాలను ప్రదర్శిస్తున్న క్యూబ్, యూఎఫ్ఓ సంస్థలు ధరలను పెంచడాన్ని నిరసిస్తూ మార్చి రెండవతేదీ నుంచి దక్షిణ భారతదేశంలో సినిమాల ప్రదర్శనను నిలిపివేయనున్నట్లు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. తెలుగు, హిందీ సినిమా పట్ల ఒక విధంగాను, హాలీవుడ్ చిత్రాల పట్ల మరో



విధంగా క్యూబ్ నిర్వాహకులు వ్యవహరిస్తున్నారని వారు మంత్రి మొరపెట్టుకున్నారు. ప్రస్తుత పరిస్థితులతో అంతంత మాత్రంగా ఉన్న ఎగ్జిబిటర్ల స్థితిగతులు ధరల పెంపు వలన తమకు తీరనినష్టం వాటిల్లుతుందని వారు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈవిషయంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ధరల విషయంలో ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చే విధంగా తమకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత చలనచిత్ర పరిశ్రమకు ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తూ, సినీరంగపరిశ్రమ పురోగాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మంత్రి తలసాని వెల్లడించారు.

మంత్రిని ఫిల్మ్‌చాంబర్స్ అధ్యక్షుడు మురళీమోహన్, సౌతిండియా నిర్మాతల సంఘం కార్యదర్శి సి.కళ్యాణ్, తెలుగు ఫిల్మ్‌చాంబర్ అధ్యక్షుడు జెమిని కిరణ్, దామోదరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'పరీక్షల నిర్వహణలో పొరపాట్లకు తావివ్వరాదు'



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను పక్కాగా, ఎలాంటి పొరపాట్లు జరగకుండా నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు. పదవ, ఇంటర్ పరీక్షల నిర్వహణపై సచివాలయంలో నేడు 31 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, డీ.ఈ.ఓలు, ఇతర అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తెలంగాణలో పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించారనే పేరొచ్చేలా అందరూ సమన్వయంతో పనిచే యాలని సూచించారు. దూరప్రాంతాల్లో, ఏజన్సీ ఏరియాల్లో ఉన్న పరీక్షా కేంద్రాలకు ప్రత్యేక బందోబస్తు కల్పించాలన్నారు. ప్రశ్నాపత్రాలు, సమాధాన పత్రాలు పరీక్షా కేంద్రాలకు తీసుకెళ్లేటప్పుడు పోలీసు శాఖ అధికారులు ఎస్కార్ట్ కల్పించాలని కోరారు. వేసవి ఇప్పటికే మొదలైందని, కొత్తగూడెంలో 42 డిగ్రీల తీవ్రత ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకుని పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, మెడికల్ వసతులు కల్పించాలన్నారు. విద్యార్థులను సమయానికి ముందే పరీక్షా కేంద్రాల వద్ద ఉండేటట్లు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. రవాణాకు సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాల న్నారు. ఇక పరీక్షా కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితుల్లో సెల్ ఫోన్లు అనుమతించవద్దని ఆదేశించారు. పరీక్షా సమయాల్లో పరీక్షా కేంద్రాలకు దగ్గరగా జీరాక్స్ సెంటర్లను మూసివేయించాలన్నారు. పరీక్షలు జరుగుతున్న సమయాల్లో కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులు పరీక్షలకు సంబంధించిన ఏవైనా ఫోన్ కాల్స్ వస్తే వాటిపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. పరీక్షల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఇంటర్ బోర్డు కార్యదర్శి అశోక్ కుమార్, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు కిషన్, ఇన్ స్పెక్టర్ జనరల్ శిఖా గోయల్ కలెక్టర్లు, ఎస్పీలు, డీఈఓలకు సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో విద్యాశాఖ, పోలీస్, రవాణా, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

FORM IV

Statement about ownership and other particulars about Newspaper " NEETI DINAPATRIKA SURYA"

1. Place of Publication	:	Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Warangal Karimnagar, Nalgonda and Ananthapur
2. Periodicity of its publication	:	Daily (M)
3. Printer's Name	:	NUKARAPU PADMAJA
(a) Nationality	:	INDIAN
(b) Address	:	SPR Publications Pvt. Ltd., Surya Soudha, Plot No. 22, D.No.8-2-293/82/A/22 Road No.5, Jubilee Hills, Hyderabad - 33. TS
4. Publisher's Name	:	NUKARAPU PADMAJA
(a) Nationality	:	INDIAN
(b) Address	:	SPR Publications Pvt. Ltd., Surya Soudha, Plot No. 22, D.No.8-2-293/82/A/22 Road No.5, Jubilee Hills, Hyderabad - 33. TS
5. Editor's Name	:	NUKARAPU PADMAJA
(a) Nationality	:	INDIAN
(b) Address	:	SPR Publications Pvt. Ltd., Surya Soudha, Plot No. 22, D.No.8-2-293/82/A/22 Road No.5, Jubilee Hills, Hyderabad - 33. TS
6. Names and Address of Individuals who own the News Papers and partners or Shareholders holding more than one percent of the total capital.	:	1.NUKARAPU PADMAJA, Surya Soudha, Plot No. 22, D.No.8-2-293/82/A/22 Road No.5, Jubilee Hills, Hyderabad - 33. TS
	:	SPR Publications Pvt. Ltd., 2. NUKARAPU GRISHMA Surya Soudha, Plot No. 22, D.No.8-2-293/82/A/22 Road No.5, Jubilee Hills, Hyderabad - 33. TS SPR Publications Pvt. Ltd.,

I, NUKARAPU PADMAJA, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

sd/-
NUKARAPU PADMAJA
Publisher.

Date: 01-03-2018

చెరువుల సుందరీకరణకు సన్నాహాలు

భూ వ్యవహారాల శాఖ డైరెక్టర్ చెన్నకేశవులు



(వెలగపూడి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి): రాజధాని చెరువులకు ఇక మహర్దశ పట్టనుంది. చెరువుల సుందరీకరణపై సిఆర్‌డిఏ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. నవ్యాంధ్ర రాజధానిని బ్లూగ్రీన్ సిటీగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఇందుకోసం ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికను అమల్లో చూపించేందుకు కొంత సమయం పడుతుంది. ఈలోగా వున్న వనరులను వినియోగించుకుని రాజధాని ప్రాంతాన్ని అందంగా, ఆహ్లా దంగా మలిచేందుకు సీఆర్‌డిఏ కృషి చేస్తోంది. ఇందుకో సం గ్రామాల్లో చెరువులను తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. రాజధాని ప్రాంతంలో ప్రతి గ్రామంలో ఒకటికన్నా ఎక్కువ చెరువులే ఉన్నాయి. ఈ చెరువులను అందంగా తీర్చిదిద్ది స్థానికులకు మంచి ఆహ్లాదాన్ని కలిగించడంతో పాటు చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్‌ల ను ఏర్పాటుచేస్తే ఆ ప్రాంత ప్రజలకు మెరుగైన ఆరోగ్యాన్ని కూడా అందించినట్టవుతుంది. ఈ ఆలోచనలకు అనుగుణంగా తుళ్లూరులోని ప్రధాన చెరువును సీఆర్డీయే తీర్చిద్దింది. రూ.45 లక్షల వ్యయంతో చక్కని గ్రీనరీ, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసింది. తుళ్లూరు చెరువును ఆదర్శంగా తీసుకుని మిగతా గ్రామాల్లో వున్న చెరువులను కూడ అదేస్థాయిలో అభివృద్ధి చేయాలని సీఆర్డీయే అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే వెంకటపాలెంలోని చెరువును రూ.17 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసేందుకు అంచనాలను రూపొందించారు. దీంతోపాటు దొండపాడు, తుళ్లూరు పరిధిలోనే వున్న మరో చెరువును కూడ అభివృద్ధి చేసేందుకు సీఆర్డీయే అంచనాలను రూపొందిస్తుంది. తొలుత ఇంజనీరింగ్ అధికారులు చెరువును పరిశీలించి కట్టలను బలోపేతం చేయడంతో పాటు దానికి మెట్లు, వాకింగ్ ట్రాక్ వంటి నిర్మాణాలను చేపడతారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక సీఆర్డీయే అటవీశాఖ విభాగం తరవున చెరువు కట్టలపై గ్రీనరీని ఆహ్లాదంగా ఉండేలా ఏర్పాటు చేస్తారు. తాత్కాలిక సచివాలయం ప్రాంతానికి అతి సమీపంలో మల్కాపురం కాకతీయుల కాలంలో ఓ వెలుగు వెలిగింది. అప్పట్లో ఇదో గోళకీమఠం. ఇక్కడో చారిత్రక శివాలయం, దానికెదురుగా ఓ తటాకం వున్నాయి. ప్రస్తుతం ఇది మందడం-తుళ్లూరు ఆర్‌అండ్‌బీ రహదారి మార్గం పక్కనేవుంది. రాణీ రుద్రమ దేవి తరచుగా ఈ ఆలయాన్ని సందర్శిస్తూ వుండేది.దీనిని చారిత్రక కోణంలో బాగా అభివృద్ధి చేసి సంరక్షించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. కాగా మంగళగిరి మండలంలో బేతపూడి, నిడమర్రు, నవులూరు గ్రామాలలో చెరువులు బాగా ఆక్రమణలకు లోనయ్యాయి. ఈ చెరువులన్నీ కూడ హెచ్చు విస్తీర్ణంలో వున్నవే! దీంతో సీఆర్డీయే అధికారులు ముందస్తుగా తుళ్లూరు మండలం గ్రామాల చెరువులను అభివృద్ధి చేస్తున్నారు. మలిదశలో మంగళగిరి ప్రాంత చెరువుల అభివృద్ధిని చేపడతారు. రాజధాని గ్రామాల్లోని అన్నీ చెరువులను సుందరంగా తీర్చిదిద్దాలని భావిస్తు న్నారు. ఇప్పటికే ఆ కార్యక్రమాలను చేపట్టారు. ఎక్కడైతే ప్రజలు ముందుగా కోరతారో ఆ ప్రాంత చెరువులను వెంటనే సుందరీకరిస్తున్నారు. దొండపాడు, వెంకటపాలెం, తుళ్లూరు గ్రామాల ప్రజల నుంచి ఆ డిమాండ్లు వచ్చాయి. శాఖమూరు, ఐనవోలులలో పంచాయతీ ఆధ్వర్యంలో చెరువులను అభివృద్ధి చేసుకుంటామనడంతో అందుకు సిఆర్‌డిఏ అధికారులు సమ్మతించారు. మిగతా రాజధాని గ్రామాల ప్రజలు కూడ కోరితే తక్షణమే ఆయా గ్రామాల్లో చెరువులను అభివృద్ధి చేస్తామని సీఆర్‌డిఏ భూవ్యవహారాల శాఖ డైరెక్టర్ చెన్నకేశవులు వెల్లడించారు.

ప్రజా సంకల్ప యాత్ర 100వ రోజు సాగిందిలా



ప్రకాశం, మేజర్‌న్యూస్: వైసీపీ అధ్యక్షుడు, జననేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర 100వ రోజుకు చేరుకుంది. వైఎస్ జగన్ పాదయాత్ర ప్రకాశం జిల్లాలో విజయవంతంగా కొనసాగుతుంది. ప్రజల సమస్యలు వింటూ వారికి నేనున్నానని భరోసా కల్పిస్తూ ఆయన ముందుకు సాగుతున్నారు. బుధవారం ఉదయం ఉప్పలపాడు శివారు నుంచి 100వ రోజు వైఎస్ జగన్ పాదయాత్రను ప్రారంభించారు. అక్కడి నుంచి వెల్లురు క్రాస్ మీదుగా మర్రిచెట్టపాలెంకు పాదయాత్ర చేరుకుంది. ఆయన అక్కడ ప్రజలతో మమేకమయ్యారు. మధ్యాహ్నం భోజన విరామం తీసుకున్నారు.

అనంతరం బుదవాడ, రామతీర్థం మీదుగా చీమకుర్తి వరకు పాదయాత్రను కొనసాగించారు. ఆయన రాత్రి ఇక్కడే బస చేస్తారు. దారిపొడవునా వై.ఎస్.జగన్‌కు అక్కడి ప్రజలు నీరాజనాలు పలికారు. ఇప్పటి వరకు వైఎస్ జగన్ 1340 కిలోమీటర్లు నడిచారు.

నైపుణ్య శిక్షణ, ముద్రపై ప్రధాని సమీక్ష



వెలగపూడి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ప్రగతి కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ న్యూఢిల్లీలోని తన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన(పీఎంకెవివై), ప్రధాన మంత్రి ముద్ర(మైక్రో యూనిట్స్ డెవలప్‌మెంట్ అండ్ రీఫైనాన్స్ ఏజెన్సీ) యోజన(పీఎంఎంవై) పథకాలను సమీక్షించారు. సచివాలయం ఒకటవ బ్లాక్ మొదటి అంతస్తు సీఎస్ సమావేశ మందిరం నుంచి ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ ఈ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. నేషనల్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్(ఎన్ఎస్ డీసీ) ద్వారా 75 శాతం పీఎంకెవివై నిధులు వినియోగించి యువతకు నైపుణ్య శిక్షణ ఇప్పించినట్లు అధికారులు ప్రధానికి వివరించారు. మొత్తం వ్యయంలో రాష్ట్రాలు 25 శాతం నిధులు భరిస్తాయని చెప్పారు. స్వల్పకాలిక, దీర్ఘకాలిక కోర్సుల వివరాలు, పరిశ్రమలు, ప్రైవేటు రంగ భాగస్వామ్య గురించి తెలిపారు. 33 భాగస్వామ్య పరిశ్రమలు రూ.100 కోట్లు సహాయం అందించినట్లు చెప్పారు. ఈ పథకం ద్వారా శిక్షణ పొంది ఉపాధి పొందినవారి వివరాలు తెలిపారు.

ముద్ర పథకం ద్వారా రుణాలు తీసుకున్న, చెల్లించినవారి వివరాలు చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి షంషేర్ సింగ్ రావత్, పశుసంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది తదితరులు పాల్గొన్నారు.

సభ్యుల ప్రశ్నలపై సకాలంలో సమాధానాలివ్వాలి

- ఎల్ సిక్యు, ఎల్ఏక్యులపై త్వరల్లో ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు
- పల్లెనిద్రలు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి
- ప్రజా ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించండి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్



వెలగపూడి, సూర్య సచివాలయ ప్రతినిధి :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి, శాసన సభల్లో సభ్యులు అడిగే ప్రశ్నలపై సంబంధిత శాఖలు సకాలంలో సమాధానాలు ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ అన్ని శాఖల కార్యదర్శులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ ఆదేశించారు. ఈమేరకు బుధవారం వెలగపూడి సచివాలయంలో ఎల్సిక్యు, ఎల్ఏక్యు లపై తీసుకున్న చర్యలు,ఫిర్యాదుల పరిష్కారం, ఇ-ఆఫీస్, పల్లెనిద్ర తదితర అంశాల పై కార్యదర్శులతో ఆయన సమీక్షించారు.

ఈసందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రాష్ట్ర గత శాసన మండలి,శాసన సభల సమావేశాల్లో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఇవ్వాల్సిన సమాధానాలను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. దీనిపై త్వరలో ఒక ప్రత్యేక పోర్టల్ ను అందుబాటులోకి తీసుకవచ్చేందుకు చర్య లు తీసుకోవడం జరుగుతుందని ఆపోర్టల్ శాసన మండలి,శాసన సభల్లో సభ్య లు అడిగిన ప్రశ్నలకు సంబంధిత శాఖలు తీసుకున్న వివరాలను సకాలంలో దానిలో పొందుపర్చే విధంగా చర్యలు తీసుకోనున్నట్టు సిఎస్ తెలిపారు. ఆపోర్టల్ త్వరగా అందుబాటులోకు వచ్చేలా కృషి చేయాలని రియల్ టైమ్ గవర్నెన్స్ సిఇఓ బాబును సిఎస్ ఆదేశించారు.ప్రస్తుతం ఏశాఖ వద్ద ఎన్ని ఎల్సి క్యులు, ఎల్ఏక్యులు పెండింగ్‌లో ఉన్నది ఎన్నిటికి సమాధానాలు ఇచ్చాం నేదానిపై ఆయా శాఖల వారీగా సమీక్షించి సకాలంలో సమాధానాలు ఇవ్వాలని ఆదేశించారు. అలాగే వచ్చే వారం నుండి ప్రారంభం కానున్న శాసన మండలి, శాసన సభ సమావేశాల్లో వచ్చే ఎల్సిక్యు, ఎల్ఏక్యులపై కూడా సకాలంలో కౌన్సిల్, అసెంబ్లీలకు సమాధానాలు పంపాలని పంపిన సమాధానాల ఒక ప్రతిని సాధారణ పరిపాలన శాఖకు సమర్పించాలని సిఎస్ ఆదేశించారు.

అనంతరం పల్లెనిద్ర అంశంపై ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకూ ఎంతమంది ఉన్నతాధికారులు గ్రామాల్లో ఎన్ని పల్లెనిద్రలు చేశారో పరిశీలించారు. జిల్లాల్లో జిల్లా కలక్టర్లు, సంయుక్త కలక్టర్లు పల్లెనిద్రలు చేయడంలో కొంత వరకు మెగురైన రీతిలో ఉన్నారని కాని శాఖాధిపతులు, కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ఈ విషయంలో కొంత వెనుకబడి ఉన్నారని కావున ఈవిషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. పల్లెనిద్రలు చేయడం వల్ల గ్రామాల్లోని ప్రజల సమస్యలను తెల్సుకుని వెంటనే పరిష్కరించేందుకు వీలుకలుగుతుందని కావున ఈవిషయంలో తగు శ్రద్ధ తీసుకుని ప్రతి నెల పల్లెనిద్రలు చేయాలని సిఎస్ ఆదేశించారు. అనంతరం ప్రజా ఫిర్యాదులు, విజ్ఞప్తులు, పరిష్కారంపై సిఎస్ సమీక్షిస్తూ ఇప్పటి వరకూ వివిధ శాఖల వారీగా ఎన్ని ఆర్థికపరమైన, ఆర్థికేతరమైన ఫిర్యాదులు, విజ్ఞప్తులు వచ్చాయి. వాటిలో ఎన్ని పరిష్కరించారనేది రియల్ టైమ్ గవర్నెన్స్ సిఇఓ బాబు ఎ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఆర్థికేతరమైన ఫిర్యాదులను వెంటనే సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. శాఖలవారీగా ఫిర్యాదులు పెండెన్సీపై నివేదికలు సిద్ధం చేసి ప్రతిశాఖకు ప్రత్యేక లాగిన్, పాస్‌వర్డ్ క్రియేట్ చేసి ఇచ్చి వాటిని సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అనారు. ఇ-ఆఫీస్ విధానంపై ఆయన మాట్లాడుతూ అన్ని కార్యాలయాల్లో బయెమెట్రిక్ హాజరు విధానాన్ని తప్పక అమలు చేయడంతోపాటు ఏప్రిల్ నుండి ఇ-ఆఫీస్ కింద అన్ని కార్యాలయాలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అందరు కార్యదర్శులను సిఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. ఈసమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు మన్ మెహన్ సింగ్, అనంతరాము, సాధారణ పరిపాలనాశాఖ ముఖ్య కార్యదర్శి గోపాల కృష్ణ ద్వివేది,నీరబ్ కుమార్ ప్రసాద్, శశిభుషణ్ కుమార్ తదితర కార్యదర్శులు,రియల్ టైమ్ గవర్నెన్స్ సిఇఒ బాబు ఎ, సమాచార శాఖ కమీషనర్ ఎస్.వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చా

మంత్రి లక్ష్మారెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః సేవలో ఉన్న సంతృప్తి మరెందులోనూ లేదని పది మందికి సాయం చేసే పనుల వల్ల మన జన్మకు సార్ధకత లభిస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌తోనే సబ్బండ వర్గాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. సాధారణంగా అంతా సంపాదస్తారని, ఖుర్చు చేస్తారని కానీ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం, సేవ చేయడంలో ఉన్న సంతృప్తి మరే వృత్తిలోనూ లభించదన్నారు. అందుకే తాను సేవకు మారుపేరైన రాజకీయాల్లో ఉన్నానని చెప్పారు. రాజకీయాల ద్వారా ప్రజలకు సేవ చేయడానికి ఎక్కువ అవకాశాలు లభిస్తాయన్నారు. పదవులు వస్తాయి, పోతాయని, పదవిలో ఉన్నంత కాలం ఎంతమేరకు సేవ చేశామన్నదే ప్రధానంగా ఉండాలని మంత్రి చెప్పారు.

ప్రపంచ మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి : మంత్రి తుమ్మల



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ప్రపంచ మహిళా దినోత్సవాన్ని విజయవం తంగా నిర్వహించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. మార్చిన నిర్వహించే ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చేయాల్సిన ఏర్పాట్లపై సచివాలయంలో బుధవారం మంత్రి తుమ్మల అధ్యక్షతన సెలబ్రేషన్ కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం జరిగింది. తుమ్మలతో పాటు డా.కె.వీ. రమణాచారి, రసమయి బాలకిషన్, దేశపతి శ్రీనివాస్, మామిడి హరికృష్ణ తెలుగు యునవర్సిటి ప్రొఫెస్సర్ సువర్చల, సురభి వాణి, రేవతి, అఖిలేశ్వరి, సూర్య ధనంజయ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా మార్చి 8న నిర్వహించే మహిళా దినోత్సవ వేడుకలపై చర్చించారు. వేడుకల వేదిక ఎక్కడ ఏర్పాటు చేయాలన్న అంశంతో పాటు, గతేడాది లలితకళా తోరణాన్ని మరోమారు పరిశీలించాలని అధికారులకు మంత్రి తుమ్మల సూచించారు. మహిళా దినోత్సవాన్ని జిల్లా, నియోజక వర్గ కేంద్రాల్లో జరిపేందుకు అవసరమైన నిధులు విడుదల చేయాలని మంత్రి ఆదేశించారు. అన్ని చోట్ల మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

కార్యక్రమాన్ని సాయంత్రం 5 నుంచి 8 గంటల లోపు ముగించాలని, అలాగే వచ్చిన మహిళా లందరికి కావల్సిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలనీ మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు.

రైతన్నకు వసతులు కల్పించడం సమాజం బాధ్యత

- మాతా అమృతానందమయదేవి
- 'అమ్మ'ను దర్శనం చేసుకున్న మంత్రి హరీశ్



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః అందరికీ అన్నం పెట్టే రైతన్నకు అవసరమైన అన్ని వసతులు సమకూర్చడం సమాజం బాధ్యత అని, ఈ బాధ్యతను తెలంగాణ ప్రభుత్వం గొప్పగా నెరవేరుస్తున్నది అమ్మగా అభిమానం పొందిన సద్గురు శ్రీ మాతా అమృతానందమయ దేవి ప్రశంసించారు. సముద్రం పాలవుతున్న నీటిని కాళేశ్వరం లాంటి ప్రాజెక్టుల ద్వారా పొంట పొలాలకు తరలించడం మంచి ప్రయత్నమని అభినందించారు. అందరికీ అన్నం పెట్టే రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి పూర్తిగా మారాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

భారతదేశ యాత్రలో భాగంగా తెలంగాణలో పర్యటిస్తున్న అమ్మ బుధవారం సికింద్రాబాద్ లోని మాతా అమృతానందమయి మఠం (అమ్మ ఆశ్రమం)లో భక్తులకు దర్శనమిచ్చి, ఆశీర్వచనం అందచేశారు. ఈ సందర్భంగా నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు మఠానికి వెళ్లి అమ్మ ఆశీర్వాదం తీసుకున్నారు. తెలంగాణలో ప్రాజెక్టులు త్వరగా పూర్తయి, రైతులకు సాగునీరు అందేలా ఆశీర్వదించాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆమె తెలంగాణ నీటి పారుదల ప్రాజెక్టుల గురించి ఆసక్తిగా అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాళేశ్వరం, పాలమూరు ఎత్తిపోతల పథకాల గురించి, మిషన్ కాకతీయ గురించి, తెలంగాణలో వ్యవసాయాభివృద్ధి, రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను హరీష్ రావు వివరించారు. దీనికి ఆమె స్పందిస్తూ రైతన్నలకు అందరూ అండగా ఉండాలని, రైతుకు కావాల్సిన నీరు మనం ఇస్తే, మనకు కావాల్సిన అన్నం రైతు ఇస్తాడని సద్గురు శ్రీ మాతా అమృతానందమయ దేవి అన్నారు. కానీ దేశంలో రైతుల పరిస్థితి బాగా లేదని, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలకు తాము ఆర్థిక సహాయం అందిస్తున్న విషయాన్ని ఆమె తెలిపారు.

తమ మఠం నుంచి అందరికీ మంచి ఆరోగ్యం, మంచి వైద్యం అందించడం, పరిశుభ్రమైన వాతావరణంలో జీవించడం కోసం అవసరమైన వసతులు కల్పిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. దేశ వ్యాప్తంగా అనేక గ్రామాలను దత్తత తీసుకుంటున్నట్లు వివరించారు. తెలంగాణలో కూడా 20 గ్రామాలను దత్తత తీసుకుంటానని వెల్లడించారు. తెలంగాణలో ప్రతీ ఇంటికి సురక్షిత మంచినీరు అందించేందుకు మిషన్ భగీరథ పథకం అమలు చేయడం మంచి నిర్ణయమన్నారు. బహిరంగ మల విసర్జన లేని ప్రాంతంగా సిద్దిపేట నియోజకవర్గం చరిత్రలో నిలిచిందని, తెలంగాణ అంతటా ఇదే ఒరవడి కొనసాగాలని, దేశానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ప్రజలకు మంచి విద్య, వైద్యం అందించడానికి పాలకులు కృాఎషి చేయాలని చెప్పారు.

సత్యమార్గం, శాంతి మార్గమే ప్రధానం: హరీష్ రావు

మాతా అమృతానందరమయి మఠం సందర్శించిన సందర్భంగా హరీష్ రావు అక్కడి భక్తులతో మాట్లాడారు. ఇప్పుడు సమాజానికి కావల్సింది శాంతి మార్గం, సత్య మార్గమే అన్నారు.

ఈ సన్మార్గాన్ని అందిస్తున్నందునే సద్గురు శ్రీ మాతా అమృతానందమయ దేవిని దేశమంతా అమ్మగా పిలుస్తున్నదన్నారు. ఆమె మానవత్వమే దైవత్వంగా కొనియాడబడుతున్నదన్నారు. అమ్మ చేసిన సేవ, అమ్మ చూపిస్తున్న ప్రేమ మానవ జాతికి మంచి సందేశమన్నారు. వత్తిడీని జయించడానికి శాంతి, సహనం ఎంతో ప్రధానమన్నారు. తోటి మానవుడి హితం కోరి చేసే పనులే మనల్ని చరితార్థులను చేస్తాయన్నారు. ఈ దిశగా సమాజంలో పరివర్తన తేవడానికి అమ్మ చేస్తున్న కృషి తప్పక ఫలిస్తుందని హరీశ్ అన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

నిమిషం నిబంధనతో పరీక్ష రాయలేని పలువురు విద్యార్థులు

2వతేదీన యధావిధిగా ద్వితీయ సంవత్సరం పరీక్ష నిర్వాహణ



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ఇంటర్మీడియట్ మొదటి సంవత్స రం పరీక్షలు తొలిరోజు ప్రశాంతం గా కొనసాగాయి. రెండవ సంవత్సర పరీక్షలు మార్చి రెండవ తేదీ నుంచి యధావిధిగా నిర్వహించ నున్నట్లు ఇంటర్మీడియట్ అధికారు లు తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 9.63 లక్షల మంది విద్యార్థులు హాజరవుతున్నారు. తొలి సంవత్సరం పరీక్షలు రాసేందుకు పరీక్షాకేంద్రానికి ఆలస్యంగా చేరుకున్న విద్యార్థులకు నిరాశే మిగిలింది. అధికారుల నిమిషం నిబంధన ఖచ్చితంగా అమలు చేయడం వల్ల పలువురు విద్యార్థులు పరీక్ష రాయకుండానే నిరాశగా వెనుతిరగాల్సిన పరిస్థితి నెలకొంది. వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో ముగ్గురు విద్యార్థులు, మహబూబాబాద్ జిల్లాలో ఓ విద్యార్థి, కొత్తగూడెంలో మరో విద్యార్థి పరీక్షా కేంద్రానికి ఆలస్యంగా చేరుకోవడంతో నిర్వాహకులు అనుమతించలేదు. దీంతో బాధిత విద్యార్థులు కన్నీళ్ల పర్యంతమౌతూ వెనుతిరి గారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వాహణకు రాష్ట్ర వ్యాప్తంగా 1294 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఇంటర్మీడియట్‌బోర్డు అధికారులు తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో 527 కేంద్రాలు, ప్రైవేట్ కాలేజీల్లో 767 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఇంటర్ పరీక్షలకు జూనియర్ లెక్చరర్లతోపాటు, స్కూల్ టీచర్ల సేవలను కూడా వినియోగించుకోవాలని నిర్ణయించారు.

ఏపీ సిఎస్ దినేష్‌కుమార్‌తో నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ ప్రతినిధి బృందం భేటీ



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఎల్ కెవై స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ,నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ ప్రతినిధి బృందం బుధవారం అమరావతి సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్‌తో భేటీ అయ్యారు. గత డిశంబరులో సిఎస్ సింగపూర్ పర్యటించినపుడు రాష్ట్రంలోని వివిధ శాఖలల్లో థర్డ్ పార్టీ ఆడిటింగ్ మానిటరింగ్ సిస్టమ్, ఇండికేటర్స్ పై ఇండిపెండెంట్ ఆడిట్, క్వాలిటీ సపోర్ట్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్లో సివిల్ సర్వీసెస్ తదితర ఉన్నతాధికారులకు మెరుగైన శిక్షణ, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో వీక్ పాయింట్లు గుర్తింపు, వాటిని పటిష్టం చేయాల్సిన అంశాలపై తోడ్పాటును అందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆ యూనివర్సిటీతో మూడు అంశాలతో కూడిన ఒక అవగాహనా ఒప్పందం కుదుర్చు కోవడం జరిగింది. ఆఒప్పందానికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక అమలు చేసేందుకు రూపొందించిన నివేదికపై సిఎస్ దినేష్ కుమార్ సంతకం చేశారు. ఈసందర్భంగా సీఎస్ మాట్లాడుతూ నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ ప్రతినిధి బృందం రాష్ట్రంలో రెండు రోజుల పర్యటనకు రావడం కార్యచరణ ప్రణాళిక అమలుకు శ్రీకారం చుట్టడం ఆనంద దాయకమన్నారు. ఈకార్యాచరణ ప్రణాళికను వచ్చే ఏప్రిల్ 1వతేదీ నుండి అమలు చేసేందుకు చర్యలు తీసుకోనున్నారు. ఈఅవగాహనా ఒప్పందం ముఖ్యంగా మూడు అంశాలు ప్రాతిపదికగా అమలు చేయడం జరుగుతుంది. వాటిలో మొదటిది థర్డ్ పార్టీ ఆడిట్ మేనేజిమెంట్ విధానానికి సంబంధించి 21శాఖల్లోని 200 వరకూ ఇండికేటర్స్ పై ఇండిపెండెంట్ ఆడిట్, క్వాలిటీ సపోర్టుపై ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తారు. అలాగే పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి ఐఏఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్ అధికారులతో పాటు కొంతమంది ఎంపిక చేసిన మున్సిపల్ కమీషనర్లు, ఇంజనీర్లు, ఇతర ఉన్నతాధికారులకు బ్యాచ్ కు 30మంది వంతున ఒక్కో బ్యాచ్ కు15రోజుల పాటు ఐదారు బ్యాచ్ లవారీగా వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. అంతే గాక ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంశానికి సంబంధించి ఎక్కడెక్కడ వీక్ పాయింట్లు ఉన్నయో గుర్తించి వాటిని ఏవిధంగా పటిష్టవంతం చేయాలనే దానిపై కూడా ఈయూనివర్సిటీ తగిన తోడ్పాటును ప్రభుత్వానికి అందించడం జరుగుతుంది. ఈభేటీలో డాక్టర్ గుప్తా టాన్ ఖీ జియాప్, చైర్మన్ సింగపూర్ నేషనల్ కమిటీ ఫర్ పసిఫిక్ ఎకనమిక్ కోఆఫరేషన్ అండ్ కో- డైరెక్టర్,ఏసియా కాంపిటిటివ్నెస్ ఇనిస్టిట్యూట్,ఎల్ కెవై స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ,నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్,ఆసంస్థ ఆసోసియేట్ డైరెక్టర్ ధామస్ చాన్ హీన్ బూన్, ఆసంస్థ రీసెర్చ్ అసిస్టెంట్ జిగ్యాస శర్మ, ఆసంస్థ మేనేజర్, స్పెషల్ అసిస్టెంట్ టు కోడైరెక్టర్ యాప్ జిన్ యి, రాష్ట్ర ప్రణాళికాశాఖ కార్యదర్శి సంజయ్ గుప్త, రాష్ట్ర పరిశ్రమలశాఖ కమీషనర్ సిద్ధార్థ జైన్ తదితరులు పాల్గొన్నారు.




ఖాళీ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి

తెలంగాణ నిరుద్యోగ జేఏసీ డిమాండ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః కేంద్రంలో ఖాళీగా ఉన్న 14లక్షలు, రాష్ట్రంలో 2లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టాలని తెలంగాణ నిరుద్యోగ జేఏసీ డిమాండ్ చేసింది. ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయకుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తిరుగుబాటు చేస్తామని హెచ్చరించింది. బుధవారం జరిగిన నిరుద్యోగ గర్జనకు ముఖ్య అతిథిగా బీసీ ఉద్యమ నేత ఆర్.కృష్ణయ్య హాజరు కాగా..జేఏసీ ఛైర్మన్ నీల వెంకటేశ్, గుజ్జ కృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్రంలోని 72 ప్రభుత్వ శాఖలల్లో 244 ప్రభుత్వ రంగ సంస్థలల్లో కూడా ఖాళీగా ఉన్న 14లక్షల ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషన్ జారీ చేయాలని కోరారు. ఇటీవల 90వేల రైల్వే ఉద్యోగాల భర్తీకై కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని, ఇవిగాక రైల్వేలో మరో రెండు లక్షల ఖాళీలు ఉన్నట్లు ఆయన తెలిపారు. బ్యాంకులు, రక్షణ శాఖలో, లక్షలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వీటి భర్తీకై త్వరలో ప్రధాని నరేంద్రమోదీని కలిసి విజ్ఞప్తి చేస్తామని తెలిపారు. అలాగే తెలంగాణలోని ప్రభుత్వ శాఖలల్లో దాదాపు 2లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, గత ఎన్నికల సందర్భంగా ఇంటికో ఉద్యోగం ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. కొత్త జిల్లాల ఏర్పాటుతో అదనపు ఉద్యోగాలను సృష్టించాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. వివిధ శాఖలల్లో నెలకొన్న ఖాళీలను భర్తీ చేయాలని, దీనివల్ల ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేందుకు వీలవుతుందని ఆయన తెలిపారు. ఉద్యోగాల ఖాళీల భర్తీకై పెద్ద ఎత్తున ఉద్యమాలని చేపడతామని కృష్ణయ్య హెచ్చరించారు. ఈ సమావేశంలో జేఏసీ నేతలు రామలింగం, సి.రాజేందర్, భూపేశ్ సాగర్, జి.అనంతయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సాగర్ దగ్గర ఉద్రిక్తత



- మోహరించిన ఏపీ, తెలంగాణ పోలీసులు
- కృష్ణా జలాలపై ఆంధ్రా కిరికిరి
- వాటాకు మించి వాడకం
- ఆంధ్రాకు నీటి విడుదల నిలిపివేయాలని బోర్డు ఆదేశాలు
- సాగర్ డ్యామ్ పైన ఏ.పి. హడావిడి
- కుడికాలువకు నీళ్ల విడుదల చేయాలంటూ జులుం
- నల్లగొండ కలెక్టర్, ఎస్పీకి సాగర్ అధికారుల ఫిర్యాదు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః కృష్ణా జలాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరోసారి కిరికిరికి దిగింది. బోర్డు సూచించిన నీటి వాటాకు మించి వాడు కున్న కారణంగా నీటి విడుదల నిలిపివేయాలని కృష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. కృష్ణా జలాలను యధేచ్చగా వాడుకునే ప్రయత్నాలకు కృష్ణా బోర్డు బ్రేకు వేసింది.రెండు రాష్ట్రాల మధ్య జరి గిన ఒప్పందం ప్రకారం తన వాటాను ఆంధ్ర ప్రదేశ్ వాడుకున్నట్టు బోర్డు తెలిపి ంది. ఉమ్మడి రిజర్వాయర్లు శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో 36 టీఎంసీల నీరు మాత్రమే ఉందని కృష్ణా బోర్డు ఇరు రాష్ట్రాలకు స్పష్టం చేసింది. ఈ మేరకు బోర్డు సభ్య కార్యదర్శి పరమేశం ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు లేఖ రాశారు. ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన నీటి కోటాను పూర్తిగా వినియోగిం చుకుందని బోర్డు తెలిపింది. మిగిలిన 36 టీఎంసీలలో తెలంగాణ వాటా 35 టీఎంసీలు ఉందని, ఈ నీటిని ఆ రాష్ట్రం విని యోగించుకోవచ్చని పేర్కొంది. రెండు రాష్ట్రాల మధ్య ఈ ఏడాది కృష్ణా జలాల పంపిణీ ఒప్పందం ప్రకారం ఏ.పి 60టి.ఎం.సి.లు, తెలంగాణ 50 టి.ఎం.సి లు వాడుకోవలసి ఉన్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తనకు కేటాయించిన నీటికన్నా 2.32 టి.ఎం.సి.ల ను ఎక్కువగా వాడుకున్నట్టు కృష్ణా బోర్డు లెక్క తేల్చింది.

ఉద్రిక్తత : బోర్డు ఆదేశాలను అనుసరించి ఏ.పి.కి నీటి విడుదలను నాగా ర్జున సాగర్ నుంచి నిలిపివేశారు. దీంతో నాగార్జున సాగర్ డ్యాం పైన ఏ.పి.అధికారులు బుధవారం హడావిడి చేశారు.కుడికాలువకు నీటిని విడుదలకు గాను నాగార్జున సాగర్ డ్యాం దగ్గర రెగ్యులేటర్ ను ఆపరేట్ చేసుకోవాలని,తెలంగాణ అధికారులు అభ్యంతరం చెబితే పోలీసుల రక్షణ తీసుకోవాలంటూ ఏ.పి.ఇరిగేషన్ ఇ.ఎన్.సి.రాసిన లేఖతో ఎస్.ఇ.రంగంలోకి దిగారు. కృష్ణా బోర్డు కేటాయిపులతో తమకు సంబంధంలేదని ఏ.పి.అధికారులు,తెలంగాణ ఇరిగేషన్ అధికారులతో వితండవాదానికి దిగారు.తమ రాష్ట్రానికి నీళ్ళు విడుదల చేయాలని కృష్ణా బోర్డు సభ్య కార్యదర్శి పరమేశంతోనూ ఏ.పి.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడారు.కనీసం 2000 క్యూసెక్కులైనా విడుదల చేయాలని ఏ.పి.సి.ఎం.కోరారు. కాగా ఏ.పి.కి చెందిన ఒక ఎం.ఆర్.ఓ తో పాటు కొందరు ఇరిగేషన్ ఇంజనీర్లు నాగార్జున సాగర్ డ్యాంకు చేరుకొని తెలంగాణ అధికారులపై ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నించారు.కుడికాలువ కు నీళ్ళు విడుదల చేయాలంటూ జులుం చేసే ప్రయత్నం చేశారు.

దీంతో కొద్దిసేపు సాగర్ దగ్గర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. డ్యాం పైన నెలకొన్న పరిస్థితులపై నల్లగొండ కలెక్టర్,ఎస్పీ లకు నాగార్జున సాగర్ చీఫ్ ఇంజనీర్ ఎస్.సునీల్ ఫిర్యాదు చేశారు.నాగార్జున సాగర్ వద్ద ఏపీ, తెలంగాణ మధ్య మరోసారి బుధవారం నీటి వివాదం రాజుకుంది. సాగర్ కుడి కాలువకు తెలంగాణ అధికారులు నీటిని నిలిపివేయడంతో తమ వాటా పూర్తవ్వకుండానే నీటిని నిలిపివేశారని ఏపీ తోండి అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ముందుజాగ్రత్త చర్యగా డ్యామ్ వద్ద ఇరురాష్ట్రాల పోలీసులు భారీసంఖ్యలో మోహరించారు.ఇప్పటికీ హంద్రీనీవా సుజల స్రవంతిలో 4 మోటార్లు నడుస్తూనే ఉన్నట్టు తెలంగాణ ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు.

ఏపీ అధికారుల వాదన ఇలా :నాగార్జునసాగర్ ప్రాజెక్టు వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కుడికాల్వకు నీటి విడుదలను తెలంగాణ అధికారులు నిలిపివేశారు. దీంతో ప్రాజెక్టు వద్ద ఇరు రాష్ట్రాల అధికారులు వాగ్వాదానికి దిగారు. ఆంధ్రాకు 10.5 టీఎంసీల నీటిని కృాఎష్ణా బోర్డు కేటాయించింది. ఇప్పటివరకూ 10.2టీఎంసీలను కుడికాల్వ ద్వారా విడుదల చేశారు. మరో 0.3 టీఎంసీల నీటిని విడుదల చేయకుండా తెలంగాణ అధికారులు అడుకున్నరంటూ ఆంధ్రా అధికారులు అభ్యంతరం తెలిపారు. దీంతో ఇక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ముందుజాగ్రత్త చర్యగా డ్యామ్ వద్ద ఇరురాష్ట్రాల పోలీసులు భారీసంఖ్యలో మోహరించారు. ప్రస్తుతం ఇరు రాష్ట్రాల అధికారుల మధ్య చర్చలు కొనసాగుతున్నాయి.

ఆంధ్రప్రదేశ్ నిర్ణయించిన నీటికంటే ఎక్కువ వాడుకొందని, వెంటనే నీటి విడుదలను నిలిపివేయాలని కృాఎష్ణా నదీ యాజ మాన్య బోర్డు పేర్కొన్న విషయం తెలిసిందే. మరోవైపు ఇప్పటివరకు నిర్ణయి ంచిన నీటికంటే ఎక్కువ వాడుకోవడమే కాకుండా శ్రీశైలం, నాగార్జున సాగర్‌లలో కనీస నీటిమట్టాల కంటే పైన ఉన్న నీటిలో ఆంధ్రప్రదేశ్‌కు కేవలం 0.56 టీఎంసీ మాత్రమే మిగులు ఉందంటూ బోర్డుకు తెలంగాణ సర్కారు లేఖ రాసింది.

సంపాదకీయం

editpage@suryaa.com

"గత నవంబర్‌లో సమావేశమైన జిఎస్‌టి మండలి 28 శాతం పన్ను కింద ఉన్న 178 వస్తువులను ఆ శ్లాబు నుంచి తొలగించి తక్కువ పన్ను శ్లాబులోకి మార్చిన విషయాన్ని జైట్లీ గుర్తు చేశారు. స్టార్ హోటళ్లు కాని అన్ని రెస్టారెంట్‌లపై పన్ను 5 శాతానికి తగ్గించిన సంగతి కూడా విదితమే. రెండు నెలల క్షీణత నుంచి కోలుకుని డిసెంబర్ నెలలో జిఎస్‌టి వసూళ్లు పెరగడంపై జైట్లీ హర్షం వ్యక్తం చేశారు. సరకుల రవాణా విషయంలో బిల్లులలో సంస్కరణల ఆవశ్యకతను ప్రభుత్వం గుర్తించింది. జిఎస్‌టి అమలును పర్యవేక్షించేందుకు ఏర్పాటైన మంత్రుల బృందం (జిఒఎం) ఈ సందర్భంగా ఒక ప్రకటన చేసింది. సరకుల రవాణా యంత్రాంగాన్ని పర్యవేక్షించే ఇ-వే బిల్లు విధానాన్ని ఏప్రిల్ 1 నుంచి ప్రవేశపెట్టనున్నట్లు జిఒఎం తెలియజేసింది. రూ. 50 వేలు విలువ చేసే అంతర్ రాష్ట్ర సరకుల ప్యాకేజీల కోసం ఈ బిల్లును ప్రవేశపెడుతున్నట్లు జిఒఎం తెలిపింది. వాస్తవానికి ఇ-వే బిల్లును ఫిబ్రవరి 1నే ప్రవేశపెట్టవలసి ఉన్నది.కాని లక్షలాది లావాదేవీల భారాన్ని తట్టుకోలేక ఆన్‌లైన్ వ్యవస్థ కుప్పకూలిన కారణంగా దానిని వాయిదా వేయవలసి వచ్చింది. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్నట్లయితే, ఇప్పుడు ప్రకటించిన కొత్త తేదీ కూడా వాస్తవాని కన్నా ఆశావాదాన్నే ప్రతిబింబిస్తోందనాలి. అంతే కాదు. జిఒఎం సిఫార్సులను జిఎస్‌టి మండలి ఈ నెల 10న క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది."

ఇ-వే బిల్లులు పనిచేస్తాయా?

దేశంలో వివిధ రంగాలు, వస్తువులపై విధిస్తున్న వివిధ పన్నులకు స్వస్తి చెప్పి ఒకే పన్ను వ్యవస్థను ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం మరి కొన్ని సంస్కరణలను కూడా తలపెట్టింది. ఒకే పన్ను వ్యవస్థగా వస్తు సేవల పన్ను (జిఎస్‌టి)ని అమలులోకి తీసుకువచ్చిన ప్రభుత్వం ఆదిలో పలు శ్లాబులను తీసుకువచ్చింది. వాటిని క్రమంగా తగ్గిస్తూ వచ్చి ఆమధ్య నాలుగు శ్లాబులుగా ప్రభుత్వం నిర్ణయించింది. వాటిపై కూడా ప్రతిపక్షాల నుంచి, ముఖ్యంగా కాంగ్రెస్ నుంచి విమర్శలు వస్తుండగా, ఆ జిఎస్‌టి శ్లాబులు తుదివి కావని, తరువాత ఇంకా తగ్గించే అవకాశం ఉందని ప్రభుత్వం సూచించింది. అయితే, మన దేశంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల కారణంగా దేశమంతటా ఒకే జిఎస్‌టి రేటును అనుసరించడం సాధ్యం కాదని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ ఈ మధ్య దేశ రాజధానిలో ఒక సదస్సులో స్పష్టం చేశారు.

విస్తృత స్థాయిలో సామాజికంగా, ఆర్థికపరంగా భిన్నత్వాలు ఉన్న మన దేశంలో పన్నులు సక్రమంగా చెల్లించడమనే అలవాటు లేని దృష్ట్యా సమీప భవిష్యత్తులో ఒకే జిఎస్‌టి రేటును నిర్ధారించడం కుదరదని జైట్లీ అన్నారు. దేశ జనాభాలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వర్గాలు లేదా బడుగు వర్గాలు గణనీయ సంఖ్యలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఒకే జిఎస్‌టి రేటు నిర్ధారణ అసాధ్యమైన కారణంగా ప్రభుత్వం బహుళ రేట్లతో ఈ వ్యవస్థ అమలుకు శ్రీకారం చుట్టిందని ఆయన తెలిపారు. అయితే, జిఎస్‌టి వ్యవస్థను హేతుబద్ధం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నదని ఆయన తెలియజేశారు. హేతుబద్ధం చేసే ప్రక్రియలో మొదటి దశలో 28 శాతం పన్ను జాబితాను కుదించామని, రెండవ దశలో ఇతర రేట్లను పటిష్ఠం చేయనారంభించామని, అంటే రెండు రేట్లను ఒకే రేటుగా విలీనం చేస్తామని జైట్లీ వివరించారు. గత నవంబర్‌లో సమావేశమైన జిఎస్‌టి మండలి 28 శాతం పన్ను కింద ఉన్న 178 వస్తువులను ఆ శ్లాబు నుంచి తొలగించి తక్కువ పన్ను శ్లాబులోకి మార్చిన విషయాన్ని జైట్లీ గుర్తు చేశారు. స్టార్ హోటళ్లు కాని అన్ని రెస్టారెంట్‌లపై పన్ను 5 శాతానికి తగ్గించిన సంగతి కూడా విదితమే. రెండు నెలల క్షీణత నుంచి కోలుకుని డిసెంబర్ నెలలో జిఎస్‌టి వసూళ్లు పెరగడంపై జైట్లీ హర్షం వ్యక్తం చేశారు. సరకుల రవాణా విషయంలో బిల్లులలో సంస్కరణల ఆవశ్యకతను ప్రభుత్వం గుర్తించింది. జిఎస్‌టి అమలును పర్యవేక్షించేందుకు ఏర్పాటైన మంత్రుల బృందం (జిఒఎం) ఈ సందర్భంగా ఒక ప్రకటన చేసింది. సరకుల రవాణా యంత్రాంగాన్ని పర్యవేక్షించే ఇ-వే బిల్లు విధానాన్ని ఏప్రిల్ 1 నుంచి ప్రవేశపెట్టనున్నట్లు జిఒఎం తెలియజేసింది. రూ. 50 వేలు విలువ చేసే అంతర్ రాష్ట్ర సరకుల ప్యాకేజీల కోసం ఈ బిల్లును ప్రవేశపెడుతున్నట్లు జిఒఎం తెలిపింది. వాస్తవానికి ఇ-వే బిల్లును ఫిబ్రవరి 1నే ప్రవేశపెట్టవలసి ఉన్నది.కాని లక్షలాది లావాదేవీల భారాన్ని తట్టుకోలేక ఆన్‌లైన్ వ్యవస్థ కుప్పకూలిన కారణంగా దానిని వాయిదా వేయవలసి వచ్చింది. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్నట్లయితే, ఇప్పుడు ప్రకటించిన కొత్త తేదీ కూడా వాస్తవాని కన్నా ఆశావాదాన్నే ప్రతిబింబిస్తోందనాలి. అంతే కాదు. జిఒఎం సిఫార్సులను జిఎస్‌టి మండలి ఈ నెల 10న క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది.

ఏమాత్రం లోపాలు లేకుండా ఇ-వే బిల్లును అమలులోకి తీసుకురావడం అనేది సాంకేతికంగా బృహత్తరమైన బాధ్యతే. పన్నుల ఎగవేతను అడ్డుకునేందుకు ఇ-వే బిల్లు కీలకం. సరకులు రవాణా చేసే వాహనాలు ఎక్కడ ఉన్నాయో తెలుసుకునేందుకు, రవాణా పత్రాల తయారీకి ఉపయోగించే ఎలక్ట్రానిక్ విధానం అది. ఒక్క ప్రయోగ దశలోనే రోజుకు ఆరున్నర లక్షల ఇ-వే బిల్లుల తయారీ జరుగుతోంది. ఇ-వే బిల్లు వ్యవస్థ పూర్తి స్థాయిలో కార్యరూపం దాల్చినప్పుడు వాటి సంఖ్య 26 లక్షల నుంచి 50 లక్షల వరకు ఉండవచ్చు. ఆ మధ్య ఆ వ్యవస్థ కుప్పకూలినపుడు 4.8 లక్షల బిల్లులను కూడా అది తట్టుకోలేకపోయింది. ఎలక్ట్రానిక్ వ్యవస్థను అప్‌గ్రేడ్ చేసి, పరీక్షించినట్లు జిఒఎం అధినేత, బీహార్ ఉప ముఖ్యమంత్రి సుశీల్ మోడీ హామీ ఇచ్చారు. కాన అదే సమయంలో ఆయన ఒక ఒప్పుకోలు ప్రకటన కూడా చేశారు. ఆ వ్యవస్థపై మరిన్ని పరీక్షలు నిర్వహించవలసి ఉందని ఆయన అంగీకరించారు. ఈ నేపథ్యంలో ఆ వ్యవస్థ అంచనా వేసిన భారాన్ని తట్టుకోగలిగేంత శక్తిమంతమైనదేనా అనే ప్రశ్న తలెత్తుతోంది.

ఓవర్‌లోడింగ్‌ను నిరోధించేందుకు ఇ-వే బిల్లు విధానాన్ని దశల వారీగా అమలు చేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలించాలని పారిశ్రామిక రంగం సూచించింది. వారి సూచన మరింత ఆచరణీయమైనది. మొదటి దశలో రవాణా చేసే సరకుల విలువను రూ. 50 వేల నుంచి రూ. 5 లక్షలకు, రెండవ దశలో రూ. 2 లక్షలకు హెచ్చించవచ్చని ఆ రంగం సూచించింది. ఇక చివరగా ఆ విలువను రూ. 50 వేలకు తగ్గించవచ్చు. గత సందర్భంలో వ్యవస్థ కుప్పకూలడం విపరీతమైన గందరగోళానికి, చిక్కులకు దారి తీసింది. పన్ను విధించదగిన అన్ని లావాదేవీలను ఎలక్ట్రానిక్ ట్రాకింగ్ పరిధిలోకి తీసుకురావాలన్న ప్రభుత్వ నిర్ణయం సమంజమైనదే. అయితే, అందుకు ఆ వ్యవస్థ సిద్ధంగా ఉండాలి. పైగా లోపరహితంగా పని చేయగలగాలి. అనవసరంగా తొందరపడితే, మరిన్ని ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతాయి.

ఇది ఇలా ఉండగా, జిఎస్‌టి భారం తగ్గించాలని సేవా రంగంలోని వేర్వేరు పరిశ్రమలు డిమాండ్ చేస్తున్నాయి. ఆ పరిశ్రమల వారు రానున్న సార్వత్రిక బడ్జెట్‌పై ఆశలు పెట్టుకున్నారు. వారి ఆశను రానున్న సార్వత్రిక బడ్జెట్ నెరవేరుస్తుందా? పర్యాటకం, రవాణా, టెలికమ్, టెక్ రంగాలకు ఊతమిచ్చేలా కేంద్రం కీలక నిర్ణయాలు ప్రకటిస్తుందా? దేశ స్థూల జాతీయోత్పత్తి (జిడిపి)లో సేవా రంగానిదే సింహభాగం. జిడిపిలో దాదాపు 54 శాతం వాటా కలిపి దేశంలోకి పెద్ద ఎత్తున విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను సేవా రంగం ఆకర్షిస్తోంది. ఇలా దేశ ఆర్థికాభివృద్ధికి విశేషంగా తోడ్పడుతున్న సేవా రంగ పరిశ్రమలో పర్యాటక రంగం ప్రధానమైనది. పర్యాటక రంగం ద్వారా ఇప్పటికే 4 కోట్ల మంది ఉపాధి పొందుతుండగా రానున్న దశాబ్దంలో అదనంగా కోటి ఉద్యోగాల సృష్టికి అవకాశం ఉంది. చూపు తిప్పుకోనివ్వని ప్రకృతి అందాలు, అపార చారిత్రక సంపద, విభిన్న సంప్రదాయాలకు నెలవైన భారత్‌లో పర్యాటక రంగ అభివృద్ధికి ఎంతో ఆస్కారం ఉందని గుర్తించిన మోడీ ప్రభుత్వం ఆ దిశగా విస్తృత స్థాయిలో చర్యలు తీసుకుంటున్నది.

జనంలోకి వచ్చి వంద రోజులు పూర్తి

సయ్యద్ నిసార్ అహమ్మద్ (సూర్య పొలిటికల్ బ్యూరో)
సెల్ నెం-780 101 9343



- 100 రోజు పూర్తి చేరుకొన్న వైఎస్ జగన్ పాదయాత్ర
- చీమకుర్తిలో వందో రోజు పైలాన్ ఆవిష్కరణ
- పాదయాత్ర మార్గంలో పండగ వాతావరణం
- వై.ఎస్.జగన్‌కు స్వాగతం పలికిన పార్టీ నేతలు
- ఆరు జిల్లాలలో 43 నియోజకవర్గాలలో పాదయాత్ర పూర్తి

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి జనంలోకి వచ్చి వందరోజులు పూర్తిచేసు కొన్నారు. ప్రకాశంజిల్లాలో సాగుతున్న ఆయన పాదయాత్ర బుధవారంనాడు వందో రోజు సందర్భంగా ఉదయం 8 గంటలకు ప్రారంభమైంది. ఈ పాదయాత్రకు నాయకులు పెద్ద ఎత్తున్న తరలిరాగా వేల సంఖ్యలో కార్యకర్తలు వై.ఎస్.జగన్ వెంటా నడిచారు. ఈ సంర్భంగా మర్రిచెట్లపాలెం వద్ద అన్ని మత సంస్థల ప్రతినిధులతో ప్రార్థనలు, స్వాగత ఏర్పాట్లు చేశారు. వై.ఎస్.జగన్‌కు వారు స్వాగతం పలికి ఆశీర్వాదించారు. అనంతరం వంద రోజులు పూర్తిచేసుకొన్న సందర్భంగా కేక్ కట్ చేశారు. చీమకుర్తి పోలీస్ స్టేషన్ వద్ద మెయిన్ రోడ్డులో వంద రోజులను పురస్కరించుకొని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పైలాన్‌తో పాటు వైఎస్సార్ విగ్రహం ఆవిష్కరించారు. వంద మీటర్ల వైఎస్సార్ జెండాను ఈ సందర్భంగా ప్రదర్శించారు. చీమకుర్తి బస్టాండ్‌లో భారీ ఎత్తున బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు పార్టీకి చెందిన రాష్ట్ర స్థాయి ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మర్రిచెట్లపాలెం నుంచి చీమకుర్తి వరకు దాదాపు 2 వేల ఫ్లెక్సీల ఏర్పాటు, తోరణాలు, రోడ్డు వెంట వైఎస్సార్ జెండాలు ఏర్పాటు చేశారు. వై.ఎస్.జగన్ పాదయాత్ర వందో రోజు పూర్తిచేసుకొన్న సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాలలో పార్టీ నేతలు పెద్ద ఎత్తున్న సంబరాలు చేసుకొన్నారు. కేక్ కట్ చేయడం, దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. వంద రోజుల పాటు సాగిన ప్రజాసంకల్ప యాత్ర దాదాపు ఇప్పటి వరకు ఆరు జిల్లాలు 43 అసెంబ్లీ నియోజకవర్గాల్లో యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన ఇప్పటివరకు 39 బహిరంగ సభల్లో ఆయన ప్రజల ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ఈ వంద రోజుల పాదయాత్రలో ఆయన ఇప్పటి వరకు మొత్తం 1350 కిలోమీటర్ల మేర యాత్రను పూర్తిచేసుకొన్నారు.



ప్రజా సంకల్పయాత్రలో తొలి మైలు రాయి

"రాష్ట్రానికి ప్రత్యేక హోదా హక్కును సాధించుకోవాలి. ప్రతి నిరుద్యోగికీ ఉద్యోగం దక్కేలా చూడాలి. ప్రతి పేద బిడ్డా గొప్పగా చదవి పెద్దవాడిగా ఎదగాలి. రైతన్నకు వ్యవసాయం పండుగ కావాలి. బడుగు బలహీన వర్గాల్లో బరోసా కల్పించాలి. నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా నిలచిపోవాలి. ఇదే నా కసి అంటూ ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు దృఢమైన సంకల్పంతో ప్రతిపక్షనేత, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్రలో మరో మైలురాయి నమోదైంది. గతేడాది నవంబర్ 6న ప్రారంభమైన జననేత సుదీర్ఘయాత్ర నేటితో 100 రోజులు పూర్తి చేసుకుంది.

తొలి పలుకులు నిలబెట్టుకొన్న వై.ఎస్.జగన్

"చంద్రబాబు మాదిరిగా నాకు కాసులంటే కక్కుర్తి లేదు. ఆయన మాదిరిగా నేను కేసులకు భయపడే ప్రసక్తే లేదు. నాకున్నది ఒక్కటే కసి, నేను చనిపోయిన తరువాత కూడా ప్రతి పేదవాడి గుండెల్లో బతకాలన్న కసి. ప్రజల కుటుంబాల్లో ఆప్యాయతలు పెంచాలన్నదే నా కసి. ఆ కసి నాలో ఉంది కాబట్టి ప్రజలకు, ఈ రాష్ట్రానికి మంచి చేస్తాను." అని తొలి రోజు పాదయత్రలో వైఎస్ జగన్ పేర్కొన్నారు. అన్నట్లుగానే ఆయన ఎక్కడా మనో నిబ్బరం కోల్పోకుండా తన పాదయాత్రను నిరాటకంగా కొనసాగిస్తూ వస్తున్నారు. ఆయన మనోధైర్యంతో పార్టీ నేతలు, కార్యకర్తలు ఆయన వెంటనడుస్తున్నారు.

విశ్వాసం నిండిన బాటసారి

వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర బుధవారం నాటికి నూరు రోజులకు చేరుకోంది. నాలుగేళ్లుగా రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలను తెలుసుకోడానికి వందల మైళ్లు దాటి నడచివస్తుంటే జననేతకు పల్లెలన్నీ ఎదురొచ్చి స్వాగతిస్తున్నాయి. మెండైన ఆత్మవిశ్వాసంతో అలుపెరుగని ఆయన అడుగులు ప్రజలను చైతన్యం చేస్తూ వై.ఎస్.జగన్ ముందుకు కదులుతున్నారు. ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా మండుటెండను సైతం లెక్కచేయక ప్రజల కోసం జగన్ చేపట్టిన పాదయాత్రకు అడుగడుగునా జనం ఆత్మీయంగా స్వాగతం పలుకుతున్నారు. వై.ఎస్.జగన్ అడుగులో అడుగు వేసి జనం ఆయనకు బాసటగా నిలుస్తున్నారు. కష్టాలు, కన్నీళ్లలో తోడు ఉంటానంటూ జగన్ వారికి భరోసా ఇస్తున్నారు. పాదయాత్రతో పాటు జగన్ సభలకు జనం పోటెత్తుతున్నారు. రహదారులు కిక్కిరిసిపోతున్నాయి. అండగా తామున్నామంటూ రాజన్న బిడ్డపై జనం అభిమానాన్ని కురిపిస్తున్నారు. నువ్వే మా ముఖ్యమంత్రివంటూ ఆశీర్వదిస్తున్నారు.

చరిత్రలో ఈరోజు

మార్చి 1

1887: చెరుకువాడ వేంకట నరసింహం, ఉపన్యాస కేసరి, బీమాడిండిమ, ఆంధ్ర డెమొస్తనీస్, జననం.
1901: నల్లపాటి వెంకటరామయ్య, ఆంధ్ర రాష్ట్ర ప్రథమ శాసనసభ స్పీకర్ జననం.
1908: ఖండవల్లి లక్ష్మీరంజనం, సుప్రసిద్ధ సాహిత్యవేత్త జననం.
1918: ఆవేటి పూర్ణిమ, ప్రముఖ తెలుగు రంగస్థల నటీమణి, జననం.
1938: యలమంచిలి హనుమంతరావు, ఆల్‌ఇండియా రేడియోలో రైతుల కార్యక్రమాలను నిర్వహించాడు, జననం.
1942: కె.జె.రావు, భారత ఎన్నికల కమీషన్ పరిశీలకులు, బీహార్ లాంటి రాష్ట్రంలో ఎనికల ప్రక్రియను గాడిలో పెట్టిన ధీరుడు.

కెజె రావు

కొమ్మాజోస్యుల జగన్నాథరావు శ్రీకాకుళం జిల్లాలో మార్చి 1 1942న జన్మించారు. భారత ఎన్నికల కమీషన్ పరిశీలకులు. ఈయన 2005లో బీహార్‌లో జరిగిన ఎన్నికలకు పరిశీలకులుగా ఉన్నారు. ప్రజాస్వామ్యానికి ఎన్నికలే ఆయువు పట్టు. అలాంటి ప్రక్రియలో రాజకీయ నాయకుల అనుచిత ప్రమేయము మొత్తం వ్యవస్థకే శాపగ్రస్థం. ఇలాంటి అక్ర మార్కుల పాలిట సింహస్వప్నంగా నిలిచిన ఘనత కె.జె.రావు గారిది. బీహార్ లాంటి ప్రమాదకర రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియను గాడిలో పెట్టిన ధీరుడాయన. నవంబరు 14,1966 నుండి ఎన్నికలు కమీషన్ ఆఫ్ ఇండియాలో సర్వీసులో చేరారు. ఎన్నికల కమిషన్ కార్యాలయంలో ఫిబ్రవరి 28,2002 వరకు ఆయన భారత ఎన్నికల కమీషన్ సెక్రటరీగా పదవీవిరమణ చేయువరకు అనేక బాధ్యతలు నిర్వర్తించారు.

యలమంచిలి హనుమంతరావు



యలమంచిలి హనుమంతరావు రేడియో హనుమంతరావుగా తెలుగు రాష్ట్రాల రైతులకు సుపరిచితుడైన వ్యక్తి. ఆయన కృష్ణా జిల్లా గన్నవరం తాలూకా మేడూరులో 1938 మార్చి 1 న సాంబశివరావు, వరలక్ష్మి దంపతులకు జన్మించారు. 3వ తరగతి వరకు మేడూరులో చదివి, ఇంటర్మీడియట్ వరకు విజయవాడలో సి.వి.ఆర్.జి.ఎం. హైస్కూలులో, ఎస్.ఎస్.ఆర్ సి.వి.ఆర్ కళాశాలలో 1956 నుండి 1959 వరకు బాపట్ల వ్యవసాయ కళాశాలలో అగ్రికల్చర్ బి.యస్సీ చదివారు. 12 ఏళ్లు వ్యవసాయ శాఖలో పనిచేసిన హనుమంతరావు 1971లో ఆల్ ఇండియా రేడియోలో చేరారు. రైతుల కార్యక్రమాలను రేడియోలో వినసొంపుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనది. అన్నదాతగా, ఆత్మ బంధువుగా, రేడియోరావుగా హనుమంతరావు గుర్తింపు పొందారు. ఎల్లారెడ్డిగూడలోని స్వగృహంలో జనవరి 19 2016న మృతి చెందారు.

ఖండవల్లి లక్ష్మీరంజనం



ఖండవల్లి లక్ష్మీరంజనం మార్చి 1, 1908న జన్మించి, జూన్ 18, 1986న మరణించాడు. ఆయన సుప్రసిద్ధ సాహిత్యవేత్త మరియు పరిశోధకులు. వీరు ఆంధ్ర మహాభారతం పరిశోధన ప్రతిని ఎనిమిది సంపుటాలుగా తెలుగు శాఖ పక్షాన ప్రకటించారు. వివేకానంద ఎడ్యుకేషనల్ సొసైటీ పేరుతో ఒక విద్యాసంస్థను ప్రారంభించి బాలబాలికలకు వేరువేరుగా ఉన్నత పాఠశాలలను నెలకొల్పారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రథమంగా ప్రాచ్య కళాశాలను, తెలుగు మీడియం సాయం కళాశాలను, ఒక సంగీత పాఠశాలను నెలకొల్పి, వాటికి విశాలమైన భవనాలు కట్టించారు. తన ఇంటిలోనే వేదపాఠశాలను 1980లో స్థాపించి సర్వ వర్ణాల వారికి తానే వేదాన్ని బోధించరు. ఆంధ్ర రచయితల సంఘానికి 1957లో అధ్యక్షులై అనేక గ్రంథాలను ముద్రించారు. వీరు ఇంగ్లీష, తెలుగు భాషలలో శరవేగంగా రాసేవారు. మద్రాసు మెయిల్, దక్కన్ క్రానికల్, భారతి, కృష్ణా, స్రవంతి మొదలైన పత్రికలలో అనేకమైన వ్యాసాలు ప్రకటించారు. కొమర్రాజు లక్ష్మణరావు గారి విజ్ఞాన సర్వస్వం ముద్రించడంలో వీరు విశిష్టమైన కృషిచేశారు. వీరు 'ఆంధ్ర సాహిత్య చరిత్ర సంగ్రహము' అనే చక్కని రచన చేశారు.

నేరం ఆకలిది కాదు.. ప్రభుత్వానిది

డా. డి.వి.జి.శంకరరావు, మాజీ పార్లమెంటు సభ్యుడు,
పార్వతీపురం, విజయనగరం జిల్లా

కేరళలో గుప్పెడు మెతుకులు దొంగిలించాడన్న నెపంతో ఓ యువకుడిని చెట్టుకి కట్టి గ్రామస్థులు హత్య చెయ్యడం అత్యంత బాధాకరం.దేశంలో పెరుగుతున్న అంతరాలు, పేదరికం,చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే ధోరణి ప్రమాదకర భవిష్యత్తుని సూచించే ఘంటికల్ని వినిపిస్తున్నాయి.దేశంలో అక్షరాస్యత,తదితర మానవ అభివృద్ధి సూచీల్లో ముందు వరసలో ఉండే కేరళ రాష్ట్రంలోనే ఇలాంటి పరిస్థితులు నెలకొనడం ప్రస్తుత దేశ స్థితికి అద్దం పడుతోంది.ముఖ్యంగా ఆహార భద్రత విషయంలో భారత్ ట్రాక్ రికార్డు గొప్పదేమీ కాదు.ప్రపంచ ఆకలి సూచీలో 118 దేశాల్లో మనది 97వ స్థానం. అంటే ఆకలి తీవ్రత ప్రమాదకర స్థాయిలో ఉన్న దేశం.ప్రపంచంలో పేదల జనాభాలో సగం మన దేశంలోనే ఉన్నారు.పౌష్టికాహార లోపం ఉన్న పిల్లల్లో మూడో వంతు మంది భారతీయులే.అంటే బాలభారతంలో సగ భాగం పౌష్టికాహార లోప యుతమే.ప్రజా పంపిణీ వ్యవస్థ ని మెరుగు పరిచి పేదలందరికీ ఆహార భద్రత కల్పించడమే కాకుండా ప్రత్యేక శ్రద్ధతో పిల్లల్లో పౌష్టికాహార లేమిని సరిదిద్దకపోతే భారత్ ముందడుగు వేయజాలదు. బలమైన రాజకీయ సంకల్పం ద్వారానే అది సాధ్యం. పేద ఆఫ్రికా దేశాలు కూడా శిశుమరణాల్ని తగ్గించుకోవడంలో భారత్ కన్నా మంచి ప్రతిభ కనపరుస్తున్నాయంటే అది చిత్తశుద్ధి ద్వారానే సాధ్యమైంది. ఆర్థికాభివృద్ధి పరుగులు తీస్తుందని చెప్పుకొంటూ, ప్రజల పేదరికం,ఆకలి తగ్గించడం, ఆరోగ్యం అందించడంలో చతికిల పడ్డామంటే ఆ తప్పు ప్రజాప్రభుత్వాలదే. అలాగే చట్టాన్ని చేతిలోకి తీసుకొనే ప్రమాదకర ధోరణిని అడ్డుకోవాల్సి ఉంది.ఆ రకమైన ఖాప్ తరహా పంచాయితీలకు ప్రజాస్వామ్య దేశంలో చోటు లేదని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది.కేంద్రం,రాష్ట్రాలు ఆ తరహా పోకడల్ని పూర్తిగా నియంత్రించకపోతే అరాచకత్వానిదే పై చేయి అవుతుంది.రాజకీయ అవసరాల కోసం మూకస్వామ్యాన్ని తలకెత్తుకొంటే ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచినట్టే. వేల కోట్ల రూపాయల ప్రజాధనం కొల్లగొట్టిన ప్రబుద్ధులు విదేశాల్లో దర్జాగావిహరిస్తుంటే,ఒక అన్నం ముద్ద దొంగిలిస్తూ ఓ అభాగ్యుడు దీనంగాప్రాణం కోల్పోవడం అన్నదిదేశానికి వన్నె తీసుకు రాదు.

మీ లేఖలు, వ్యాసాలు పంపవలసిన చిరునామా:
Editor, Surya, Surya Soudha, Plot.No.185, MCH no. 258/1/185, Siddi vinayk nagar, Opp:Hi-Tech City, Hyd-57
Mail: e d i

'దేశం'లోకి బిజెపి నేతలు?

- ఆంధ్రప్రదేశ్‌లో పెరుగుతున్న నిరసనలే కారణం
- దేశంతో పొత్తులేకుండా ముందుకెళ్లలేమని స్పష్టీకరణ
- ఏపికి నిధులివ్వనవసరం లేదంటూ సోము ఎకసక్కాలు
- పార్టీ పరువు తీస్తున్నా పట్టని అధిష్ఠానం పెద్దలు
- స్పందించకుంటే పార్టీ మారుతామని అల్టిమేటం?



విభజన హామీలలోఎంతో కీలకంగా మారిన విశాఖ రైల్వే జోన్‌తో సహా పలు అంశాలపై అమలుకి నోచుకోకపోవడంపై ప్రజలు నిలదీసేందుకు సిద్ధమవుతుండటంతో పలువురు బిజెపి నుంచి తప్పుకుని ఇతర పార్టీలలో చేరిపోవాలని భావస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు ఇవే ప్రధానమైన కారణాలుగా కనిపిస్తున్నాయి.. దీనికి తోడు ఏపీ బిజెపిలో ఉంటున్న కొంతమంది వాగుడు కాయలు ద్వారా బీజేపీ కి నష్టం కలిగించడం మరొక కారణంగా పలువురు సీనియర్లు పార్టీ మారేందుకు ఈ నెల 10వతేదీని నిర్దేశించుకున్నట్లు ఆ పార్టీ అంతర్గత చర్చలలో వినిపిస్తోంది.

ఇప్పటికే ఏపీలో హోదాకు సంబంధించి ఇస్తామన్న ప్యాకేజిలోని అంశాల వారిగా అమలు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఓవైపు చెపుతున్నా.మరొక వైపు అగ్నికి ఆజ్యం పోస్తున్నట్టుగా బీజేపీ ఎమ్మెల్సీ సోము వీరాజు మాత్రం చంద్రబాబుని వ్యక్తిగతంగా కూడా టార్గెట్ చేసుకుని మాట్లాడుతున్న మాటలు తెలుగుదేశం అభిమానులతో పాటు బిజెపి నేతలకు కూడా మింగుడు పడటంలేదు. ఒక వైపు ఆ పార్టీ అధ్యక్షుడు, విశాఖ ఎంపి హరిబాబు సమస్యని పరిష్కరించే ప్రయత్నం చేస్తుంటే, బిజెపి ఇచ్చినదానికి లెక్కలు చెప్పాక ఇస్తామని చెప్పిన సోము వీర్రాజు ఇప్పుడు మాత్రం నిధులు ఇవ్వాల్సిన పనిలేదని, భాగస్వామ్య సదస్సులతో లక్షల కోట్లు వచ్చేప్పుడు డబ్బులెందుకంటూ నిలదీతలతో తనదైన వ్యంగ్య వ్యాఖ్యానాలు చేయటంపై ప్రజలలో ఆగ్రహం వ్యక్తమవుతోంది.

విభజన హామీలు నెరవేర్చలేదని ప్రజలు నిలదీతలతో అటు విపక్షంతో పాటు ఇటు అధికార పక్షం కూడా కేంద్రంపై పోరాటానికి సిద్ధపడుతుంటే కేంద్రం పెద్దలు ఇంకా చూద్దాం చేద్దాం అన్న చందంగానే వ్యవహరిస్తుండటంతో ఏపీ బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు భవిష్యత్తు పై బెంగ పెట్టుకున్నారన్నది నిజం. చంద్రబాబు 29 సార్లు ఢిల్లీ వెళితే, తాము చాలా సార్లు కేంద్రం దృష్టికి విభజన సమస్యలు తీసుకొచ్చామని, అయినా తమ గోడుని సైతం పట్టించుకోకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నది మరికొందరి నేతల వాదన. ఈ క్రమంలోనే ప్రజాభిప్రాయం గౌరవించాలన్న భావనతో పార్టీని వీడి ప్రజలకి తమపై సదభిప్రాయాన్ని అందుకోవాలని అనుకుంటున్నాయి.

ఇప్పటికే ఏపికి సంబంధించిన పలు అంశాలపై తగిన స్పష్టత ఇవ్వాలంటూ బిజెపికి చెందిన పలువురు తమ అధిష్టానానికి మార్చి 10 డెడ్లైన్ విధించారని సమాచారం. ఈలోగా ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసేలా ప్రకటన ఇస్తే సరి లేకపోతె పార్టీ మారి పోతామనే హెచ్చరికలు కూడా చేశారట. వీరిలో ఇద్దరు ఎంపీలతో పాటు ఓ మంత్రి, మరోశాసన సభ్యుడు ఉన్నారని, అధిష్టానం తీసుకునే నిర్ణయంపైనే వీరు పార్టిలో కొనసాగేదీ లేనిదీ స్పష్టం కానుందని తెలుస్తోంది.

బడ్జెట్‌లో ఏపీకి ఎలాంటి నిధులు లేకపోయినా అన్నీ ఇచ్చేసా మంటూ వీర్రాజులాంటి నేతలు జిల్లా జిల్లా తిరిగి మరి వీరంగాలు వేస్తుంటంతో కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారన్న విమర్శలు ఎదుర్కొనాల్సి వస్తోంది. ఇప్పటి వరకు కేంద్రంలో మిత్రపక్షంగా ఉన్న బిజెపితో టిడిపి తెగతెంపులు చేసుకోవాలని తెలుగుదేశం కూడా భావిస్తున్న తరుణంలో చంద్రబాబుతో ఎంతో సన్నిహితంగా ఉండే కామినేని గతంలో టీడీపీ నుంచీ బీజేపీ లోకి వచ్చిన వారే కావటంతో ఇప్పుడు టీడీపీకి వెళ్ళిపోయినా టిక్కెట్ విషయంలో మాత్రం మార్పు ఉండదని మరోకథనం. టిక్కెట్లకన్నా ముందు సొంత పరువును కాపాడుకోవటమే తమకు ముఖ్యమని చెప్తున్నారట వీరంతా. మొత్తానికి మార్చి 10 డెడ్లైన్ ఏపీలో కాకని రేపనుంది అంటున్నారు..మరి అప్పటి వరకూ వేచి చూస్తేనే కాని ఏది నిజమో అబద్దమో తెలుస్తుంది.



కేంద్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి చిదంబరం కుమారుడు కార్తీ అరెస్ట్

చెన్నై : కేంద్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి పి చిదంబరనికి షాక్ తగిలింది. బుధవారం ఉదయం ఆయన కుమారుడు కార్తీ చిదంబరంను సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. ఐఎన్ఎక్స్ మీడియా కేసు నేపథ్యంలో ఆయనను అదుపులోకి తీసుకున్నారు. లండన్ నుంచి తిరిగివచ్చిన ఆయనను చెన్నై ఎయిర్‌పోర్ట్‌లోనే అరెస్ట్ చేసి, తమ కార్యాలయానికి తరలించారు. సీబీఐ ఇన్వెస్టిగేషన్‌కు సరిగ్గా సహకరించని నేపథ్యంలోనే ఆయన అరెస్ట్ జరిగినట్టు సమాచారం. ఆయనను ఆ తరువాత ఢిల్లీకి తరలించారు. మరో వైపు, కార్తీకి చెందిన చార్టర్డ్ అకౌంటెంట్ ఎస్. భాస్కరరామన్ ను ఢిల్లీ కోర్టు సోమవారం 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి తరలించింది.


ఈడీ అధికారులు భాస్కరరామన్‌ను కోర్టులో ప్రవేశపెట్టగా స్పెషల్ జడ్జ్ ఎన్‌కె మల్హోత్రా ఆయనను కస్టడీకి తరలిస్తూ తీర్పు వెలువరించారు. వెంటనే అక్కడ నుంచి ఆయనను తీహార్ జైలుకు పోలీసులు తరలించారు. ఫిబ్రవరి 16న ఢిల్లీలోని ఓ స్టార్ హోటల్‌లో భాస్కరరామన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. యూపీఏ హయాంలో చిదంబరం ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఐఎన్ఎక్స్ మీడియా స్కామ్ చోటు చేసుకుంది. 2007లో ఐఎన్ఎక్స్ మీడియా నిధులు పొందేందుకు వీలుగా ఫారిన్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్ (ఎఫ్ఐపీబీ) అనుమతులు మంజూరు చేసింది. ఈ కేసు నేపథ్యంలోనే బుధవారం కార్తీ అరెస్ట్ చోటు చేసుకుంది.

బిజినెస్

28-2-2018 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్		& నిఫ్టీ	
ఆరంభం	34,278.19	ఆరంభం	10,488.95
గరిష్ఠం	34,291.96	గరిష్ఠం	10,526.80
కనిష్ఠం	33,078.56	కనిష్ఠం	10,467.75
ముగింపు	**34,184.04**	ముగింపు	**10,492.85**
మార్పు (పా)	-162.35	మార్పు (పా)	-61.45
మార్పు (శా)	-0.47	మార్పు (శా)	-0.58

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	10,959.52	-58.18	-0.53
S&P BSE SENSEX Next 50	33,891.10	-110.47	-0.32
S&P BSE 100	10,864.95	-54.20	-0.50
S&P BSE Bharat 22 Index	3,596.55	-14.99	-0.42

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
FLFL	403.25	+23.20	+6.10
INDIANB	331.00	+18.90	+6.06
LAXMIMACH	6784.80	+372.60	+5.81
RAJESHEXPO	836.80	+40.30	+5.06
IIFL	754.95	+33.90	+4.70

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
LAKSHVILAS	104.65	-6.85	-6.14
VAKRANGEE	162.95	-8.55	-4.99
VIDEOIND	14.60	-0.75	-4.89
RAIN	381.00	-18.20	-4.56
BBTC	1425.20	-62.80	-4.22

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
PNB	101.35	163.31	16783225
JINDALSTEL	254.20	94.38	3680570
SBIN	268.75	82.49	3090656
HDFC	1814.75	69.26	381334
RAIN	381.00	66.48	1689102

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	63.9222	యూరో	79.6790
యన్	60.0500	పౌండ్	89.5486

ఎయిర్‌సెల్ దివాలా పిటిషన్

- పలు సర్కిళ్లలో సేవలు నిలిపివేత
- ఎయిర్ సెల్ కస్టమర్లకు ఊరట
- చేరి 90 రోజులు అవకపోయినా పోర్టింగ్‌కు అవకాశం
- ఇతర సర్కిళ్లలోనూ కస్టమర్లకు ఇబ్బందులు
- నివేదికకు ఆదేశించిన ట్రాయ్
- కస్టమర్లు సులభంగా బయటకు వెళ్లేందుకు అవకాశం

న్యూఢిల్లీ: టెలికాం రంగంలో నెలకొన్న తీవ్ర పోటీ నేపథ్యంలో ప్రముఖ సంస్థ ఎయిర్‌సెల్ కష్టాల సుడిగుండంలో చిక్కుకుంది. ఆర్థిక సమస్యల ఒత్తిడి ఎక్కువ కావడంతో ఆ కంపెనీ బుధవారం దివాలా పిటిషన్‌ను దాఖలు చేసింది. ఈ విషయాన్ని కంపెనీ అధికారులు అధికారికంగా ప్రకటించారు. నిలకడలేని వ్యాపారం, పెరిగిన నష్టాలు కంపెనీపై ప్రతికూల ప్రభావం చూపాయి. అందుకే జాతీయ కంపెనీ లా ట్రైబ్యునల్ వద్ద దివాలా పిటిషన్ వేసినట్లు కంపెనీ వెల్లడించింది.

ఆర్థిక సమస్యలు తీవ్రమవుతున్నందున, కష్టాలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని వివరిస్తూ, 5000 మందికి పైగా ఉద్యోగులకు సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి లేఖ రాశారు. బ్యాంకులు సహా ఎవరి నుంచి ఆర్థిక సాయం/ రుణాలు అందడం లేదని, కార్యకలాపాలపై వచ్చే ఆదాయమే శరణ్యమని పేర్కొన్నారు. ఆదాయంతో పాటు లాభదాయకత అంతకంతకూ తగ్గిపోతున్నందున, సంస్థకు సమస్యలు పెరుగుతున్నాయి. 8.5కోట్ల మంది చందాదారులు ఉన్న ఈ సంస్థ 2017 జులైలో రూ.5కోట్ల లాభాల్లో ఉండగా.. 2107 డిసెంబరు నాటికి రూ.120కోట్ల నిర్వహణ నష్టాల్లోకి చేరింది. దీంతో పాటు ఇటీవల కంపెనీ ఆరు సర్కిళ్ల పరిధిలో సేవలను నిలిపివేసింది. సంస్థను మూసివేస్తున్నారనే ఊహాగానాలతో చందాదార్లు దూరమవుతున్నారు.

కాగా, టెలికం నియంత్రణ సంస్థ ట్రాయ్, ఎయిర్ సెల్ సంస్థ తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేసింది. కస్టమర్లు తమ ఖాతాల్లో వాడుకోకుండా మిగిలి ఉన్న బ్యాలన్స్ పై నివేదిక ఇవ్వాలని ఎయిర్ సెల్ ను ఆదేశించింది. అలాగే, ఎయిర్ సెల్ నెట్ వర్క్ నుంచి పోర్ట్ ద్వారా బయటకు వెళ్లేందుకు 90 రోజుల గడువు నుంచి మినహాయింపు కూడా ఇచ్చింది. అంటే కొత్తగా ఎవరైనా ఎయిర్ సెల్ నెట్ వర్క్ లో చేరి లేదా పోర్ట్ ద్వారా ఎయిర్ సెల్ కు మారి 90 రోజులు పూర్తి కాకపోయినప్పటికీ వారు ఎయిర్ సెల్ నుంచి బయటకు వెళ్లిపోవచ్చు. ఎయిర్ సెల్ కు 8 కోట్ల కస్టమర్లు ఉన్నారు. తీవ్ర నష్టాల కారణంగా సేవలను నిలిపివేయాలని ఈ సంస్థ నిర్ణయించిన విషయం తెలిసిందే. గుజరాత్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ (వెస్ట్) సర్కిళ్లలో గత నెల 31 నుంచే సేవలు ఆపేస్తున్నట్టు తెలిపింది. అయితే, ఇతర రాష్ట్రాల్లోని కస్టమర్లకు సైతం ఎయిర్ సెల్ నెట్ వర్క్ పరిధిలో సమస్యలు ఎదురవుతుండడం ట్రాయ్ దృష్టికి వచ్చింది. దీంతో తాజా ఆదేశాలు జారీ చేసింది.




రోటామాక్ బాటలో శ్రీ లక్ష్మీ కొటిన్స్: ఇదిలావుండగా, బ్యాంకింగ్ రంగంలోనే పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) రూ.11,300కోట్ల కుంభకోణం సంచలనం సృష్టిస్తోంది. ఇది జరిగిన రోజుల వ్యవధిలోనే రోటామాక్ పెన్నుల కంపెనీ అధినేత విక్రమ్ కొఠారి రూ.3,695కోట్ల మేర రుణాలను ఎగవేసిన కేసు బయటపడింది. ఇప్పుడు ఇదే విధంగా మరో వస్త్రాల కంపెనీ శ్రీ లక్ష్మీ కొట్సిన్ లిమిటెడ్ దాదాపు 16 బ్యాంకులకు రూ.3,972కోట్ల మేర రుణాలు ఎగవేసింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని కాన్పూర్‌కు చెందిన సెంట్రల్ బ్యాంకుతో పాటు పలు బ్యాంకుల వద్ద నుంచి ఈ కంపెనీ గ్రూప్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎంపీ అగర్వాల్ రుణాలు తీసుకున్నారు. కానీ వాటిని తిరిగి చెల్లించకుండా వదిలేశారు. దీంతో రంగంలోకి దిగిన బ్యాంకు అధికారులు రుణాలను రికవరీ చేసుకునేందుకు సదరు కంపెనీకి చెందిన ఆస్తులు వేలం వేసేందుకు చర్యలు తీసుకున్నారు. ఆ కంపెనీ ఇప్పటికే రూ.1646కోట్ల మేర నష్టాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. బ్యాంకుల వద్ద నుంచి లాంగ్ టర్మ్ రుణాల కింద రూ.2,406కోట్లు తీసుకోగా.. షార్ట్ టర్మ్ రుణాల కింద మరో రూ.937కోట్లు తీసుకున్నట్లు సమాచారం. బ్యాలెన్స్ షీట్ ప్రకారం ఆ కంపెనీ ఆస్తుల విలువ రూ.1,495కోట్లు మాత్రమే ఉన్నాయి. సదరు కంపెనీ తీసుకున్న రుణాలు రాబట్టుకునేందుకు బ్యాంకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

క్లౌడ్ కనెక్ట్‌ను ఆవిష్కరించిన డెస్క్ ఎరా

హైదరాబాద్: క్లౌడ్ కనెక్ట్ సేవలందిస్తున్న డెస్క్ ఎరా ఏపీలో రూ. 500 కోట్ల పెట్టుబడులను పెట్టడం ద్వారా 1000 మందికి ఉపాధిని చూపే సెంటర్‌ను నెలకొల్పనుంది. ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబు సమక్షంలో కుదిరిన ఒప్పందంపై రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్, ఎరా సీఈఓ శశాంక్ దీక్షిత్‌లు సంతకాలు చేశారు. ఫిబ్రవరి 9న తమ మధ్య ఎంఓయూ కుదిరిందని, క్లౌడ్ సెంటర్ వైజాగ్‌లో ఏర్పాటు చేస్తామని, ఏపీ పారిశ్రామికాభివృద్ధిలో భాగం పంచుకోవడం తమకు ఆనందాన్ని కలిగిస్తోందని ఈ సందర్భంగా శశాంక్ వెల్లడించారు.



నేను విచారణకు రాను: నీరవ్



న్యూఢిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంకులో భారీ కుంభకోణానికి పాల్పడిన డైమాండ్ కింగ్ నీరవ్ మోదీ, దర్యాప్తు సంస్థ సీబీఐకి ఝలకిచ్చాడు. విచారణకు హాజరు కావాలంటూనీరవ్ మోదీ అధికారిక ఈ-మెయిల్ అడ్రస్‌కు సీబీఐ పంపిన మెయిల్‌కు సమాధానమిచ్చాడు. తాను విచారణకు హాజరు రానంటూ తేల్చేశాడు. విదేశాల్లో తనకు వ్యాపారాలు ఉన్నాయని, వాటికి హాజరు కావాల్సి ఉందంటూ తలపొగరు సమాధానమిచ్చాడు. మరోవైపు తాను ఎక్కడున్న విషయాన్ని కూడా బహిర్గతం చేయలేదు. నీరవ్ మోదీ ఇచ్చిన నెగిటివ్ సమాధానానికి సీబీఐ అధికారులు మరో మెయిల్ పంపారు. కచ్చితంగా వచ్చే వారం విచారణకు హాజరుకావల్సిందేనంటూ ఆదేశించారు. అదేవిధంగా ప్రస్తుతమున్న దేశ హై కమిషన్‌ను సంప్రదించాలని కూడా ఆదేశాలు జారీచేసింది. భారత్‌కు రావడానికి అన్ని రకాల ఏర్పాట్లు తాము చేయనున్నట్టు కూడా సీబీఐ పేర్కొంది. పంజాబ్ నేషనల్ బ్యాంకులో రూ. 12,717 కోట్ల కుంభకోణానికి పాల్పడిన నీరవ్ మోదీ విదేశాలకు పారిపోయిన సంగతి తెలిసిందే. ఈ కుంభకోణం వెలుగులోకి రాకముందే అతను దేశం విడిచి వెళ్లిపోయారు. స్కాం వెలుగులోకి వచ్చాక అతని భారత్‌కు రప్పించడానికి దర్యాప్తు ఏజెన్సీలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి.

ఈపీఎఫ్‌లో ఆన్‌లైన్ క్లైయిమ్‌లు

న్యూఢిల్లీ: ఈ ఏడాది ఆగస్ట్ 15 నుంచి తమ సేవలను పూర్తిగా ఆన్‌లైన్‌లోకి మళ్లించనున్నట్టు ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) పేర్కొంది. రూ 10 లక్షలు మించిన పీఎఫ్ విత్‌డ్రాయల్స్‌కు విధిగా ఆన్‌లైన్‌లోనే క్లెయిమ్ చేయాలని స్పష్టం చేసింది. ఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్ కింద రూ 5 లక్షలు దాటిన విత్‌డ్రాయల్స్‌కు ఆన్‌లైన్ క్లెయిమ్‌లను అనివార్యం చేసింది. స్వాతంత్ర్య దినోత్సవం నాటికి పూర్తిగా ఆన్‌లైన్ సేవలు అందించాలని ఈపీఎఫ్ఓ లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈపీఎఫ్ఓ కార్యాలయాలన్నింటికీ ఈ నిబంధనలు వర్తిస్తాయని పేర్కొంది. నూతన మార్పులకు అనుగుణంగా రాబోయే రెండు నెలల్లో కాగితరహిత సేవలపై పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టాలని ఈపీఎఫ్ఓ నిర్ణయించింది. వాణిజ్య సంస్థలు, కంపెనీలు తమ ఉద్యోగుల పీఎఫ్ క్లెయిమ్‌లను విధిగా ఆన్‌లైన్‌లోనే చేపట్టాలని పేర్కొంది. అన్ని ఈ-కోర్టు కేసులనూ ఎలక్ట్రానిక్ ఫైలింగ్ ప్రక్రియలోనే ప్రాసెస్ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు తమ కార్యాలయాల్లో అవసరమైన మౌలిక వసతులను ఈపీఎఫ్ఓ అందుబాటులోకి తేనుంది.

'ఇండియా ఉడ్ 2018' సిద్ధం




హైదరాబాద్: దాదాపు 40 దేశాలకుచెందిన 850 మంది ఎగ్జిబిటర్లు, 900 నగరాలతో పాటు 60 దేశాలకు చెందిన 60 ఎవేల మంది వాణిజ్య సందర్శకులు హాజరయ్యే ఉడ్ వర్కి,గ్, ఫర్నీచర్ తయారీ రంగానికి సంబంధించి అతిపెద్ద ట్రేడ్ ఫెయిర్ 'ఇండియా ఉడ్ 2018'కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. బెంగళూరులోని బీఐఈసీలో ఈ ప్రదర్శన మార్చి 8 నుంచి ఐదు రోజుల పాటు జరగనుండగా, ఇండియాలోని 22 రాష్ట్రాలను చెందిన వ్యాపారులు తమ ఉత్పత్తులను ప్రదర్శించనున్నారు. ఏపీ, తెలంగాణ నుంచి అత్యధికంగా 200 స్టోర్లు వెలవనున్నాయి. పలు నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ ఇక్కడ జరగనుందని పీడీఏ ట్రేడ్ ఫెయిర్స్ వైస్ ప్రెసిడెంట్ వీ శివకుమార్ వెల్లడించారు.

విస్తరణ ప్రణాళికల్లో హోండా



హైదరాబాద్: తన విస్తరణ ప్రణాళికల్లో భాగంగా హోండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా లిమిటెడ్ తెలంగాణలో 9వ బెస్ట్ డీల్ హోండా సర్టిఫైడ్ ప్రీ ఓన్డ్ ఔట్‌లెట్‌ను ప్రారంభించింది. అందుబాటులో ఉండే ధరల్లో హోండా ద్విచక్ర వాహనాలను సొంతం చేసుకునే అవకాశం వినియోగదారులకు కల్పించనున్నామని, ఇక్కడ తమ పాత టూ వీలర్‌ను మార్చుకునే సౌకర్యం కూడా ఉంటుందని సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ యద్వీందర్ సింగ్ ఒక ప్రటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని హబ్సిగూడలో ఏర్పాటైన ఈ కేంద్రం నగరంలో 7వదని ఆయన తెలిపారు. ఇక్కడ కొనుగోలు చేసే వాహనాలపై రెండు ఉచిత సర్వీసులు, 6 నెలల వారంటీని ఇవ్వనున్నట్టు వెల్లడించారు.

వడ్డీ రేట్లను పెంచిన ఎస్బీఐ



న్యూఢిల్లీ: దేశంలోనే అతిపెద్ద బ్యాంకు ఎస్‌బీఐ రిటైల్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను పెంచుతూ ఈ రోజు నిర్ణయం వెలువరించింది. పలు కాల వ్యవధులపై 10 నుంచి 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేట్లు పెరిగాయి. 7-45 రోజుల కాల వ్యవధి మధ్య ఉన్న డిపాజిట్లపై ప్రస్తుతం 5.25 శాతం వడ్డీ రేటు ఉండగా దీన్ని 5.75 శాతం చేసింది. ఏడాది కాల వ్యవధి కలిగిన డిపాజిట్ పై ఇప్పటి వరకు 6.25 శాతం వడ్డీ రేటు ఉండగా, డిపాజిట్ దారులు ఇకపై 6.40 శాతం పొందొచ్చు. రెండేళ్ల నుంచి పదేళ్ల వరకు కాల వ్యవధితో ఉన్న డిపాజిట్లపై వడ్డీ రేటు 6.50 శాతంగా ఉంటుంది. ఇప్పటి వరకు ఇది 6 శాతమే. ఇక ఇదే కాల వ్యవధి కలిగిన డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లు (60 ఏళ్లు దాటిన వృద్ధులు) అర శాతం అదనంగా 7 శాతం మేర వడ్డీ రేటుకు అర్హులు. ఈ కొత్త రేట్లు నేటి నుంచే అమల్లోకి వస్తాయని ఎస్బీఐ తెలిపింది. తాజా రేట్లు కొత్తగా డిపాజిట్ చేసే వారికి, కాల వ్యవధి తీరి రెన్యువల్ అయ్యే డిపాజిట్లకు వర్తిస్తాయని పేర్కొంది. కర్ణాటక బ్యాంకు, పీఎన్ బీ డిపాజిట్ రేట్లను ఇప్పటికే పెంచగా, ఎస్ బీఐ తాజా నిర్ణయంతో ఇతర బ్యాంకులు కూడా ఇదే బాటలో నడుస్తాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

అబ్బుర పరిచిన అహోబిలం ఫెస్టివల్



కర్నూలు: ప్రముఖ నారసింహ క్షేత్రం అహోబిలంలో జరుగుతున్న డ్యాన్స్ అండ్ మ్యూజిక్ ఫెస్టివల్ రెండో రోజు అద్భుతమైన ప్రదర్శనలు ఆహూతుల మనసు దోచాయి. ఏపీ టూరిజం ఆధ్వర్యంలో ఏపీ క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్ ఈ ఫెస్టివల్‌ను నిర్వహిస్తుండగా, ప్రముఖ కళాకారులు పాల్గొని తమ ప్రతిభను చూపించారు. దాదాపు 20 వేల మంది ప్రేక్షకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అహోబిల మఠం ఆస్థాన విద్వాన్ టీఎన్ కృష్ణన్, శ్రీమతి వీజీ కృష్ణన్, విశ్వనాథన్ విక్కు వినాయకం, శోభన తదితరులు పాల్గొన్నారు.

లావా నుంచి జెడ్ 50



హైదరాబాద్: భారత స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో లావా జెడ్ 50ని విడుదల చేసినట్టు లావా వెల్లడించింది. ఆండ్రాయిడ్ ఓరియో ప్లాట్‌ఫామ్‌పై నడిచే తొలి తరం స్మార్ట్‌ఫోన్లలో ఇది ఒకటని, అత్యుత్తమ ఉత్పత్తి అనుభవాలను అందించేలా దీన్ని డిజైన్ చేశామని, సంస్థ ప్రొడక్ట్ విభాగం హెడ్ గౌరవ్ నిగం వెల్లడించారు. తొలిసారి స్మార్ట్‌ఫోన్‌ను వాడేవారికి ఇది సరిగ్గా నప్పుతుందని తెలిపారు. వేగవంతమైన ప్రాసెసర్, అధిక మెమోరీ ఎదీని ప్రత్యేకతలని, 4.5 అంగుళాల డిస్‌ప్లే, 2.5 డీ కార్నింగ్ గొరిల్లా గ్లాస్, 1.1 జీహెచ్ క్వాడ్ కోర్ ప్రాసెసర్, 1 జీబీ రామ్, 8 జీబీ ఇంటర్నల్ మెమోరీ ఉంటాయని తెలిపారు.

ఫిబ్రవరిలో 12,705 యూనిట్లను విక్రయించిన టయోటా కిర్లోస్కర్

హైదరాబాద్: గడచిన ఫిబ్రవరిలో మొత్తం టయోటా కిర్లోస్కర్ మోటార్ ఇండియా 12,705 యూనిట్లను విక్రయించింది. ఈ విషయాన్ని సంస్థ డిప్యూటీ ఎండీ ఎన్ రాజ ఒక ప్రకటనలో తెలిపారు. దేశవాళీ అమ్మకాలు 11,864 యూనిట్లు కాగా, 841 యూనిట్లను ఎగుమతి చేశామని ఆయన అన్నారు. ఈ గణాంకాలు తమకు ఆనందాన్ని కలిగించాయఎని, గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది తొలి రెండు నెలల కాలంలో 11 శాతం వృద్ధి నమోదైందని వెల్లడించారు.

అణు ఇంధనంపై చిన్నారులకు పోటీలు



హైదరాబాద్: అణు ఇంధనంపై జాతీయ స్థాయిలో ఉన్న అపోహలను తొలగించే ప్రయత్నంలో భాగంగా గుంటూరు లోని మాంటెసరీ పబ్లిక్ స్కూల్‌లో చిన్నారులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఈ పోటీల్లో చిన్నారులు పెద్దఎత్తున పాల్గొన్నారు. 'న్యూక్లియర్ శక్తి - జాతియొక్క శక్తి' అంశంపై పోటీలు జరుగగా, ఎస్‌కే నఫీజా, అలేఖ్య దేవి ఎవిజయం సాధించారు. ఈ కార్యక్రమంలో స్కూలు ప్రిన్సిపాల్ కేవీ సెబాస్టియన్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో నుంచి టికెట్ రద్దు బీమా

ముంబై: భారత ప్రైవేటు బీమా రంగంలో టాప్-3 సంస్థ హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో ముందుగా బుక్ చేసుకున్న టికెట్‌పై రద్దు బీమా సౌకర్యాన్ని ప్రకటించింది. ఇటీవలి కాలంలో ఆన్ లైన్ లావాదేవీలు పెరిగిపోవడం, పలు ఈవెంట్లు రద్దు అవుతుండటంతో ఈవెంట్ బీమాను చాలా మంది కోరుకుంటున్నారని, అటువంటివారి కోసం ఈ సదుపాయాన్ని కల్పిస్తున్నట్టు సంస్థ ఈడీ ముఖేష్ కుమార్ వెల్లడించారు. టికెట్‌ను కొనుగోలు చేసిన తరువాత కస్టమర్లు క్యాన్సిల్ చేసుకున్నా, క్యాన్సిల్ చేసుకున్న టికెట్ మరొకరు కొనుగోలు చేయకపోయినా, సీట్ ఎలాట్‌మెంట్ జరుగకపోయినా బీమా వర్తిస్తుందని అన్నారు.

కస్టమర్ల కోసం హీరో జాయ్‌రైడ్

హైదరాబాద్: ప్రపంచంలోనే అత్యధికంగా ద్విచక్ర వాహనాలను విక్రయిస్తున్న హీరో మోటోకార్ప్, తన కస్టమర్ల కోసం హీరో జాయ్‌రైడ్ పేరిట కొత్త కార్యక్రమాన్ని ప్రకటించింది. ఇందులో భాగంగా స్మార్ట్ కార్డ్ ఆధారిత వార్షిక వాహన నిర్వహణ ప్యాకేజీని కస్టమర్లకు అందిస్తామని, దీనిద్వారా మరింత డబ్బును ఆదా చేసుకోవచ్చని సంస్థ సేల్స్ అండ్ కస్టమర్ కేర్ విభాగం హెడ్ అశ్విక్ భాసిన్ ఒక ప్రకటనలో తెలిపారు. హీరో అధీకృత సర్వీస్ సెంటర్లలో ఈ సదుపాయాలను పొందవచ్చని ఆయన అన్నారు.

ఐఆర్‌సీటీసీతో రేజర్ పే డీల్



హైదరాబాద్: ఇండియా తొలి కన్వర్జ్డ్ పేమెంట్ సేవల సంస్థ రేజర్ పే, ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ)తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా ఐఆర్‌సీటీవీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ పై వినియోగదారులు రేజర్ పే ద్వారా చెల్లింపులు జరపవచ్చని, మొబైల్ ఫోన్, బ్యాంకు ఖాతా కలిగిన ప్రయాణికులు ఎవరైనా, తమ రైలు లేదా విమానం టికెట్లను బుక్ చేసుకోవచ్చని సంస్థ సీఈఓ హర్షిల్ మాథుర్ వెల్లడించారు. కార్డు వివరాలు, నెట్ బ్యాంకింగ్, వాలెట్ పాస్‌వర్డ్‌లు నమోదు చేసే బాధను ఇది తప్పిస్తుందని అన్నారు. ఈ భాగస్వామ్యం పట్ల తాము చాలా సంతోషంగా ఉన్నామని, గత కొద్ది రోజులుగా రైలు ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని గుర్తు చేశారు.

ప్రొటినెక్స్ ప్రచారకర్తగా మహేష్ బాబు

హైదరాబాద్: టాలీవుడ్ ప్రిన్స్ మహేష్ బాబును తమ బ్రాండ్ అంబాసడర్‌గా నియమించుకున్నట్టు హెల్త్ డ్రింక్ బ్రాండ్ ప్రొటినెక్స్ వెల్లడించింది. ఇందుకోసం ఆయనతో ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్టు డానోన్ ఇండియా మార్కెటింగ్ డైరెక్టర్ హిమాన్షు బక్షి వెల్లడించారు. అతి త్వరలో మహేష్ బాబు నటించిన ప్రచార చిత్రాలు అన్ని రకాల మాధ్యమాల్లో ప్రసారం అవుతాయని ఆయన తెలిపారు. దైనందిన జీవితంలో అలుపెరగని శరీరాలకు శక్తిని అందించే ప్రొటినెక్స్‌కు తాను అంబాసడర్‌గా పని చేయడం ఆనందాన్ని కలిగిస్తోందని ఈ సందర్భంగా మహేష్ వ్యాఖ్యానించారు.



ఫార్చ్యూన్ ఫోర్డ్ కొత్త షోరూం ప్రారంభం




హైదరాబాద్: తెలంగాణలో 10వ షోరూముగా రంగారెడ్డి జిల్లాలో సరికొత్త ఫోర్చ్యూన్ ఫోర్డ్ సెంటర్ ప్రారంభముంది. కొండాపూర్‌లో దాదాపు 10 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటైన ఈ షోరూములో కస్టమర్లను మరింత కొనుగోలు అనుభూతిని పొందవచ్చని ఫోర్డ్ ఇండియా ప్రసిడెంట్ అనురాగ్ మెహరోత్రా వెల్లడించారు. నెక్స్ట్ జెన్ ఫిగో, ఫోర్డ్ ఆస్పైర్, న్యూ ఫోర్డ ఎకో స్పోర్ట్, ఫోర్డ ఎన్డీవర్, ముస్తాంగ్ తదితర బ్రాండ్ కార్లను ఇక్కడ సందర్శించి, కొనుగోలు చేయవచ్చని అన్నారు.

ఇన్వెస్టర్ హ్యాండ్‌బుక్ ఆవిష్కరణ

హైదరాబాద్: ఇండియాలో నాలుగో అతిపెద్ద ప్రైవేటు రంగ బ్యాంక్ యస్ బ్యాంక్, ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి బోర్డుతో కలసి టూరిజం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలపై 'వేర్ నేచర్ బీకాన్స్ అండ్ హిస్టరీ ఎవైట్స్' పేరిట తయాజురు చేసిన హ్యాండ్ బుక్‌ను విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఏపీ సీఎం చంద్రబాబునాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బ్యాంక్ సీఈఓ రానా కపూర్ మాట్లాడుతూ, ఏపీ ప్రభుత్వం చేపట్టిన పలు సంస్కరణలు, టెక్నాలజీ ఆధారిత పరిపాలనా కార్యక్రమాలకు తాము తోడ్పాటును అందించనున్నట్టు తెలిపారు.



ఘనంగా 'బాయర్, ఆర్‌వీజే' స్నాతకోత్సవం



హైదరాబాద్: బాయర్ - ఆర్‌వీజే స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ తన 18వ స్నాతకోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. శాస్త్రీయ వ్యవసాయం, అభివృద్ధి దిశలో నిరంతరంగా కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా ఆర్‌వీజే అధ్యక్షుడు డాక్టర్ డీఎన్ రావు వ్యాఖ్యానించారు. ఫామ్ అసిస్టెంట్ కోర్స్‌లో ధ్రువపత్రాలు పొందిన 37 మంది విద్యార్థులకు సురేష్ ప్రడక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ పి సురేశ్ బాబు వాటినని అందించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పిల్లలు తాము తినే ఆహారం సూపర్ మార్కెట్ నుంచి వస్తుందని భావిస్తున్నారని, వ్యవసాయం గురించి వారికి తెలియజేయాల్సిన అవసరం ఎందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌వీజే ప్రధాన కార్యదర్శి బి శరత్ గోపాల్, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

స్ట్రీమింగ్ సౌకర్యాన్ని ప్రారంభించిన అమెజాన్ ప్రైమ్

ముంబై: ప్రత్యేకించి ప్రైమ్ సభ్యుల కోసం ప్రకటనల రహిత సంగీత సేవలను దగ్గర చేసేందుకు అమెజాన్ ప్రైమ్ మ్యూజిక్‌ను ఆవిష్కరిస్తున్నట్టు అమెజాన్ డాట్ ఇన్ ప్రకటించింది. ఎటువంటి అదనపు చెల్లింపులు లేకుండానే ఈ సౌకర్యాన్ని పొందవచ్చని సంస్థ భారత డైరెక్టర్ సాహస్ మల్హోత్రా వెల్లడించారు. ప్రైమ్ మ్యూజిక్‌కు సంగీత ప్రియుల నుంచి మంచి ఆదరణ లభిస్తుందని భావిస్తున్నట్టు ఆయన తెలిపారు. వాయిస్ కంట్రోల్డ్ మ్యూజిక్, బహుభాషల్లో అంతర్జాతీయ ఎంపిక, క్యూరేట్ చేయబడిన ప్లేలిస్ట్, సొంత ప్లేలిస్టట, అపరిమిత ఆఫ్‌లైన్ డౌన్‌లోడ్ సదుపాయాలుంటాయని తెలిపారు.



శ్రీదేవి మృతిపై దుబాయి ఆరోగ్య శాఖ, పబ్లిక్ ప్రాసిక్యూషన్ విభాగాలు ఏం చెప్పాయంటే...

- **భవిష్యత్‌లో ఈ కేసుపై ఎలాంటి దర్యాప్తూ ఉండదు**
- **ప్రమాదవశాత్తు బాత్ టబ్‌లో పడి శ్రీదేవి మృతి చెందారు**
- **ఆమెకు ఇన్‌ఫెక్షన్ సోకే వ్యాధులు ఏవీ లేవు**

దుబాయి : ప్రముఖ సినీ నటి శ్రీదేవి ఫిబ్రవరి 24న దుబాయిలోని జుమేరా హోటల్‌లో మృతి చెందిన సంగతి తెలిసిందే. సుదీర్ఘ దర్యాప్తు అనంతరం ఆమె మృతదేహం ముంబయి చేరింది. ఈ నేపథ్యంలో దుబాయి ఆరోగ్య శాఖ, పబ్లిక్ ప్రాసిక్యూషన్ విభాగాలు సుదీర్ఘ దర్యాప్తు అనంతరం శ్రీదేవి మృతి కేసు క్లోజ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అపస్మారక స్థితిలో, ప్రమాదవశాత్తు నీటిలో మునిగి శ్రీదేవి చనిపోయినట్లు నిర్ధారణకు వచ్చామని స్పష్టం చేశారు. ఈ కేసుపై భవిష్యత్తులో ఎలాంటి దర్యాప్తూ ఉండదని స్పష్టం చేశారు. అలాగే, శ్రీదేవి బాత్‌రూమ్‌లో స్పృహ కోల్పోయి, ప్రమాదవశాత్తు బాత్ టబ్‌లో మునిగి చనిపోయారని ఎంబామింగ్ సర్టిఫికెట్‌లో దుబాయి ఆరోగ్య శాఖ నిర్ధారించింది.

ఈ సందర్భంగా ఇది పూర్తిగా ప్రమాదవశాత్తు జరిగిన సంఘటన అని, ఆమెకు ఇన్‌ఫెక్షన్ సోకే వ్యాధులు ఏవీ లేవని స్పష్టం చేసింది. అనంతరం ఉన్నతాధికారుల పర్యవేక్షణలోనే శ్రీదేవి భౌతికకాయానికి ఎంబామింగ్ (రసాయన పూత ప్రక్రియ) పూర్తి చేసి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు దుబాయి హెల్త్ అథారిటీ ప్రకటించింది.


రాజ్యసభ సీటుకై యాదవుల్లో పెరిగిన పోటీ

- **సీటు దక్కించుకునేందుకు ముమ్మరంగా యత్నాలు**
- **రేసులో ఎడ్ల హరిబాబు, నోముల నర్సింహయ్య, జైపాల్ యాదవ్**
- **మంత్రులు తలసాని, ఈటెల, జోగు రామన్నతో యాదవ నేతల మంతనాలు**

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాలు, అన్ని రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే బంగారు తెలంగాణ సాధ్యమని సీఎం కేసీఆర్ పలు మార్లు ప్రకటిచించిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రజల కలలను సాకారం చేసేందుకు టీఆర్ ఎస్ ప్రభుత్వం చేస్తున్న కృషిలో

భాగంగా కులాల వారీగా అభివృద్ధి చెందేలా చర్యలు చేపడుతోన్న విషయం తెలిసిందే. బీసీల్లో వెనుకబడిన కులాలు ముదిరాజ్, గంగపుత్రులు, యాదవుల కులాలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు రాజకీయ రంగంలో ప్రాధాన్యత కల్పించాలని సీఎం ప్రకటించారు. గంగపుత్రులకు చెరువుల్లో చేపల పెంపకం, గొల్ల కురుమలకు గొర్రెల పంపణి, రజక, నాయీబ్రాహ్మణులకు ఫెడరేషన్ల ద్వారా రూ.500కోట్లు కేటాయించిన సంగతి తెలిసిందే.

ఇటీవల ముదిరాజ్ భవన నిర్మాణానికి రూ.5కోట్లు కేటాయించిన ప్రభుత్వం నగర శివారు ప్రాంతమైన కోకాపేటలో 5ఎకరాల స్థలాన్ని కూడా కేటాయించింది. అలాగే నగరంలో యాదవ భవన్‌తో పాటు గొల్ల కురుమలకు ఒక ఎమ్మెల్సీ, రాజ్యసభ సీటు ఇస్తామని సీఎం ప్రగతి భవన్‌లో జరిగిన సమావేశంలో ప్రకటించారు. కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గె మల్లేష్‌కు త్వరలో ఎమ్మెల్సీ సీట్లలో స్థానం కల్పిస్తామని కూడా హామీ ఇచ్చారు. యాదవులకు రాజ్యసభ సీట్లు ఇస్తామని డిసెంబర్ 29న జరిగిన యాదవ భవన్ శంకుస్థాపన సభలో మరోసారి ప్రకటించారు. దీంతో ఆసభలో యాదవ సంఘం పెద్దలు కేసీఆర్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. కాగా.. ఏప్రిల్ నెలలో రాష్ట్రంలో మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ ఏర్పడనున్నాయి. అందుకోసం ఎన్నికల సంఘం వీటికి సంబంధించిన రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్‌ను సైతం విడుదల చేసింది. దీంతో ఒక సీటు యాదవులకు కేటాయిస్తామన్న హామీతో వారిలోని కొంతమంది నేతలు సీటు దక్కించుకునేందుకు పార్టీ పెద్దలను ప్రసన్నం చేసుకునే పనిలోపడ్డారు. ముఖ్యంగా ఈ సీటుకు అఖిల భారత యాదవ మహాసభ ప్రధాన కార్యదర్శి ఎడ్ల హరిబాబు యాదవ్, నోముల నర్సింహయ్య, జైపాల్ యాదవ్, రవీందర్ యదవ్‌ల పేర్లు వినిపిస్తున్నాయి. అలాగే అరిగెల నాగేశ్వరరావు, శ్రీనివాస్ యాదవ్, ఉద్యోగుల సంఘం నాయకుడు కృష్ణయాదవ్ పేర్లు సైతం వినిపిస్తున్నాయి. వీరంతా ఎవరికి వారే తమ తమ ప్రయత్నాలను ముమ్మరం చేసినట్లు తెలిసింది. కాగా.. నోముల నర్సింహయ్య, జైపాల్ యాదవ్‌లు అసెంబ్లీ సీట్లపైనే గురిపెట్టినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భాం నుంచి పార్టీకి సేవలందిస్తున్న ఎడ్ల హరిబాబు యాదవ్‌కు రాజ్యసభ సీటును ఇవ్వాలని అఖిల భారత యాదవ మహాసభ తీర్మాణం కూడా చేసింది. అలాగే యాదవ కుల సంఘం పెద్దలు కూడా ఎడ్ల హరిబాబు వైపే మొగ్గుచూపుతున్నట్లు తెలిసింది. పార్టీ ఆవిర్భావం నుంచి కేసీఆర్ వెంట ఉంటూ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని పలు కేసులను ఎదుర్కొన్నారు. యాదవ సంఘంలో పనిచేయడం వల్ల ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన ప్రజాప్రతినిధులతో ఆయనకు మంచి పరిచయాలు కూడా ఉన్నాయి. హైదరాబాద్‌లో ఎంతో ఘనంగా నిర్వహించే సదర్ ఉత్సవాలకు



హరిబాబు కొత్తదనాన్ని తీసుకవచ్చారు. హర్యానా నుంచి యువరాజు, ధారా, షెహన్‌షా వంటి అత్యంత ఖరీదైన దున్నలను ప్రత్యేక వాహనాల్లో తీసుకవచ్చి తన ప్రత్యేకతను చాటుకున్నారు. నారాయణగూడ చౌరస్తాలో నిర్వహించే సదర్ ఉత్సవాలకు హరిబాబు అన్నీ తానై ముందుండి విజయవంతం చేసి గాలాబీ దళపతి కేసీఆర్, మంత్రి తలసాని, చేత భేష్ అనిపించుకున్నారు. మంత్రులు ఈటెల రాజేందర్, జోగు రామన్న, పద్మారావుల ఆశీస్సులు కూడా హరిబాబుకు ఉన్నాయి. ఆయన సతీమణి భాగ్యలక్ష్మి ముషీరాబాద్ కార్పొరేటర్‌గా ప్రజల మన్ననలు పొందుతున్నారు. అలాగే అఖిల భారత యాదవ మహాసభ మాజీ అధ్యక్షుడు చింతల లక్ష్మణ్‌రావు యాదవ్ కుమారుడు రవీందర్ యాదవ్ కూడా సంఘం కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. ఇటీవల యదవ్ భవన్ శంకుస్థాపన కార్యక్రమం విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.

మొదటి పేజీ తరువాయి

అధోగతిలో రాష్ట్రం



పైగా గ్రానైట్ పాలిషింగ్ యూనిట్‌లు ఉంటే వాటిపై లక్ష మంది బతుకుతున్నారని, కానీ, చంద్రబాబు వచ్చాక వారంతా రోడ్డున పడే పరిస్థితి ఎదురైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాయల్టీ ఛార్జీలు, విద్యుత్ చార్జీలు పెంచడంతో పరిశ్రమలు నడపలేని పరిస్థితి వచ్చిందన్నారు. 100వ రోజు ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా ప్రకాశం జిల్లా సంతనూతల పాదు నియోజకవర్గం చీమకుర్తిలో జరిగిన బహిరంగ సభలో వైఎస్ జగన్ మాట్లాడారు. "దారిపొడవునా వేలమంది ఒకే మాట చెప్పారు. రెండు వేలకు పైగా ఈ జిల్లాలో గ్రానైట్ పాలిషింగ్ యూనిట్‌లు ఉన్నాయి, వీటిపై లక్షమంది బతుకు తున్నారు, నెలకోసారి సింగపూర్, జపాన్, రష్యా అంటూ విదేశాలు వెళ్లి మైక్రోసాఫ్ట్, బుల్లెట్ రైలు, ఎమిరేట్స్ కంపెనీలు వస్తున్నాయంటూ చంద్రబాబు చెబుతారు గానీ, ఉన్న పరిశ్రమలు మూతప డుతుంటే పట్టించుకునే పరిస్థితి లేదని. నాన్నగారు వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారు అధికారంలోకి వచ్చేనాటికే రాయల్టీ మీద రూ.3000 వసూలు చేస్తుంటే పరిశ్రమదారుల విజ్ఞప్తి మేరకు దానిని రూ.1800కు తగ్గించారు. కానీ చంద్రబాబు వచ్చిన తర్వాత ఉన్న ఉద్యోగాలు ఊడటంతోపాటు ఇప్పుడు రాయల్టీ అక్షరాల రూ.4000కు ఎగబాకిందని పాలిషింగ్ యూనిట్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

చంద్రబాబు సీఎం అయ్యాక యూనిట్ కరెంట్‌కు రూ.7.35 చేశారు. గ్రానైట్ కార్మికులకు హామీ ఇస్తున్నాను, మన ప్రభుత్వం వచ్చాక రాయల్టీకి 40శాతం సబ్సిడీ ఇస్తాం. కరెంట్ ఛార్జీలు తగ్గించి రూ.3.75 పైసలు చేస్తాం. చిన్నరంగాలు కాపాడుకోలేకపోతే ఉద్యోగాలు ఎక్కడినుంచి వస్తాయి. ఇక్కడి పిల్లలు పొరుగు రాష్ట్రాలు వెళ్లాల్సిన పరిస్థితి వస్తోంది. ఇదే నియోజకవర్గంలో లక్షలమంది కార్మికులు పనిచేస్తున్నారు. వారికి కనీసం ఈఎస్ఐ ఆస్పత్రి కూడా లేదు. ఎప్పటి నుంచో ఆ డిమాండ్ చేస్తున్నా ఏర్పాటు చేయడం లేదు. నాన్నగారు తీసుకొచ్చిన 30పడకల ఆస్పత్రి తప్ప మరొకటి లేకుండా పోయింది. పనిచేసే కార్మికులకు మంచి ఆస్పత్రి లేకుంటే ఎలా అధికారంలోకి రాగానే కచ్చితంగా మంచి ఈఎస్ఐ ఆస్పత్రి కట్టిస్తాను. జామాయిలు, సుబాబుల రైతులు ఇక్కడ ఎక్కువ. నాన్నగారి హయాంలో రూ.4వేల వరకు రేటు ఉంటే ఇప్పుడు రూ.18వందలు కూడా లేదు.

ఈ రోజు ఎల్లో మీడియా పేపర్‌లో బ్యానర్ లో ఓ వార్త రాశారు. అభివృద్ధి కనిపించట్లేదా అని చంద్రబాబు ఆ పేపర్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. అసలు అభివృద్ధి అంటే ఏమిటో చంద్రబాబు తెలుసుకోవాలి. నాలుగేళ్ల కిందట పాలన బాగుందో ఇప్పుడు బాగుందో మీరంతా బాబు బుర్ర తిరిగేలా ప్రశ్నించాలి. తిరోగమనానికి పురోగమనానికి తేడా చంద్రబాబుకు తెలియదు. రైతులు ముందడుగు వేశారా, అప్పుల పాలయ్యారా, రైతులకు గిట్టుబాటు ధరలు వచ్చాయా, రైతులు అవస్థలు పడుతున్నారా, పొదుపు సంఘాల అక్కాచెల్లెమ్మలు లక్షాధికారులు అయ్యారా, బ్యాంకుల్లో వాళ్ల బంగారం తనఖాలో ఉన్నాయా, నాలుగేళ్ల పాలనలో ఫోన్ కొడితే ఇంటికే మద్యం వచ్చేలా చంద్రబాబు పాలన ఉందా లేదా ఆత్మ విమర్శ చేసుకోవాలి, చంద్రబాబు పాలనలో ఉద్యోగాలు వచ్చాయా పిల్లలు ఉద్యోగాలకోసం వలస వెళ్తున్నారా అని ప్రశ్నిస్తున్నాను.

కనీసం ఏడాదికి రూ.5వేల కోట్ల పెట్టుబడులు రాలేదు. రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెప్పడం 40 లక్షల ఉద్యోగాలు వచ్చాయని చెప్పడం చంద్రబాబుకు ధర్మమేనా, వలసలు పెరుగుతుంటే అభివృద్ధి అంటారా, కమిషన్ల కోసం, లంచాలకోసం రాజధానిలో భూములు లాక్కొని తనకు నచ్చిన బినామీలకు కేటాయించారు. దీన్నంతా అభివృద్ధి అంటారా, కేసుల గురించి చంద్రబాబు హైదరాబాద్ వదిలిపెట్టారు. నల్లధనంతో దొరికిపోయిన ముఖ్యంమంత్రి దేశంలో చంద్రబాబు తప్ప ఎవరు లేరు. చంద్రబాబు మీ వీపు మీకు కనిపించడం లేదా, కేసుల్లో ఉండి ఎలా పదవిలో కొనసాగుతున్నారని విదేశాల్లో ప్రముఖులంతా మీ గురించే అనుకుంటున్నారు చంద్రబాబునాయుడుగారు. దీన్ని అభివృద్ధి అనుకోమంటారా, రాజధానికోసం ఒక్క ఇటుకను శాశ్వతంగా పెట్టని చంద్రబాబు అభివృద్ధి గురించి మాట్లాడారు. ఏ సినిమా బాగుంటే అది చూసి అందులో ఫొటో బాగుందని, ఆ డైరెక్టర్‌ను పిలుచుకొస్తానని అంటారు. నాలుగేళ్ల పాలనలో 2లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి ప్రజలపై మోపడం ధర్మమేనా, ఆయన కంపెనీ షేర్లు నాలుగైదు రెట్లు పెరగడం ఆయన దృష్టిలో అభివృద్ధేమో, మీ కంపెనీ అభివృద్ధి అయితే రాష్ట్రం అభివృద్ధి అయినట్లా, ఇంటర్వ్యూలు ఇస్తూ పూటకో మాట మాట్లాడతారా. అసలు చంద్రబాబుకు మెదడు ఉందా, మొన్నటి వరకుప్రత్యేక హోదా సంజీవనా అని ప్రశ్నించారు, ఇప్పుడేమో ఎన్నికలు వచ్చాయని ప్రత్యేక హోదా కోసం తాను కూడా పోరాటం చేస్తానని చెబుతున్నారు. 40 ఏళ్ల అనుభవం ఉందని చెప్పుకునే ఈ పెద్దమనషి తిరిగి నిన్న ఇచ్చిన ఇంటర్వ్యూలో మాత్రం హోదాతో ఏమొస్తాయి అని మళ్లీ అంటున్నారు. రోజుకో మాట మాట్లాడుతున్నారు.

హోదా వస్తే ఏమొస్తుందో నేను చెబుతాను, నాడు వెంకయ్యనాయుడు పార్లమెంటులో ఏం మాట్లాడారో మీరు ఒకసారి పరిశీలించాలి. నాడు నరేంద్రమోదీ ముందు 15 ఏళ్లు హోదా కావాలని మీరు ఎందుకు అడిగారు, దానర్థం ప్రత్యేక హోదా గల రాష్ట్రాలకు మాత్రమే పరిశ్రమలకు రాయితీలు ఇస్తారనే కదా, ట్యాక్స్‌లు కట్టాల్సిన అవసరం ఉండదు, జీఎస్టీ ఉండదు, కరెంట్ బిల్లుల్లో రాయితీలు, అన్నీ కూడా హోదాతోనే వస్తాయి. పోలవరం రూ.40వేల కోట్లు రావని చంద్రబాబు అంటున్నారు. విభజన చట్టంలో కొన్ని అంశాలు పెట్టారు. ప్రధాని కొన్ని హామీలు ఇచ్చారు. వాటిని పరిశీలిస్తే పోలవరానికి ఎంత డబ్బు ఖర్చయినా పూర్తిగా కేంద్రం భరిస్తుందని చెప్పింది. అలాంటి ప్రాజెక్టును వారితో పూర్తి చేయించకుండా కమీషన్లకు కక్కుర్తిపడి చంద్రబాబు తీసుకోవడం అన్యాయం కాదా, కమీషన్‌కోసం సబ్ కాంట్రాక్టర్లను తీసుకొచ్చారు. విభజన చట్టంలో లోటుబడ్జెట్ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయాలు చంద్రబాబు తెలియనట్లు ప్రశ్నిస్తున్నారు. కావాలంటే మెంటల్ ఆస్పత్రికి పోయి ఓసారి వైద్యం చేయించుకోండి.

నోరు తెరిస్తే చంద్రబాబు అబద్ధాలు చెబుతున్నారు. రాష్ట్రంలో ఏ ఫ్యాక్టరీలు మూతబడుతున్నా అందుకు చంద్రబాబే కారణం. ఆయనకు హెరిటేజ్ డైయిరీలో లాభం కనిపించాలంటే సొసైటీలను మూతపడేయించాలి, అందుకే పద్ధతిగా చంద్రబాబు ఒంగోలు డెయిరీ మూతపడే పరిస్థితి తీసుకొస్తున్నారు. శ్రీకాకుళం నుంచి చిత్తూరు షుగర్ ఫ్యాక్టరీ వరకు సొసైటీ రంగంలో ఉన్న సంస్థలు మూతపడే పరిస్థితి తీసుకొస్తున్నారు. చంద్రబాబు గురించి ఎంత మాట్లాడినా తక్కువే, గతంలో చంద్రబాబు మోసాలు విన్నారు. రైతులు, అక్కాచెల్లెమ్మలు, విద్యార్థులు, నిరుద్యోగులు ఇలా అందరూ మోసపోయారు. మోసం చేసేవాడు మీకు నాయకుడిగా కావాలా, (వద్దూ అని కేకలు), అబద్ధాలు చెప్పేవాళ్లు కూడా కావాలా, (వద్దు అని మరోసారి కేకలు)పొదుపు సంఘాల అక్కాచెల్లెమ్మలకోసం నవరత్నాల్లో కొన్ని అంశాలు చెబుతున్నాను. అక్కా చెల్లెమ్మలు లక్షాధికారులు కావాలి. నాన్నగారి ఆకాంక్ష ఇదే. కానీ, చంద్రబాబు మాత్రం పొదుపు సంఘాల వ్యవస్థను నాశనం చేశారు. ఈ నాలుగేళ్లలో ఒక్క రూపాయి కూడా బ్యాంకులో మాఫీ కాలేదు. బ్యాంకులు ముక్కు పిండి వడ్డీలు వసూలు చేస్తున్నాయి. అక్కాచెల్లెమ్మలకు ఎంత అప్పు ఉంటుందో అదంతా నాలుగు దఫాలుగా అక్కాచెల్లెమ్మలకు ఇస్తాం. వడ్డీ డబ్బులు బ్యాంకులకు మేమే కడతాం, దాంతో బ్యాంకులు మళ్లీ వడ్డీలేకుండా రుణాలు ఇస్తాయి. దేశంలో 47లక్షల ఇళ్లు కడితే ఒక్క ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే 48లక్షల ఇళ్లు నాన్నగారు కట్టించారు. నాన్నగారి కుమారుడిగా నేను రెండు అడుగులు ముందుకు వేసి ప్రతి పేదవాడికి ఇళ్లు కట్టిస్తాం. వాటిని అక్కాచెల్లెమ్మల పేరుతో రిజిస్ట్రేషన్ చేస్తాం. వారికి డబ్బు అవసరం అయితే, ఇంటి పేపర్లు పెట్టుకొని లోన్ తీసుకోవచ్చు." అని పేర్కొన్నారు.

టెక్నాలజీ ద్వారా అద్భుతాలు



లేదు. ఎందుకంటే రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం 'టీ యాప్ ఫోలియో పేరిట ఓ నూతన యాప్‌ను తాజాగా అందుబాటులోకి తెచ్చింది. మంత్రి కేటీఆర్ బుధవారంనాడు ఆవిష్కరించారు.

టీ యాప్ ఫోలియోను ఇలా వాడుకోవచ్చు...

టీ యాప్ ఫోలియో ఆండ్రాయిడ్ ప్లాట్‌ఫాంపై లభిస్తున్నది. గూగుల్ ప్లే స్టోర్ లో ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు. ఆండ్రాయిడ్ 4.0 ఆపైన వెర్షన్ కలిగిన ఓఎస్ ఉన్న డివైస్‌లలో ఈ యాప్ ఇన్‌స్టాల్ అవుతుంది. దీని సైజ్ కూడా తక్కువే. ఇక ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకున్నాక దాన్ని ఓపెన్ చేసి అందులో ముందుగా రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుంది. మొబైల్ నంబర్, ఈ-మెయిల్ ఐడీ లేదా ఫేస్‌బుక్, జీమెయిల్‌లతో కూడా ఈ యాప్‌లో రిజిస్టర్ చేసుకోవచ్చు. దీంతో యూజర్ ఫోన్‌కు ఓ ఎంపిన్ ఓటీపీ రూపంలో వస్తుంది. దాన్ని యాప్‌లో ఎంటర్ చేసి లాగిన్ అవ్వాల్సి ఉంటుంది. అనంతరం యాప్‌లో లభించే పలు సేవలను యూజర్లు పొందవచ్చు.

ప్రస్తుతం టీ యాప్ ఫోలియోలో ప్రజలకు పలు సేవలు లభిస్తున్నాయి. ఈ యాప్‌లో పౌరులు తమ పోస్ట్‌పెయిడ్, ల్యాండ్‌లైన్, ఇంటర్నెట్, డేటా కార్డ్ కనెక్షన్లకు బిల్లు చెల్లింపులు చేయవచ్చు. డీటీహెచ్, మొబైల్ రీచార్జిలు చేసుకోవచ్చు. అలాగే భూమికి సంబంధించిన పహానీ, ముటేషన్, పట్టాదార్ పాస్‌బుక్, ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్, ఇన్‌కమ్ సర్టిఫికెట్,బర్త్, డెత్ సర్టిఫికెట్లు, నివాస ధృవీకరణపత్రం, ఓబీసీ, ఈబీసీ, ఫ్యామిలీ మెంబర్‌షిప్ ధృవీకరణ పత్రాలను పొందవచ్చు.

టీ యాప్ ఫోలియోలో పౌరులు జీహెచ్ఎంసీ ఆస్తి పన్ను చెల్లింపు చేయవచ్చు. భద్రాచలం, యాదగిరి గుట్ట, వేములవాడ తదితర దేవస్థానాల్లో సేవా టిక్కెట్లు, రూమ్‌లను బుక్ చేసుకోవచ్చు. డ్రైవింగ్ లైసెన్స్, టెస్ట్ స్లాట్ బుకింగ్, టెస్ట్ ఫీజు చెల్లింపు, లైసెన్స్ రెన్యువల్, బ్యాడ్జ్, లెర్నర్స్ లైసెన్స్ వంటి ఆర్‌టీఏ సేవలను పొందవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం, జీహెచ్ఎంసీ, టూరిజం సమాచారం, హైదరాబాద్ మెట్రో సమాచారం, మెట్రో మార్గాలు, చార్జిల వివరాలు, సమీపంలో ఉండే మీ సేవ కేంద్రాలు, వైఫై హాట్ స్పాట్స్, రేషన్ షాపులు, వ్యవసాయ సమాచారాన్ని ఈ యాప్‌లో తెలుసుకోవచ్చు. అలాగే ఆర్‌టీసీ బస్ రూట్లు తెలుసుకోవచ్చు. ఐసీఐసీఐ బ్యాంక్‌కు చెందిన బ్యాంకింగ్ సేవలను పొందవచ్చు.

ఎమర్జెన్సీ నెంబర్లు....

ఈ యాప్‌లో సెట్టింగ్స్‌లో ఎమర్జెన్సీ సమయాల్లో కాంటాక్ట్ చేయాల్సిన ఫోన్ నంబర్లను కూడా ఇచ్చారు. అయితే యాప్‌లో ట్రాఫిక్ చలాన్ సేవకు బదులుగా ఆ సేవకు చెందిన డెస్క్‌టాప్ సైట్ ఓపెన్ అవుతున్నది. ఇలా సైట్ కాకుండా ఈ సేవను కూడా యాప్ రూపంలో అందిస్తే బాగుండునని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇక టీ వాలెట్ సేవ కూడా ఆ యాప్‌కు రీడైరెక్ట్ అవుతోంది. ఇలా కాకుండా టీ వాలెట్ సేవలను కూడా ఇదే యాప్‌లో అందిస్తే మరింత ఉపయోగంగా ఉంటుంది. కాగా త్వరలో మరిన్ని సేవలను ఈ యాప్‌లో పౌరులకు అందుబాటులోకి తేనున్నారు.

ఫోలియోకు ఇంటిగ్రేట్ చేసినట్టు తెలిపారు.

జీహెచ్ఎంసీ, ఎం వాలెట్, టీ వాలెట్, హ్యాక్ ఐ లాంటి యాప్‌ను కూడా టీ-యాప్ ఫోలియోలో ఇంటిగ్రేట్ చేసినట్టు పేర్కొన్నారు. ఇంటింటికీ ఇంటర్నెట్ లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న టీ ఫైబర్తో 15జీబీపీఎస్ స్పీడుతో ఇంటర్నెట్ అందిస్తామని కేటీఆర్ తెలిపారు. ప్రతీ ఇంటికి 15 ఎంబీపీఎస్ స్పీడ్‌తో ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం టీ యాప్ 150 పౌర సేవలు అందుబాటులో ఉన్నాయని.. ఏడాదిలోపు వెయ్యి సర్వీసులను తీసుకువస్తున్నట్టు వివరించారు. టీ యాప్ ఫోలియోను ప్రజలు విస్తృఎతంగా వినియోగించుకుంటారని కేటీఆర్ ఆశించారు.


టీ యాప్ ఫోలియోను ఇన్‌స్టాల్ చేశారా..!

ప్రభుత్వం అందించే పలు రకాల సేవలను పొందాలంటే నేటి తరుణంలో ఎవరైనా సమీపంలో ఉన్న మీ సేవ కేంద్రాలకు వెళ్లాల్సి ఉంటుంది. లేదంటే సంబంధిత శాఖల కార్యాలయాలకు అయినా వెళ్లాలి. కానీ ఇప్పుడా అవసరం

కంచి స్వామి నిర్యాణం

ఆయన బాధ్యతలను స్వీకరించారు. శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి తరువాత ఆయన బాధ్యతలను చేపట్టారు. జయేంద్ర సరస్వతి కంచి పీఠానికి 69వ పీఠాధిపతి. కంచి కామకోటి పీఠాధిపతి జయేంద్ర సరస్వతి బుధవారం పరమపదించారు. జయేంద్ర సరస్వతి నిర్యాణంపై ప్రధాని నరేంద్ర మోడీ సంతాపం ప్రకటించారు. 'జయేంద్ర సరస్వతి గొప్ప ఆలోచనలు, ఉన్నతమైన సేవతో లక్షలాది భక్తుల హృదయాల్లో జీవించారు. అసంఖ్యాక సమాజ సేవా కార్యక్రమాల్లో ఆయన ముందుండేవారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను' అని ట్విటర్ ద్వారా మోడీతన సంతాప సందేశాన్ని పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా జయేంద్ర సరస్వతితో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఫోటోలను మోడీ పంచుకున్నారు. జయేంద్ర సరస్వతి (82) బుధవారం ఉదయం 9 గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు. కొంత కాలంగా ఆయన శ్వాస సంబంధిత వ్యాధితో బాధ పడుతున్నారు. మంగళవారం రాత్రి జయేంద్ర సరస్వతికి ఒక్కసారిగా శ్వాస సమస్యలు తలెత్తడంతో శిష్యులు కంచి మఠానికి చెందిన ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఆయనకు మెరుగైన చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకపోయింది.

కాగా, జయేంద్ర సరస్వతి నిర్యాణం ఆయన భక్తులకు తీరని లోటు అని తెలుగు రాష్ట్రాల గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్ అన్నారు. కంచి స్వామి మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ప్రముఖ ఆధ్యాత్మిక గురువు జయేంద్ర సరస్వతి మృతి విచారకరమని ఆంధ్ర ప్రదేవ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. కంచి పీఠం అభివృద్ధికి, విద్యా వికాసానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. జయేంద్ర సరస్వతి మృతి పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి కెచంద్రశేఖర్ రావు సంతాపాన్ని వ్యక్తం చేశారు. కంచి పీఠం అభివృద్ధికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. జీవితంలో ధార్మికత, ఆధ్యాత్మిక చింతన, అత్యున్నత విలువలను



ఆచరించి, ఇతరులకు ప్రబోధించారని జయేంద్ర సరస్వతిని వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఆయన శివైక్యం చెందడం పట్ల విచారం వ్యక్తం చేశారు. జగద్గురువుగా ఆయన ఖ్యాతి పొందారని చెప్పారు. జయేంద్ర సరస్వతి సేవలు ఎప్పటికీ నిలిచిపోతాయని అన్నారు.

మొదటి పేజీ తరువాయి

కన్నీటి వీడ్కోలు



శ్రీదేవి ఇక లేదన్న వార్తను అభిమానులు జీర్ణించుకోలేకపోతు న్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమైన శ్రీదేవి అంతిమ యాత్ర ఏడు కిలో మీటర్ల మేర కొనసాగిన విషయం తెలిసిందే. శ్రీదేవి భౌతిక కాయానికి ముంబయిలో అంతిమ సంస్కారాలు జరిగాయి. ఆమె అంతి మ యాత్ర ఏడు కిలో మీటర్ల మేర సాగి, విల్లే పార్లేలోని సేవా సమాజ్ శ్మశానవాటికకు చేరుకుంది. మహారాష్ట్ర ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంతిమ సంస్కా రాలు నిర్వహించారు. తారాలోకం, అభిమానులు ఆమెను కడసారి చూడడానికి అక్కడకు చేరుకున్నారు. అందరి అశ్రు నయనాల మధ్య అంత్యక్రియలు జరిగాయి. అంతకు ముందు అధికారులు ఆమె భౌతికకాయంపై జాతీయ జెండా కప్పి నివాళులు అర్పించారు.

ప్రముఖ సినీ నటి శ్రీదేవి అంతిమ యాత్ర కొనసాగుతోంది. శ్రీదేవి పార్థివదేహానికి ఎర్రని, బొట్టు పూలతో అలంకరించారు. శ్రీదేవికి కంజీవరం చీరలంటే ఎంతో ఇష్టమట. అందుకే, ఆమె భౌతికకాయానికి బంగారు, ఎరుపు రంగుల మిశ్రమంతో కూడిన కంజీవరం చీర కప్పారు. కాగా, సెలబ్రేషన్స్ స్పోర్ట్స్ క్లబ్ నుంచి ప్రారంభమైన అంతిమ యాత్ర దాదాపు ఏడు కిలో మీటర్ల మేర కొనసాగునుంది. అంతిమ యాత్ర వాహనంలో బోనీ కపూర్, బోనీ మొదటి భార్య కుమారుడు అర్జున్ కపూర్, మేనల్లుడు మోహిత్ మార్వా తదితరులు ఉన్నారు. కాగా, మహారాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో ఆమె అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా గౌరవ సూచకంగా ఆమె పార్థివదేహానికి త్రివర్ణ పతాకం కప్పారు.

అంతకుముందు ముంబై లోఖండ్‌వాలా ప్రాంతంలోని గ్రీన్ ఏకర్స్‌లో ఉన్న నివాసం నుంచి శ్రీదేవి భౌతికకాయాన్ని సెలబ్రేషన్స్ క్లబ్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో అక్కడకి ఆమె అభిమానులు పోటెత్తారు. తమ అభిమాన కథానాయికను చివరిసారి చూడాలనే తపనతో వేలాది మంది అక్కడకు తరలివచ్చారు. మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఆమె భౌతికకాయాన్ని సందర్శించుకోవడానికి అనుమతిస్తారు. ఆ తరువాత 2 గంటలకు అక్కడి నుంచి ఆమె అంతిమ యాత్ర ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం 3.30 గంటల నుంచి 4.30 గంటల మధ్యలో అంత్యక్రియలను నిర్వహించబోతున్నారు. మరో వైపు శ్రీదేవిని కడసారి చూసేందుకు బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్, శాండల్‌వుడ్, మాలీవుడ్ నుంచి సినీ ప్రముఖులు తరలివచ్చారు. ఈ నేపథ్యంలో సెలబ్రేషన్స్ క్లబ్ వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

శ్రీదేవికి తెలుపు అంటే చాలా ఇష్టమన్న విషయం తెలిసిందే. అందుకే, ఆమె అంతిమ యాత్రకు సంబంధించి అంతా తెలుపు రంగులో ఉండేలా చూశారు. అంతిమ యాత్రకు ఉపయోగించే వాహనం మొత్తం పలు రకాల తెల్లపూలతో అలంకరించారు. అందులో పెట్టిన శ్రీదేవి చిత్రపటం చుట్టూ కూడా తెల్లపూల దండలను ఉంచారు. ప్రస్తుతం శ్రీదేవి అంతిమ యాత్ర ముంబయిలోని విల్లే పార్లే శ్మశానవాటిక దిశగా కొనసాగుతోంది. సాయంత్రం 4 గంటలకు ప్రభుత్వ లాంఛనాలతో శ్రీదేవి అంతిమ సంస్కారాలు జరుగుతాయి. అతిలోక సుందరి ఇక లేదన్న విషాదాన్ని భారతీయ సినీ పరిశ్రమ, ఆమె అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు.

బిజెపితో దోస్తీ కట్?



స్థాయిల్లో పార్టీ నాయకులను త్వరలోనే నియమిస్తామని అన్నారు. పార్టీని విలీనం చేస్తామని మాట్లాడే అధికారం, స్వేచ్ఛ ఎవరికీ లేవన్నారు. టీడీపీ చిరస్థాయిగా ఉంటుందని స్పష్టంచేశారు. పార్టీకి సంబంధించిన ఏవిషయమైనా అందరితోనూ చర్చిస్తానన్నారు. పార్టీని నమ్ముకున్న కార్యకర్తల బాధ్యత నాపై ఉంది 35 సంవత్సరాలుగా నమ్ముకున్న కార్యకర్తల్ని కాపా డే బాధ్యత నాపై ఉంది. అదేసమయంలో తెలు గువారి కోసం పెట్టిన పార్టీని రెండు ప్రాంతాల్లో కాపాడు కోవాలి. అందుకే నేను ఎక్కడా రాజీపడలేదు. అయితే పని ఒత్తిడి వల్ల నేను ఎక్కువగా రాలేక పోతున్నా. భవిష్యత్తులో తగిన సమయంలో తగిన నిర్ణయాలు తీసుకుంటానని చాలా మీటింగుల్లో చెప్పా. తెలంగాణలో ఉన్న పార్టీ నేతలు, కార్యకర్తలు నాకెప్పుడు గుర్తుం టారు. ఎన్నో త్యాగాలు చేశారు. ఎన్నో విధా లుగా పోరాటాలు చేశారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా, తెలంగాణలో తీవ్రవాద సమస్యతో కుటుంబ సభ్యులు చనిపోయినా పార్టీని వదిలిపెట్టలేదు. రాజకీయ కక్షలో చాలావరకూ పార్టీ కార్యకర్తల్ని, నాయకుల్ని వేధింపులకు గురిచేసినా, మా ఆస్తులు పోయినా పర్వాలేదని, కార్యకర్తలందరూ తెలుగుదేశం పార్టీ జెండా మోశారు. కొంతమందినాయకులు పోయారు. కానీ కార్యకర్తలు పార్టీని నమ్ముకోని ఉన్నారు. పార్టీని విలీనం గురించి మాట్లాడే హక్కు ఎవరికి లేదని మోత్కుపల్లి చేసిన వ్యాఖ్యలపై చంద్రబాబునాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంత మంది తమ రాజకీయ భవిష్యత్తు గురించి తల్లిలాంటి పార్టీని వదిలిపెట్టారన్నారు. నేతలు వెళ్లినా కార్యకర్తలు ఎవరు కూడా వెళ్లలేదని, పార్టీ నేతలను తయారు చేయడం పార్టీకి కొత్తేమికాదన్నారు. యువరక్తంతో పార్టీ నేతలను తయారు చేస్తామన్నారు.

ప్రజల్లో ఉండండీ...

అందుకని నేను ఒకటే చెబుతున్నా. నాయకులు, కార్యకర్తలు నిరంతరం ప్రజల్లో ఉంటే తెలుగుదేశం పార్టీని తప్పకుండా ఆదరిస్తారు. మళ్లీ పాత రోజులు వస్తాయి. అప్పుడే పార్టీకి భవిష్యత్తు ఉంటుందని గతంలోనే టీటీడీపీ అధ్యక్షుడు రమణకి చెప్పాను. రాజకీయాలు మారుతూ ఉంటాయి. ఆ విషయం గుర్తు పెట్టుకోవాలి. అని అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ తెలంగాణ పార్టీ అధ్యక్షుడు ఎల్.రమణ, పార్టీ సీనియర్‌నేతలు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, ఇ పెద్దిరెడ్డి, జి.మోహన్‌రావు, హైదరాబాద్‌జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ, రావుల చంద్రశేఖర్‌రెడ్డి సీనియర్ నేతలు అరవింద్‌కుమార్‌గౌడ్, నామా నాగేశ్వర్‌రావు, గరికపాటి రామ్మోహన్‌రావు, యాదవ్, బీఎన్ రెడ్డితో పాటు టీడీపీ అనుబంధ సంస్థల నాయకులు, పార్టీ జిల్లా నేతలు హాజరయ్యారు.

మాకు జూనియర్ ఎన్టీఆర్ కావాలి....

తెలంగాణ టీడీపీ బాధ్యతలు జూనియర్ ఎన్టీఆర్‌కి అప్పగించాలని ఏపీ సీఎం చంద్రబాబు ఎదుటే ఆ పార్టీ కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో తెలంగాణ టీడీపీ నాయకులు, కార్యకర్తలతో చంద్రబాబు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తల ప్లకార్డుల ప్రదర్శన, నినాదాలతో సమావేశం దద్దరిల్లింది. టీఆర్ఎస్‌లో టీడీపీని విలీనం చేస్తే ఆత్మహత్య చేసుకుంటామని కార్యకర్తలు నినాదాలు చేశారు. తెలంగాణలో బీజేపీతో పాటు టీఆర్ఎస్‌తో కూడా పొత్తు వద్దని చంద్రబాబును కోరారు. దీంతో నినాదాలు చేస్తున్న కార్యకర్తలను సముదాయిస్తూ చంద్రబాబు తన ప్రసంగాన్ని కొనసాగించారు. తెలుగుదేశం పార్టీ తెలంగాణలో ఎల్లకాలం ఉంటుందని చెప్పారు. పార్టీని విలీనం చేసే హక్కు ఎవరికీ లేదని వెల్లడించారు. కార్యకర్తల అభిప్రాయం మేరకే పొత్తులు ఉంటాయని చంద్రబాబు స్పష్టం చేశారు.



బీజేపీ, మోడీపై కేసీఆర్‌వి చవకబారు విమర్శలు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మణ్


హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రధాని నరేంద్రమోదీపై తెలంగాణ సీఎం కేసీఆర్ వ్యాఖ్యలు దారుణమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. ఆయన మాట్లాడుతున్న తీరు ఇప్పుడు పరాకాష్టకు చేరిందని విమర్శించారు. సోయి కోల్పోయిన ఇలాంటి ముఖ్యమంత్రి గురించి చెప్పడమే ప్రజలు నామూషీగా భావిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. శ్యామ్ ప్రసాద ముఖర్జీ గురించి ఇంత దారుణంగా మాట్లాడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం పదవి కోసం మాట తప్పిన కేసీఆర్‌కు త్యాగమూర్తుల గురించి తప్పుగా మాట్లాడే హక్కు లేదని అన్నారు. బీజేపీ, మోడీ గురించి కేసిఆర్ చేస్తున్న చవక బారు విమర్శలు కేవలం తమ తప్పులు ప్రజలకు తెలియకుండా ఉండటానికి చేస్తున్నారని అన్నారు. కేంద్రం ఏమిచ్చిందో చెప్పడానికి బహిరంగ చర్చకు తాము సిద్ధమని, 4 సంవత్సరాలు నిద్రమత్తులో వుండి ఇపుడు మాటల గారడి చేస్తున్నారని కేసీఆర్‌పై నిప్పులు చెరిగారు. నిరుద్యోగులు, విద్యార్థులు ప్రభుత్వం మీద ఉద్యమించడానికి సిద్ధం అవుతున్నారని లక్ష్మణ్ అన్నారు. కేంద్ర నిధులను పక్క దారి పాటించి అవినీతికి పాల్పడుతున్నారని, కేసీఆర్ వెంటనే ప్రధాని మోదీకి క్షమాపణ చేప్పాలని అన్నారు. లేదంటే కేసీఆర్ ఎక్కడికి వెళ్లినా బీజేపీ శ్రేణులు నిరసన తెలుపుతారని హెచ్చరించారు.

రైతులకు అన్యాయం చేసి ఇపుడు ఎన్నికల కోసం రూ. 4 వేల రూపాయలు అని తాయిలం వేస్తున్నారని, ఖమ్మం రైతులకు బేడీలు వేసిన ప్రభుత్వం రైతుకు న్యాయం చేస్తామనడం.. బీజేపీ దాటిని తట్టుకోలేక ఓటమి భయంతో ఇలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మజ్లిస్ మెప్పు కోసం ఎంత దారుణంగా దిగజరుతున్నారని ఆరోపించారు. కేంద్ర పథకాలను అమలు చేయలేని దుస్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని, కాంగెస్ పాపంలో వారికి భాగం ఉందని అన్నారు.

తాటికి గ్రూపులే గుదిబండా?

- నిత్యం ప్రజల్లోనే కాని ఎక్కడో లోపం
- రోడ్లు వంతెనలు ఓట్లు కురిపిస్తాయా?
- పామాయిల్ ఫ్యాక్టరీ ఫలితం ఇస్తుందా?
- పార్టీ మార్పును ప్రజలు మరిచిపోయారా?
- వివాదాల్లో ఇరుక్కోవడంపై చర్చ
- తరుచూ మంత్రిపై అలగడం

ఖమ్మం, సూర్యబ్యూరో : అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యుడు తాటి వెంకటేశ్వర్లు తిరిగి నియోజకవర్గంపై పట్టునిలుపుకుంటాడా? లేక పార్టీలోని గ్రూపులో గుదిబండ కానున్నాయా? నిత్యం ప్రజల్లోనే ఉంటున్నప్పటికి ఎక్కడో లోపం ఉంది. ప్రజలకు తానున్నాని భరోసా ఇస్తున్న తాటిపై నియోజకవర్గ ప్రజల్లో మిశ్రమ స్పందన ఉంది. ఇంకా ఎవరున్నారు తాటినే గెలుస్తాడు అని కొందరు అంటుండగా లేదు కాంగ్రెస్ నుంచి వచ్చే అభ్యర్థిని బట్టి ఉంటుందని మరికొందరు అంటున్నారు. మంత్రి తుమ్మల సహకరిస్తే తప్ప గెలుపు సాధ్యం కాదనే అభిప్రాయాలు ఉన్నాయి. టిఆర్‌యస్‌లోమంత్రికి ఎంపికి మధ్య పొసగటంలేదనేది బహిరంగరహస్యమే. ఇద్దరి మధ్య కరవమంటే కప్పకు విడవమంటే పాముకు కోపంలా ఉంది తాటి పరిస్థితి. అయితే నియోజకవర్గ అభివృద్ధి కోసం తనదైనశైలిలో పావులు కదుపుతుంటాడు. నియోజకవర్గంపై తనదైన ముద్ర వేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాడనే సానుభూతి కూడా ఉంది. తెలంగాణ రాష్ట్ర ఎర్పడటం, టిఆర్‌యస్ అధికారంలోకి రావటంతో రాష్ట్రంలో రాజకీయముఖచిత్రమే మారిపోయింది. దీంతో వివిధ పార్టీల నుంచి అధికార టిఆర్‌యస్‌లోకి వలసలు వచ్చారు. గతంలో ప్రత్యర్థులుగా ఉన్న వారే ఇప్పుడు ఒకే పార్టీలో ఉన్నారు. వైకాపా నుంచి ఎంపి, ఎమ్మెల్యేలతో వచ్చిన వారితో పాటు, మంత్రి తుమ్మల టిఆర్‌యస్‌లో చేరిన సందర్భంగా భారీగా ఈ నియోజకవర్గం నుంచి టిఆర్‌యస్‌లో చేరారు. దీంతో వివిధ పార్టీల నుంచి వచ్చిన వారి మధ్య సయోధ్య కొంత ఇబ్బందిగా ఉన్నది నిజమేననే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే తాను అనుకున్నది సాధించటంలో తాటి దిట్ట. అవసరమైతే బతిమాల తాడు, లేదంటే ఫైర్ అవుతాడు కాని కార్య సాధకుడు అనే పేరుంది. పేద లకు సహాయం చేసేందుకు వెనకడడనే విశ్వసం కూడా చూరగొన్నాడు. కమ్యూ నిస్టు బ్యాక్ గ్రౌండ్ నుంచి వచ్చిన తాటి తనదైనశైలిలో ప్రజల్లో కలిసి పోతుంటాడు. ప్రజలకు అందుబాటులో ఉంటాడనే పేరుంది. మంత్రిపై అప్పుడప్పుడు అలుగు తుంటాడు. తిరిగి మంత్రే తనకు గురువు అని చెబుతుంటాడు.



గత ఎన్నికల్లో వైయస్‌ఆర్ కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచిన తాటి తెలంగాణలో ఆపార్టీ ప్రభావం పెద్దగా లేకపోవటంతో అధికార టిఆర్‌యస్ పార్టీలో చేరారు. నియోజక వర్గ అభివృద్ధి కోసమే తాను పార్టీ మారా నని అందురు చెప్పిన డైలాగ్‌నే ఆయన చెప్పారు. ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్‌లోని పశ్చిమగోదావరి జిల్లా వేలేరుపాడు మండలంలోని కన్నాయి గూడెం ఆయన స్వగ్రామం. సిపిఐలో ఉండగా తాటి కూర్ గొమ్ము సర్పంచ్‌గా పనిచేశారు. టిడిపి ఆవిర్భావం నుంచి ఆపార్టీలో కొనసాగుతున్నారు. 1994 లో తెలుగుదేశం నుంచి బూర్గంపాడు ఎమ్మెల్యేగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభకు ఎన్నికయ్యారు. అప్పటినుంచి బూర్గంపాడు మండలం సారపాకలో నివాసం ఏర్పాటు చేసుకుని అక్కడే ఉంటున్నారు. వేలేరుపాడు టిడిపి మండల అధక్షడు గా చాలాకాలం పనిచేసిన అనంతరం తుమ్మల చొరవతోనే ఎమ్మెల్యగా పోటి చేశారు. నాటి నుంచి ఆయన ప్రస్థానం తిరుగులేకుండా పోయింది. ఎన్నికల్లో ఓడిపోయినప్పటికి తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న తాటి తిరిగి వైకాపాలో చేరి 2014లో ఆశ్వారావుపేట నుంచి పోటిచేసి తెలుగుదేశంకు చెందిన మెచ్చానాగేశ్వరరావును ఓడించి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనువ్యమైన మార్పులు జరిగితే తప్ప నియోజకవర్గంలో గట్టి పట్టుసంపాదించా డనే పేరుంది. అయితే ప్రభుత్వ వ్యతిరేకతతో పాటు ప్రభుత్వ పథకాల్లో అవినీతి, మిషన్‌కాకతీయ, భగీరథ లాంటి పనులపై ప్రజల్లో చర్చ జరుగుతుంది. తరుచూ వివాదాల్లో చిక్కుకోవటం మైనస్‌గా ఉంది. దత్తత గ్రామాలను అభివృద్ధి పరచటంలో శ్రద్ధ చూపటంలేదనే ఆపవాదు ఉంది. అసైన్డు భూముల్లో తలదూర్చటం చేస్తుంటారనే విమర్శలు ఉన్నాయి. గిరిజనేతరలో తరుచు విబేదాలు, లంబాడా గిరిజనులకు వ్యతిరేకంగా మాట్లాడటం లాంటి అంశాలు ఆయనకు ప్రతికూలంగా మారే అవకాశం ఉంది. దమ్మపేట జడ్పీటిసిపై నోరు పారేసుకోవటం, అందరిముందే అవమానించాడనే విమర్శలు ఎదుర్కొవటం ఫలితంగా అధికారిక కార్యక్రమాలకు సైతం దూరంగా ఉండటం లాంటి ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా నియోజకవర్గంలో రోడ్లు వంతెనలు నిర్మించారనే పేరుంది. మంత్రి స్వంత గ్రామం ఇదే నియోజక వర్గంలో ఉండటంతో కొంత శ్రద్ధతో రోడ్లు వేయించారనే అభిప్రాయాలు ఉన్నాయి. దమ్మపేటలో ఫాంఅయిల్ ఫ్యాక్లరీ పూర్తిచేసిన ఘనత కూడా తనఖాతంలో వేసుకున్నాడు. అంతే కాకుండా మంత్రి చొరవతో ఆశ్వారావుపేటలో మరో ఫాం అయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి ప్రతిపాదనలు ఉన్నాయి. అంకంపాలెంలో డిగ్రీ, జూనియర్ కళాశాలలు, ఆశ్వారావుపేటలో జూనియర్ కళాశాల, గండుగులపల్లిలో ఎకలవ్య పాఠశాలలు నిర్మించారు. గతంలో ఈ నియోజక వర్గంలో ఉన్న కుక్కునూరు, వేలేరుపాడు మండలాలు ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లాలోకి వెళ్లాయి. దీంతో ఈసారి ఎన్నికల్లో పొలవరం నియోజక వర్గంలో కలిశాయి. ప్రస్తుతం ఆశ్వారావుపేట, దమ్మపేట, ముల్కలపల్లి, చంద్రు గొండ, కొత్తగా ఎర్పడిన అన్నపరెడ్డి మండలాలు ఈ నియోజకవర్గంలో ఉన్నా యి. దీంతో నియోజకవర్గంలో తాటి విస్తృతంగా పర్యటిస్తున్నారు. అయితే నియోజక వర్గంలో ఉండటంలేదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఎస్టీ రిజర్వుడ్ నియోజకవర్గం అయినందున తాటికి ప్రత్యర్థిగా కాంగ్రెస్ నుంచి సరైన అభ్యర్థి ఉంటే తప్ప ఆయనకు ఇబ్బంది లేదనే అభిప్రా యాలు ఉన్నాయి. గతంలో టిడిపి నుంచి పోటిచేసి స్వల్ప తేడాతో ఓడిపోయిన మెచ్చా నాగేశ్వంరావు కాంగ్రెస్‌లోకి వెళ్లతాడనే ప్రచారం జరుగుతుంది. అయితే తెలుగుదేశం నుంచి నామా నాగేశ్వరరావు లాంటి వారు చేరితో తప్ప మెచ్చా కాంగ్రెస్‌లో చేరక పోవచ్చుననే అభిప్రాయాలు కూడా ఉన్నాయి. ప్రస్తుతానికి తాటికి పెద్దగా మైనస్ పాయింట్లు లేకున్నా ప్రభుత్వ వ్యతిరేకత, నియోజక వర్గంలో ఉన్న గ్రూపులు, పెద్ద తలకాయల సహకారంపై ఆధారపడి ఆయన తిరిగి జెండా ఎగురవేస్తాడా లేదా అని చెప్పలేని పరిస్థితి. ఎన్నికల నాటికి ఎటు వంటి మార్పులు చోటుచేసుకుంటాయో చెప్పలేని పరిస్థితి ఉందని రాజకీయ పరిశీలకులు సైతం వాఖ్యానిస్తున్నారు. ఆంధ్ర సరిహద్దుల్లో ఉండటంతో అక్కడ రాజకీయాల ప్రభావం ఏమైనా ఉంటుందా? తాటి తన సైన్యాన్ని ఏ విధంగా కధన రంగంలోకి దింపుతాడో చూడాల్సిందే మరి?

రెండు తలల పాముకు ఎలాంటి శక్తులూ ఉండవు

ఆన్‌లైన్‌లో అమ్మకానికి పెట్టిన ఇద్దరు వ్యక్తుల అరెస్టు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ఆన్ లైన్‌లో అమ్మకానికి పెట్టిన రెండు తలల పామును, ఇద్దరు వ్యక్తులను అటవీ శాఖ అధికారులు చాకచక్యంగా పట్టుకున్నారు. వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ సొసైటీ సభ్యులు ఇచ్చిన సమాచా రంతో శంషాబాద్ సమీపంలో దాడి చేసిన అటవీ అధికారులకు ఈ ముఠా చిక్కింది. గత నెల న్నర రోజుల వ్యవధిలో రెండు తలల పాము పేరుతో అమ్మకానికి పెట్టిన ఐదింటిని అటవీ శాఖ స్వాధీనం చేసుకుని రక్షిత అటవీ ప్రాంతంలో విడిచిపెట్టింది. రెండు తలల పాముగా పిలిచే రెడ్ సాండ్ బోకు ఎలాంటి అతీం ద్రీయ శక్తులు ఉండవని, దాని పేరుతో జరుగుతున్న ప్రచారాన్ని నమ్మి మోస పోవద్దని అటవీ శాఖ ఉన్నతాధికారులు ఇదివరకే ప్రకటించారు. వాస్తవానికి ఆ పాముకు రెండు తలలు ఉండవని, దాని తల, తోక కూడా ఒకే రకంగా ఉండటంతో రెండు తలల పాముగా ప్రాచుర్యంలోకి వచ్చిందని అటవీ శాఖ అదనపు సంరక్షణ అధికారి మునీంద్ర స్పష్టం చేశారు. తమ వద్ద రెండు తలల పాము ఉందని, అమ్ముతామంటూ వికారాబాద్ జిల్లా తాండూరు మండలం శాంతి నగర్ కు చెందిన ఉదయ్ కుమార్, రమేష్ లు ఆన్ లైన్ ఓ పోస్టు పెట్టారు. దీనిని చూసిన వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ అనే స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. నమ్మకం కుదిరాక నింది తులు వీరిని శంశాబాద్‌లో ఓ హోటల్‌కు రమ్మని సమాచారం ఇచ్చారు. అక్కడే దాడి చేసిన అధికారులు ఇద్దరు నిందితులతోపాటు, ఒక ఐరన్ బాక్స్ లో ఉంచిన పామును కూడా స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ఇద్దరినీ స్థానిక పోలీసులకు అప్పగించారు. మహబూబ్ నగర్ జిల్లా బండగొండ గ్రామం నుంచి తాము ఈ పామును తీసుకువచ్చినట్లు నిందితులు చెబుతున్నారు. వాస్తవానికి ఈ రకమైన పాములకు ఎలాంటి అతీంద్రియ శక్తులు ఉండవని, ఆ ప్రచారాన్ని ఎట్టి పరిస్థితుల్లో నమ్మకుండా, పోలీసులకు, లేదంటే అటవీ అధికారులకు సమాచారం ఇవ్వాలని వన్యప్రాణి ప్రత్యేకాధికారి ఎ. శంకరన్ తెలిపారు.

ఏపీకి మరో 5 నీట్ పరీక్ష కేంద్రాలు



తెలంగాణకు రెండు మంజూరు

న్యూఢిల్లీ, సూర్య ప్రతినిధి : ఈ ఏడాది నీట్‌ప్రవేశ పరీక్ష కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు 7 కొత్త కేంద్రాలను కేటాయించినట్లు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ప్రకాశ్ జావ్ డేకర్ మంగళవారం ట్విట్టర్‌లో వెల్లడించారు. ఏపీకి కాకినాడ, కర్నూలు, నెల్లూరు, రాజమండ్రి, విజయనగరం, తెలంగాణకు ఖమ్మం, రంగారెడ్డి కేంద్రాలను కొత్తగా మంజూరు చేసినట్లు వెల్లడిం చారు. 2018 నీట్ ఈ కొత్త కేంద్రాల్లోనూ నిర్వహించనున్నట్లు తెలిపారు.

వేదాద్రి దేవస్థానంలో వేలం పాటలు వాయిదా



విజయవాడ, సూర్య బ్యూరో : వేదాద్రి శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం నందు తులసి - పూలు, షామి యానా - టెంట్, హోటల్, తల నీలాలకు బహిరంగ వేలం పాటలు జరుపగ తులసి-పూలు అమ్ముకొను లైసెన్స్‌కు, షామి యానా-టెంట్ కు తక్కువ పాట రావడం వలన పాట వాయిదావేశారు. హోటల్, తలనీలాలకు ఎవరు ధరావతు కట్టుటకు ముందుకు రాకపోవడంతో పాటలు వాయిదావేశారు. ఈ బహిరంగ వేలం పాటల జగ్గయ్యపేట్ గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి కొల్ల వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో జరిగింది.

తెలంగాణలో ఓట్ల దోపిడీ జరుగుతోంది : గద్దర్



జగిత్యాల, మేజర్‌న్యూస్ : తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి ఏమీలేదని, కేవలం ఓట్ల దోపిడీ మాత్రమే జరుగుతోందని ప్రజా యుద్ధ నౌక గద్దర్ అన్నారు. బుధవారం జిల్లాలోని కొడిమ్యాల మండలం నాచుపల్లిలో ఆయన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ... ఇప్పుడు తెలంగాణలో కేవలం ఓట్ల దోపిడీ మాత్రమే జరుగుతోందన్నారు. దళితు లకు మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల హామీలను ఎందుకు అమలుచేయడం లేదో పాలకులు చెప్పాలన్నారు. అమరుల స్వప్నం నిజమయ్యే రోజులు రావాలని గద్దర్ ఆకాంక్షించారు.

సర్వమతాల సారాంశం ఒక్కటే


- పిల్లలు సంతోషంగా ఉంటే దేవుడు సంతోషిస్తాడు
- బాలల స్నేహపూర్వక తెలంగాణ కోసం బాలలందరూ సహకరించాలి
- నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాస్ సత్యార్థి



కరీంనగర్-సూర్యప్రతినిధి : సర్వమతాల సారంశం ఒక్కటే పిల్లలు ఎప్పుడు సంతోషంగా ఉంటే దేవుడు కూడా సంతోషిస్తాడని నోబెల్‌శాంతి బహుమతి అవార్డు గ్రహిత కైలాస్ సత్యార్థి అన్నారు. బుధవారం అంబేడ్కర్ స్టేడియంలో జరిగిన బాల మిత్ర సదస్సుకు మొదట జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎప్పుడైన, ఎక్కడైన బాలలు పనిచేస్తే దానిని వ్యతిరేకించాలని అన్నారు. 18 సంవత్సరములు దాటిన తరువాతనే వివాహం చేసుకోవాలని అన్నారు. బాలల స్వేహ పూర్వక తెలంగాణ కోసం బాలలందరు సహకరించాలని అన్నారు. దేశంలోనే మొట్టమొదటగా బాలల స్నేహ పూర్వక తెలంగాణ రాష్ట్రం కాబోతుందని ఇట్టి విషయాన్ని సామాజిక మాధ్యమాలలో కూడా విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. బాల్యవివాహాలకు అడ్డుకట్ట వేసే విధంగా తెలంగాణ రాష్ట్రం కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ వంటి పథకాల దోహదపడుతున్నాయన్నారు. బాలకార్మిక వ్యవస్థ ఉండకూడదని, అలాగే ప్రతి గ్రామంలో పిల్లలందరు స్కూళ్లకు వెళ్లగలగాలని అన్నారు. భారతదేశంలో గల చాలా గ్రామాలలో పాఠశాలలో మరుగుదొడ్డు, ఆట స్థలలు, టీచర్లు లేక పోవడం గమనించానని అన్నారు. బాలలపై జరుగుతున్న హత్యచారాలను నిర్మూలించాలని అన్నారు. ప్రపంచ చరిత్రలో చైల్డ్ ఫ్రెండ్లి తెలంగాణగా నిలిచిపోతుందని అన్నారు. ప్రభుత్వాలు విద్య, వైద్యం, ఆహారం కోసం నిధులు ఖర్చు చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రాన్ని చైల్డ్ ఫ్రెండ్లి స్టేట్‌గా ప్రకటించిన ఈ రోజును ఆయన చారిత్రాత్మకమైనదిగా అభివర్ణించారు. క్లారిటి, కన్విక్షన్,కరేజ్, కంపల్షన్ వంటి నాలుగు సిల సూత్రంతో ముందకు వెళ్లితే విద్యార్థిని, విద్యార్థులు సక్సెస్ సాధిస్తారంటు వివరాణత్మకంఅ తన శైలిలో విద్యార్థులకు తెలియచేశారు. రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఈటెల రాజేంధర్ మాట్లాడుతు మంచిని, చెడును అలకించే సత్తా విద్యార్థులకు మాత్రమే ఉన్నదని అన్నారు. దేశంలో పిల్లలను ప్రేమించిన వ్యక్తి కైలాస సత్యార్థి ఒక్కరైతే, మరొకరు దివంగత మాజి రాష్ట్ర పతి అబ్దుల్ కలం అని అన్నారు. ఆయన జీవించినంత కాలం ఈ దేశం బాగుపడాలంటే ఆ శక్తి పిల్లల చేతిలో ఉందని చెప్పిన వ్యక్తి మంత్రి అన్నారు. సెల్‌ఫోన్లు కోంత మందికి మిత్రు లు లాగా పని చేసే కొంత మందికి శత్రవులా పని చేస్తుందని అన్నారు. భారత దేశ సంస్కృతి ప్రపంచంలోనే గొప్పదని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని పేదల కోసం 5వందల రెసిడె న్షిల్ స్కూళ్లలో నాణ్యమైన విద్య నందిస్తున్నామని మంత్రి అన్నారు. ఒక విద్యార్థికి సంవత్సరానికి ఒక లక్ష 25వేలు ఖర్చు పెట్టిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమన్నారు. విద్యార్థులను సంస్కారవంతులుగా, విద్యావేత్తలుగా తీర్చిదిద్దుటానికి రాష్ట్రం ముందుటుందన్నారు. కరీంనగర్ పార్లమెటు సభ్యులు బోయినిపల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతు చిన్నపిల్లల కోసం తన జీవితాన్ని ధార పోసిన వ్యక్తి భారతదేశ ముద్దుబిడ్డ కైలాస్ సత్యార్థి అని అన్నారు. ఎంపి తన చిన్నతనంలో సాంఘిక శాస్త్రంతో ఇండియా ఇజ్ పూర్ కంట్రి అని చెప్పేవారని, ప్రస్తుతం కాలంలో ఇండియా ఇస్ ఈ డెవలప్‌మెంట్ కంట్రి అని చెపుతున్నారన్నారు. దేశ వ్యాప్తంగా బాలల హక్కుల కోసం చిన్న పిల్లల రక్షణ కోసం, చిన్న పిల్లల అభివృద్ధికి కోసం కైలాస్ సత్యార్థి ఉద్యమాన్ని నడిపారని అన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తుల ఉమ మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంలటే బాల కార్మికు లను నిర్మూలించాలని అన్నారు. అందరికి విద్య అవసరమని పోరాడిన వ్యక్తి కైలాస్ సత్యార్థి అన్నారు. మంచిని నేర్చుకొండి, చెడుకు దూరంగా ఉండ డని ఆమె విద్యార్థులకు తెలిపారు. నగర మేయర్ సర్దార్ రవిందర్‌సింగ్ మాట్లా డుతూ తల్లితండ్రులు లేని పిల్లలకు రిజర్వేషన్ కల్పిచాలని పార్లమెంటులో బిల్లు పెట్టాలని ఆలోచించిన భారతదేశంలోనే ఏకైక వ్యక్తి మన కరీంనగర్ పార్లమెంటు సభ్యులు వినోద్‌కుమార్ అన్నారు. ఎంఎల్‌సి నారదాసు లక్ష్మణ్ రావు మాట్లాడుతు భారతదేశం గర్వించదగ్గ ముద్దుబిడ్డ కైలాస్ సత్యార్థి అన్నారు. బాలల హక్కుల కోసం, భాలల స్వేచ్ఛ కోసం కృషి చేశారన్నారు. పిల్లలు అంటే ఎదుగుతున్న సమాజమని అన్నారు. ప్రభుతవం కేజిటు పిజి ఉచిత విద్య ప్రవేశపెట్టిందన్నారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. బాల మిత్ర సదస్సు సంద ర్భంగా వివిధ పాఠశాలలో వ్యాసరచన, క్విజ్, డ్యాన్స్, పోటిలను నిర్వహించి గెలుపోందిన వారికి ముఖ్య అతిథి చేతులు మీదుగా బహుమతి ప్రధానం చేశారు. బాలమితర సదస్సులో జిల్లా గ్రంథాలయ చైర్మేన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, మహిళా శిశు సంక్షేమ కమిషనర్ జగదీశ్వర్‌రావు, అసిస్టెంటు కలెక్టర్ ప్రావీణ్య, నగర కమిషనర్ శశాంక, ఆర్‌డివో బి. రాజాగౌడ్, జిల్లా సంక్షేమాధికారి శారద, జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరరావు, జిల్లా బాలల పర్యవేక్షాణాధికారిణి సర్వీస్, జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గోన్నారు.



వైభవంగా మలయప్పస్వామివారి తెప్పోత్సవం



తిరుమల, సూర్య ప్రతినిధి : తిరుమల శ్రీవారి వార్షిక తెప్పోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు బుధవారం బ్రహ్మాండ నాయకుడైన శ్రీ మలయప్ప స్వామివారు శ్రీదేవి, భూదేవి సమేత భక్తులకు కనువిందు చేయనున్నారు. ముందుగా స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను శ్రీవారి నాలుగు మాడ వీధుల్లో ఊరేగించి శ్రీవారి పుష్కరిణి వద్దకు తీసుకువస్తారు. రాత్రి 7 గంటలకు విద్యుద్దీపాలతో సర్వాంగసుందరంగా అలంకరించిన తెప్పపై శ్రీభూ సమేతంగా శ్రీమలయప్పస్వామివారు ఆశీనులై పుష్కరిణిలో ఐదుమార్లు విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఉన్నతాధికారులు పాల్గొంటారు.

నేడు పౌర్ణమి గరుడసేవ రద్దు

ప్రతినెలా పౌర్ణమినాడు నిర్వహించే శ్రీవారి గరుడసేవను మార్చి 1వ తేదీన టిటిడి రద్దు చేసింది. ఫిబ్రవరి 25వ తేదీ నుండి శ్రీవారి తెప్పోత్సవాలు జరుగుతున్న విషయం విదితమే. ఈ కారణంగా గురువారం పౌర్ణమి గరుడసేవను రద్దు చేశారు.


2న డయల్ యువర్ ఈవో

ప్రతినెలా మొదటి శుక్రవారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో ఉదయం 8.30 గంల నుండి ఉదయం 9.30 గంటల నడుమ నిర్వహించే డయల్ యువర్ ఈవో కార్యక్రమం మార్చి 2వ తేదీన జరుగనుంది. ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టిటిడి కార్యనిర్వహణాధికారి అనిల్‌కుమార్ సింఘాల్‌కు ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలపవచ్చు. భక్తులు 0877-2263261 నెంబరులో సంప్రదించాలి.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుంటే

రాజకీయాల నుంచి తప్పుకుంటా

- రాబోయేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే
- 4 ఏళ్లలో తెలంగాణను భ్రష్టు పట్టించారు
- ఎకరానికి రూ॥ 4 వేలు ఎన్నికల జిమ్మిక్కు
- రైతు సమితులు కావవి టిఆర్ఎస్ కమిటీలు
- 9.6శాతం కమిషన్‌తో సాగునీటి ప్రాజెక్టులు నిర్మిస్తున్నారు
- కేసీఆర్‌పై నిప్పులు చెరిగిన టీపీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- సంగారెడ్డిలో విలేకరుల సమావేశంలో వెల్లడి



సంగారెడ్డి, మేజర్‌న్యూస్ ప్రతినిధి ః రాబోవు 2019 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకపోతే తాను రాజకీయాల నుండి పూర్తిగా తప్పుకుంటానని టీపీసీసీ చీఫ్ కెప్టెన్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజా జన చైతన్య బస్సు యాత్ర సందర్భంగా సంగారెడ్డికి వచ్చిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బుధవారం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో టీఆర్ఎస్ ప్రభుత్వంపై సవాల్ విసిరారు. ఎన్నికల్లో 106 సీట్లు రాకుంటే కేసీఆర్ రాజకీయాల నుండి తప్పుకుంటారా అని సవాల్ విసిరారు. ప్రజలు టీఆర్ఎస్ సర్కార్‌ను గద్దెదింపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయక అప్పుల పాలయ్యారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రూ॥ 2 లక్షల వరకు రుణమాఫీని ఏకకాలంలో చేస్తామన్నారు. గత నాలుగేళ్ళలో తెలంగాణను పాలించిన కేసీఆర్ కుటుంబం తెలంగాణను భ్రష్టు పట్టించారని విమర్శించారు. బంగారు తెలంగాణ చేస్తామని అది చేయకుండా బంగారు కుటుంబంగా మార్చుకున్నారని ఎద్దేవా చేశారు. ఎకరానికి రూ॥ 4వేలను ఇస్తామని ఎన్నికల జిమ్మిక్కులో భాగమేనని విమర్శించారు. ప్రభుత్వ రంగం సంస్థ అయిన నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని వివరించారు. టీఆర్ఎస్ సర్కార్ రైతులను ఆర్థిక సంక్షోభానికి నెట్టిందని మండిపడ్డారు. ఏమీ చేయని కేసీఆర్ గత పాలకులను నిందించడమే పనిగా పెట్టుకున్నాడని విమర్శించారు. ఒక్క యూనిట్ విద్యుత్ ఉత్పత్తిని చేయకుండా బయట నుండి విద్యుత్ కొనుగోలు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్నాడని ఫైర్ అయ్యారు.

సీఎం కేసీఆర్ ప్రభుత్వం కేవలం ప్రచారానికే పరిమితమయ్యారని గుర్తు చేశారు. ప్రాణహిత చేవెళ్ళ ప్రాజెక్టుకు అంబేద్కర్ పేరును కాంగ్రెస్ పార్టీ పెడితే దాన్ని ఎందుకు మార్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సాగునీటి ప్రాజెక్టు లను సమీక్షించి వాటిని పూర్తి చేస్తామని తెలిపారు. రైతు సమన్వయ సమితిల పేరిట ప్రభుత్వం టిఆర్ఎస్ కమిటీలను వేసిందని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వాటిని రద్దు చేస్తామని స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో సంగా రెడ్డి మాజీ ఎమ్మెల్యే టి.జగ్గారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జీడిమామిడి తోటలో దారుణం

మృతదేహాన్ని తగులబెట్టిన ముగ్గురు వ్యక్తులు



అన్నవరం (తూర్పుగోదావరిజిల్లా),మేజర్‌న్యూస్ : తన జీడిమామిడి తోటలోని మొక్కలు వేరే వ్యక్తికి సంబంధించిన మేకలు తినేసి పాడు చేస్తున్నాయనే నెపంతో ఆ వ్యక్తి మరో ఇద్దరు వ్యక్తులతో కలిసి ఓ వ్యక్తిని అతి కిరాతకంగా దారుణంగా హత్యచేశారు. తూర్పుగోదావరిజిల్లాలోని శంఖవరం మండలం వజ్రకూటం గ్రామంలో ఐదు రోజుల క్రిందట జరిగిన ఈ సంఘటన తీవ్ర కలకలం సృష్టించింది. హత్యకు కారకులైన ముగ్గురు వ్యక్తులను ప్రత్తిపాడు సీఐ శ్రీనువాసరావు ఆధ్వర్యంలో అన్నవరం ఎస్సై కె.పార్ధసారథి బుధవారం అరెస్టు చేశారు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రత్తిపాడు సీఐ అద్దంకి శ్రీనువాసరావు బుధవారం మధ్యాహ్నం విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించారు. శంఖవరం మండలం కత్తిపూడికి సమీపంలోని వజ్రకూటం గ్రామంలో సకురు రాంబాబు అనే వ్యక్తికి చెందిన మేకలు అదే గ్రామశివారున ఉన్న మంగోతి కొండపై నిత్యం మేపుతుంటాడు. అక్కడే గల కర్రి సోమ రాజు, దేశలంక రాంబాబు, అమలకోట సూరిబాబులకు చెందిన జీడిమామిడితోటలు ఉండడంతో రాంబాబు మేకలు ఆతోటలో మేస్తున్నాయని ఆరోపిస్తూ పలు మార్లు చెప్పారని అది వినకపోవడంతో తోట పాడైపోతుందనే ఉద్దేశ్యంతో రాంబాబును కొట్టి చంపేయాలని నిర్ణయించుకున్నారు. దీంతో 23వ తేదీ సాయంత్రం రాంబాబు అదే ప్రాంతంలో మేకలు మేపుతుండగా కర్రి సోమ రాజు, దేశలంక రాంబాబు, అమలకోట సూరిబాబులు కలిసి సకురు రాంబాబును బిల్లకర్రతో బలంగా కొట్టడంతో అక్కడికక్కడే చనిపోయాడు. సకురురాంబాబు బంధువుల పిర్యాదు మేరకు అన్నవరం పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణలో భాగంగా బయటపడిన నిందితులు ముగ్గురిని ఎస్సై పార్ధసారధి అరెస్టు చేశారు. వీరిని ప్రత్తిపాడు కోర్టులో హాజరుపరచనున్నట్లు సీఐ శ్రీనువాసరావు తెలిపారు. దర్యాప్తులో సహకరించిన అన్నవరం అడిషనల్ ఎస్సై చిరంజీవి, సిబ్బందిని సీఐ అభినందించారు.

ప్రత్యేక హోదా కోసం బంద్ చేసిన విద్యార్థి, యువజన సంఘాలకు అభినందనలు

విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్రానికి ప్రత్యేక దా, విభజన హామీల అమలు కోరుతూ విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఈ రోజు యూనివర్సిటీల బంద్ చేపట్టి, విజయవంతం గావించినందులకు ఏపి ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి కార్యదర్శి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ విద్యార్థి, యువజన సంఘాలకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు రామకృష్ణ నేడొక ప్రకటన విడుదల చేశారు. ఏపికి కేంద్రం మొండిచెయ్యి చూపినందుకు నిరసన గా విద్యార్థి, యువజన సంఘాలు ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధమవ్వడం అభినంద నీయమన్నారు. బిజెపి, టిడిపి వైఖరుల ఫలితంగా రాష్ట్రానికి తీవ్ర నష్టం వాటిల్లిం దన్నారు. విద్యార్థులు, యువత భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. విద్యార్థి, యువజన సంఘాలు మరో అడుగు ముందుకేసి ఈ రోజు శ్రీ వెంకటే శ్వర యూనివర్సిటీ తిరుపతి, శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ అనంతవురం, ఆచార్య నాగార్జున యూని వర్సిటీ గుంటూరు, రాయలసీమ యూనివర్సిటీ కర్నూలు, ఆంధ్రా యూనివర్సిటీ విశాఖపట్నం, అంబేద్కర్ యూనివర్సిటీ శ్రీకాకు ళం, నన్నయ, జెఎన్‌టియు యూనివర్సిటీలలో ఈ రోజు బంద్ నిర్వహించడం జరిగింద న్నారు. బంద్‌ను జయప్రదం గావించిన ఎఐఎస్‌ఎఫ్, ఎస్‌ఎఫ్ఐ, పిడియస్‌యు, పిడియస్‌యు, ఎఐవైఎఫ్, డివైఎఫ్ఐలకు, విద్యార్థి, యువజన లోకానికి ఏపి ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి అభినందనలు తెలియ జేస్తున్నదన్నారు. మార్చి 5 నుండి పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా కేంద్రానికి నిరసన గళం వినిపించేందుకు మరిన్ని ఉద్యమాలకు సన్నద్ధం కావాలని విద్యార్థి, యువజనులకు పిలువునిస్తున్నామన్నారు.



రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు

- 1423 పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు
- మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు

విజయవాడ, సూర్య బ్యూరో : గతంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఏవిధమైన అసౌకర్యాలు కలుగ కుండా ఉండటానికి పగడ్బందీగా, ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకున్నామని మానవ వనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రశ్నాపత్రం సెట్ 3ను ఉదయం ఆరు గంటలకు మంత్రి గంటా శ్రీనివాసరావు విడుదల చేశారు. అనంతరం విలేకరులతో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 10 లక్షల 26 వేల 891 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరు అవుతున్నారని ఇందులో జనరల్ కేటగిరిలో 9,63,472 మంది ఒకేషనల్ కోర్సులలో 63 వేల 418 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,423 కేంద్రాలలో పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేశామని, పరీక్షల పనితీరును పరీక్షించేందుకు 48 హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలో 116 పరీక్ష కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించామన్నారు. రాష్ట్రంలోని అన్ని పరీక్షా కేంద్రాలలో విద్యార్థు లకు ఎటువంటి ఆటంకాలు రాకూడదని స్పష్టమైన ఆదేశాలు అధికారులకు జారీ చేశామన్నారు. పరీక్ష అనేది జీవితానికి సంబంధించినదని, పిల్లల్లో ఏ విధమైన స్ట్రెస్ లేకుండా ఉండడానికి ఏడు విధాలుగా గ్రేడింగ్ విధానాన్ని మొదటి సంవత్సరం ఇంటర్మీడియేట్ విద్యార్థులకు ఇవ్వనున్నామని తెలిపారు. అవి 91 నుంచి100 మార్కులు వచ్చిన వారికి ఏ1 గ్రేడ్‌గా, 8190 వరకు మార్కులు వచ్చిన వారికి ఏ2 గ్రేడ్‌గా, 7180 వరకు మార్కులు పొందిన వారికి బీ1, 6170 వరకు మార్కులు వచ్చిన వారికి బీ2, 5160 వరకు మార్కులు పొందిన వారికి సీ1, 4150 వరకు మార్కులు పొందిని వారికి సీ2 గ్రేడ్‌గా, 3540 వరకు మార్కులు పొందిన వారికి డీ గ్రేడ్‌గా, 35 మార్కులు కంటే తక్కువ వచ్చిన విద్యార్థులు ఫెయిల్ అయినట్లుగా తెలిపారు. తరగతి గదులలో విద్యార్థుల పరీక్షలు రాసేందుకు వీలుగా కూర్చొనే సదుపాయం, త్రాగునీరు సౌకర్యం, లైటింగు వంటి ప్రాథమిక అంశాలపై కూడా ప్రత్యేక దృష్టిని సారించామని మంత్రి గంటా శ్రీనివాస్ తెలిపారు. మౌలిక వసతులలో భాగంగా పరీక్ష తరగతి గదులో తగినంత వెలుతురు, బెంచీలు, మంచినీళ్లతో పాటు మెడికల్ ఎయిడ్ అందుబాటులో ఉంచామన్నారు. ఏ ఒక్క విద్యార్థి నేల మీద కూర్చొని పరీక్ష రాయడానికి వీలులేదని, అటువంటి సంఘటనలు ఎక్కడైనా ఉత్పన్నం అయితే సంబంధిత స్కూల్స్‌పై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సిసి టీవీ కెమెరాలను ఏర్పాటు చేశామని వీటిని జిల్లా స్థాయి నుంచి, రాష్ట్ర స్థాయి నుంచి ఎప్పటికపడు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.




ముఖ్యంగా విద్యార్థులు ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, పరికరాలు, సెల్‌ఫోనులు, క్యాలిక్యులేటర్లు తదితర వస్తువులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించే పరిస్థితే లేదని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్, ఫోటోస్టాట్ సెంటర్లను మూసి వేసేలాగా చర్యలు తీసుకున్నామన్నారు. ఛీఫ్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ మినహా ఏ స్థాయి అధికారి, ఉపాధ్యాయులు, లెక్చరర్లు గాని పరీక్ష కేంద్రంలోకి సెల్‌ఫోను గాని ఆండ్రాయిడ్ ఫోన్లుగాని అనుమతించటం జరగ దని తెలిపారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించే క్రమంలో రాష్ట్ర స్థాయిలో 08662974130 ఫోన్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని దానికి ఎవరైనా సంబంధిత విషయాలు ఫిర్యాదు చేయవచ్చన్నారు. విద్యార్థులు సులభంగా పరీక్ష కేంద్రాలకు చేరుకునేందుకు ఐపిఈ సెంటర్ లొకేటర్ యాప్ ను రూపొందించి అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు.

అదేవిధంగా 18002749868 టోల్ ఫ్రీ నంబర్‌కు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8 వరకు ఫోన్ అందుబాటులో ఉంటుందన్నారు. మంగళవారం కృష్ణా జిల్లా చల్లపల్లిలో ఆకస్మిక పర్యటనలో భాగంగా ఎగ్జామినేషన్ సెంటర్‌ను పరిశీలించటం జరిగిందని మంత్రి తెలిపారు. ఇంటర్ పేపర్ సెట్ రిలీజ్ కార్యక్రమంలో ఇంటర్మీడియెట్ ఎడ్యుకేషన్ కమీషనర్ ఉదయలక్ష్మి, ఎగ్జామినేషన్ కంట్రోలర్ రమేష్‌లు ఉన్నారు.

మార్చి 5 నుంచి అసెంబ్లీ సమావేశాలు

ఏపీ శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాదరావు



అమరావతి, సూర్య ప్రతినిధి : మార్చి 5 నుంచి అసెంబ్లీ సమావేశాలు జరుగుతాయని ఏపీ శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాద రావు పేర్కొ న్నారు. ఈ మేరకు బుధవారం భద్రతా ఏర్పాట్లపై స్పీకర్ కోడెల, మండలి ఛైర్మన్ ఫరూక్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ కోడెల మాట్లా డుతూ... ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అలాగే సమావేశాలకు రావాలని వైసీపీ ఎమ్మెల్యేలను కోరానని ఆయన తెలిపారు. వైసీపీ ఎమ్మెల్యేలు ఈ సమావేశాలకు వస్తారనుకుంటున్నానని ఆయన అన్నారు.

విశాఖకు రైల్వేజోన్ కేటాయించాలి

సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీ.వీ. రాఘవులు




విశాఖపట్నం, సూర్యప్రతినిధి : విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ కేటాయించాలని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు డిమాండ్ చేశారు. ప్రత్యేక రైల్వేజోన్ కోరుతూ బుధవారం బీవీఎన్‌సీ గాంధీ విగ్రహం వద్ద బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని, దాన్ని అమలు చేయడంలో మాత్రం వెఫ ల్యం చెందిందన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీ, రైల్వేజోన్ తదితర హామీలను సాధించుకోవడంలో టీడీపీ ప్రభుత్వం పూర్తిగా విఫమైందన్నారు. విభజనతో పూర్తిగా అన్యాయానికి గురైన రాష్ట్రాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్య వర్గ సభ్యులు సీహెచ్ నర్సింగరావు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్య నారాయణ మూర్తి, సీపీఎం నాయకులు కె.లోకనాథం, డాక్టర్ బి.గంగారావు తదితరులు పాల్గొన్నారు.

కంచి పీఠాధిపతి జయేంద్ర సరస్వతి శివైక్యంపై టిటిడి ఈవో సంతాపం

తిరుమల, సూర్య ప్రతినిధి : ప్రముఖ హిందూ మఠాల్లో ఒకటైన శ్రీ కంచి కామకోటి మఠం 69వ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీజయేంద్ర సరస్వతి(82) శివైక్యం చెందడంపై టిటిడి ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, జెఈవోలు కె.ఎస్. శ్రీనివాస రాజు, పోల భాస్కర్ బుధవారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. హిందూ సనాతన ధర్మప్రచారంలో భాగంగా టిటిడి నిర్వహించిన పలు ధార్మిక కార్యక్రమాలకు కంచి స్వామి అందించిన సహకారాన్ని మరువలేమని ఈవో తెలిపారు. ఈ సందర్భంగా వారితో గల అనుబంధాన్ని గుర్తు చేసుకు న్నారు. శ్రీ జయేంద్ర సరస్వతి సూచనల మేరకు 1994వ సంవత్సరం నుండి టిటిడి వరుణజపంతోపాటు కారీరిష్టి యాగాన్ని నిర్వహిస్తోంది. 2017 మే 29 నుంచి జూన్ 2వ తేదీ వరకు శ్రీ జయేంద్ర సరస్వతి ప్రత్యక్ష పర్యవేక్షణలో కారీరిష్టి యాగం జరిగింది. భక్తులకు నిస్వార్థ సేవలు అందించేందుకు ఉద్దేశిం చిన 'శ్రీవారి సేవ' 2000లో శ్రీ జయేంద్ర సరస్వతి చేతులమీదుగా ప్రారంభమైంది. 2004, అక్టోబరు 1న రూ.1.5 కోట్లు విలువైన వజ్రాలు పొది గిన బంగారు కిరీటాన్ని శ్రీ జయేంద్ర సరస్వతి తిరుమల శ్రీవారికి కానుకగా అందించారు. 9.63 కిలోల బరువుగల ఈ కిరీటంలో 2060 వజ్రాలు, 200కు పైగా కెంవులు, 5 పచ్చలు ఉన్నాయి. టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో తిరుమలలోని ఆస్థాన మండపంలో జరిగిన సనాతన ధార్మిక సదస్సుల్లో పలుమార్లు శ్రీ జయేంద్ర సరస్వతి పాల్గొని అమూల్యమైన పలు సూచనలు చేశారు. తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో పలుమార్లు శ్రీ జయేంద్ర సరస్వతి ధార్మికోపన్యాసాలిచ్చారు.





ఓటు వేసింది బిర్యానీ తినడానికా?

సీపీఐ నేత కె.రామకృష్ణ



విశాఖపట్నం, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌లో లంచగొండి ప్రభుత్వం నడుస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ విమర్శించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో మంత్రులు, ఎమ్మెల్యేలు బాగుపడ్డారని, పేదవాడికి ఒక్క ఎకరం భూమి కూడా ఇవ్వలేదని అన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రైల్వేజోన్ కోసం విశాఖ ఎంపీ కంభంపాటి హరిబాబును ఢిల్లీ రమ్మంటే రాలేదని వెల్లడించారు. ప్రజలు ఆయనకు ఓటు వేసింది ఎందుకు, బిర్యానీ తినడానికా అని ప్రశ్నించారు. ఏపికి ప్రధాని నరేంద్ర మోదీ అన్యాయం చేస్తున్నారని, సీఎం చంద్రబాబు నాయుడును పూచికపుల్లలా చూస్తున్నారని దుయ్య బట్టారు. రాష్ట్రానికి ఇంత నష్టం జరగడానికి చంద్రబాబు, వెంకయ్య నాయుడు కారణమన్నారు.

జయేంద్ర సరస్వతికి బిజెపి ప్రగాఢ సంతాపం



విజయవాడ, సూర్య బ్యూరో : కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ జయేంద్ర సరస్వతి శివఐక్యం చెందిన సంధ్బంగా బి.జె.పి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కంభంపాటి హరిబాబు, ఎం.పి. ప్రగాఢ సంతాపం తెలిపారు. జయేంద్ర సరస్వతి కంచిపీఠం అభివృద్ధికి చిరస్మరణీయమైన సేవ లు అందించి పీఠం ద్వారా సామాన్య ప్రజలకు ఎన్నో విధాలుగా సేవలు చేశారని అటువంటి మహనీయుడు జయేంద్ర సరస్వతి ఆత్మకు శాంతి చేకూర్చాలని కంభంపాటి హరిబాబు సంతాప సందేశంలో తెలిపారు.

'ఎపికి కేంద్ర 5వ బడ్జెట్‌లో అన్యాయం జరిగింది'



విజయవాడ, సూర్యబ్యూరో : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, ఎపి వునర్ వ్యవస్థీకరణ చట్టం 2014 లోని అంశాల అమలులో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయానికి నిరసనగా తక్షణమే సవరణలు చేయాలని కేంద్రం పైన వత్తిడి పెంచాలని, నగర కాంగ్రెస్ కమిటీ తరువున ప్రభుత్వాని కోరుతున్నామని విజయవాడ సబ్ కలెక్టర్‌కి ఎపిసిసి సీనియర్ సభ్యులు ఆకుల శ్రీనివాస్ కుమార్ బుధవారం వినతిపత్రం అందజేశారు. ప్రజల వత్తిడికి, రాజకీయ వత్తిడికి తలొగ్గి రాష్ట్రానికి న్యాయం చేయడానికి ఆస్కారం ఏర్పడుతుంది. దీని ద్వారా తెలుగుదేశం పార్టీకి దక్కాల్సిన రెండు రాజ్యసభ సభ్యులను శాశ్వతంగా కోల్పేయే అవకాశం ఏమీ ఉండదు. మీ పార్టీకి దక్కాల్సిన రాజ్యసభ స్థానాలు ఎప్పటికైనా మీపార్టీకే చెందుతాయి. రాష్ట్రప్రయోజనాల విషయంలో కేంద్రంతో రాజీలేకుండా పోరాడాలని మీ తెలుగుదేశం పార్టీ చిత్తశుద్ధిగా భావిస్తుంటే మార్చిలో జరగనున్న రాజ్యసభ ఎన్నికలకు దూరంగా వుండి కేంద్రంపైన వత్తిడి తీవ్రతరం చేయాలని రాష్ట్ర ప్రజల తరవున కోరుతున్నామన్నారు.

'వడ్డెర కులానికి రాజ్యసభ సీటు కేటాయించాలి'



విజయవాడ, సూర్య బ్యూరో : రాజకీయ పార్టీలంతా వడ్డెర కులం ఓట్లు వేయించు కుంటు న్నారు తప్ప వడ్డెర కులానికి రాజకీయ అవకాశం కల్పించడం లేదని ఇప్పటికైనా న్యాయం చెయ్యాలని జాతీయ బిసి సంఘం జాతీయ అధ్య క్షుడు దేరంగుల ఉదయ్‌కిరణ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డుకి ఇచ్చిన వినతి పత్రంలో కోరినట్లు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఇప్పటి వరకు వడ్డెర కులం చట్ట సభలో అడుగుపెట్టలేదన్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపిగా ఒక్కరూ లేరన్నారు. ఎన్నికల్లో పోటీ చేయాలంటే ఖర్చుపెట్టే స్తోమత వడ్డెర కులానికి లేదన్నారు. వడ్డెర కులం వలసలతో జీవితం గడువు తున్నదన్నారు. మట్టిపని, రాళ్ళు కొట్టుకుంటూ ఎక్కడ పని వుంటే అక్కడ గుడిసె లు వేసుకొని జీవనం గడువుతున్నారన్నారు. దశాబ్దాల నుండి అన్ని రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీలలో వడ్డెర కులం వుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం బీసీఎలో వుండటం వల్ల సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వడ్డెర కులం పూర్తిగా వెనుకబడి వుందన్నారు. ఈ కులం నుండి ఎవ్వరూ ప్రతినిధి లేకపో వడంతో అనేకరకాల ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. ఈసారి తెలుగుదేశం పారీ కి రాజ్యసభ సీట్లు వచ్చాయి. అందులో ఒకటి వడ్డెర కులానికి ఇచ్చి వడ్డెరు లకు రాజకీయ భవిష్యత్తు కల్పించాలని కోరుకుంటున్నా మన్నారు. యావత్తు వడ్డెర్లు తెలుగుదేశం పార్టీకి మద్దతుగా వుండి తోడు వుంటారని తెలియజేస్తున్నా మన్నారు. అలాగే నామినేటెడ్ క్యాబినెట్ హోదా గలవి వడ్డెర్లకు ఇవ్వాలకు ఇవ్వాలని దేరంగుల ఉదయ్‌కిరణ్ కోరుతున్నామన్నారు.

నిరంతర పర్యవేక్షణలో ఇంటర్మీడియెట్ పరీక్షల నిర్వహణ

ఇంటర్మీడియెట్ ఎడ్యూకేషన్ కార్యదర్శి బి.ఉదయలక్ష్మి


విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇంటర్‌మీడియట్ పరీక్షలను ఎటువంటి అవకతవకలకు తావులేకుండా అత్యంత కట్టుదిట్టమైన ఏర్పాట్లతో ప్రశాంతంగా నిర్వహిస్తున్నట్లు ఇంటర్మీడియెట్ ఎడ్యూకేషన్ కార్యదర్శి బి.ఉదయలకీ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్మీడియెట్ పరీక్షలలో భాగంగా బుధవారం నిర్వహించిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షా కేంద్రాలను కార్యదర్శి బి.ఉదయలకీ పరిశీలించి పరీక్ష నిర్వహణను పర్యవేక్షించారు. విజయవాడలోని పలు పరీక్షా కేంద్రాలను సందర్శించిన అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 1443 పరీక్షా కేంద్రాల ద్వారా ఇంటర్మీడియెట్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. పరీక్షలకు 10,26,891 మంది విద్యార్థులు హాజరుకానున్నారన్నారు. ఇందులో జనరల్ కేటగిరికి చెందిన 9,63,472 మంది ఒకేషనల్ కోర్సులకు చెందిన 63,418 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నారన్నారు. జనరల్ కేటగిరిలో 4,87,432 మంది బాలురు, 4,76,040 మంది విద్యార్థినులు, ఒకేషనల్ కోర్సులకు చెందిన 32,726 మంది విద్యార్థులు, 30,693 మంది విద్యార్థినులు ఉన్నారన్నారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. తొలి రోజున నిర్వహించిన ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం పరీక్షలకు 5,25,985 మంది విద్యార్థులకు గాను, 5,07,890 మంది హాజరు కావడం జరిగిందని , 18,095 మంది విద్యార్థులు గైరుహాజరు అయ్యారని ఆమె తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తును నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు, విద్యుత్, తదితర మౌలిక వసతులను కల్పించడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద తాత్కాలిక వైద్య కేంద్రాలను కూడా ఏర్పాటు చేశామన్నారు.



పరీక్షా కేంద్రాలలో సి.సి టి.వి కెమేరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, కంట్రోల్ రూం ద్వారా పరీక్షల నిర్వహణను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నట్లు ఆమె తెలిపారు పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను, సెల్‌ఫోన్లు, క్యాలుక్యూలేటర్ వంటివి అనుమతించకుండా నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్, ఫోటోస్టాట్ సెంటర్లను మూసివేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షల నిర్వహణలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు లేదా ఫిర్యాదులు చేసేందుకు ప్రత్యేక కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని 24 గంటలు కంట్రోల్ రూం పనిచేస్తుందని 08662974130 నెంబర్ నందు సంప్రదించవచ్చు నన్నారు. బుధవారం నిర్వహించిన ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం పరీక్షలలో ఇద్దరు విద్యార్థులు మాల్‌ప్రాక్టీస్‌కి పాల్పడటం జరిగిందని, మచిలీ పట్నంలోని పవిత్ర జూనియర్ కళాశాల కేంద్రంలో ఒక విద్యార్థి, బాపట్లలోని సోషల్ వెల్ఫేర్ కళాశాల కేంద్రంలో ఒక విద్యార్థి మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడినట్లు గుర్తించామని, వారిని మాల్‌ప్రాక్టీస్ కమీటీ ముందు హాజరు పరచి విచారణ అనంతరం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని బి.ఉదయలకీ తెలిపారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

విజయవాడ, సూర్య బ్యూరో : జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలలో భాగంగా నిర్వహించిన సైన్స్ ప్రదర్శనను శ్రీ రాకేష్ పబ్లిక్ స్కూల్‌నందు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, కృష్ణాజిల్లా ఛైర్మన్ బి.వి.ఎస్.కుమార్ బుధవారం ప్రారంభించగా, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జె.మురళీకృష్ణ జ్యోతి ప్రజ్వలన చేశారు. జువైనల్ జస్టిస్ బోర్డు పానల్ అడ్వకేట్ చంద్రగిరి రాధాకుమారి ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమానికి డైరెక్టర్ ఎన్.వి.రావ్ అధ్యక్షత వహించారు. బి.వి.ఎస్.కుమార్ మాట్లాడుతూ సీవి రామన్ 1930లో నోబెల్ బహుమతి సాధించిన సందర్భంగా ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, ఈ సందర్భంగా శ్రీ రాకేష్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ప్రదర్శన వారి యొక్క మేధాశక్తిని, సృజనాత్మకత, ఊహాశక్తికి నిదర్శనమన్నారు. విద్యార్థులు తయారుచేసిన ఇంకుడుగుంటల ఉపయోగాలు, భూసారం క్షీణించడానికి గల కారణాలు, సౌరశక్తి ద్వారా ఇంధనాలు ఎలా ఆదా చేయొచ్చు, స్మార్ట్ సిటీ ఎలా వుండాలి, దృశ్యశ్రవణ బోధన పరికరాలు మొదలగునవి అద్భుతంగా వున్నాయన్నారు. మురళీకృష్ణ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పిల్లలకి ఇంతటి విజ్ఞానాన్ని అందిస్తున్న స్కూల్‌ని, విద్యార్థులిని, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్‌ఛార్జి రజని, కో ఆర్డినేటర్ కె.రమేష్, ప్రదీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



మార్చిలో విశేష ఉత్సవాలు



తిరుమల, సూర్య ప్రతినిధి : కలియుగ వైకుంఠంగా భాసిల్లుతున్న తిరుమలలో నిత్య కల్యాణం పచ్చతోరణంగా ఏడాది పొడవునా ఉత్సవాలు జరుగుతుంటాయి. ఇందులో భాగంగా మార్చి నెలలో జరగనున్న ఉత్సవాల వివరాలు ఇలా ఉన్నాయి. మార్చి 1న కుమారధార తీర్థ ముక్కోటి, హోలీ పండుగ, మార్చి 3న శ్రీ లక్ష్మి జయంతి, మార్చి 14న శ్రీతాళ్ళపాక అన్నమాచార్య 515వ వర్ధంతి, మార్చి 15న మాసశివరాత్రి, మార్చి 17న సర్వ అమావాస్య, మార్చి 18న శ్రీ విళంబి నామ సంవత్సర ఉగాది ఆస్థానం, మార్చి 20న మత్స్య జయంతి, మార్చి 25న శ్రీ రామనవమి, మార్చి 26న ధర్మరాజ దశమి, తిరుమల శ్రీవారి ఆలయంలో శ్రీరాముల వారి పట్టాభిషేక ఆస్థానం, మార్చి 27న సర్వ ఏకాదశి, మార్చి 29 నుండి 31వ తేదీ వరకు తిరుమలలో శ్రీవారి వసంతోత్సవాలు, మార్చి 31న తుంబూరుతీర్థ ముక్కోటి.

శ్రీవారి సేవలో శ్రీలంక మాజీ అధ్యక్షుడు రాజపక్సే




తిరుమల, సూర్య ప్రతినిధి : తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని శ్రీలంక మాజీ అధ్య క్షుడు మహింద్ర రాజపక్సే దర్శించుకున్నారు. బుధవారం ఉదయం వీఐపీ ప్రారంభ దర్శన సమయంలో అలయానికి చేరుకున్న ఆయనకు టీటీడీ అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లుచేశారు. దర్శనానంతరం రంగ నాయ కుల మండపంలో పండితులు వేదాశీర్వచనం పలికి శేషవస్త్రంతో సత్క రించారు. అనంతరం అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అంజేశారు.

గోవిందరాజస్వామివారి ఆలయంలో విశేష ఉత్సవాలు



తిరుపతి, సూర్య ప్రతినిధి : టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయంలో మార్చి నెలలో పలు విశేష ఉత్సవాలు జరుగనున్నాయి. వాటి వివరాలు ఇలా ఉన్నాయి. మార్చి 1న పౌర్ణమి సంద్భంగా సాయంత్రం 6.00 గంటలకు స్వామివారు గరుడ వాహనంపై విహరి స్తారు. మార్చి 2, 9, 16వ తేదీల్లో శుక్రవారం ఆలయ మాడవీధుల్లో శ్రీ ఆండాళ్ అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. మార్చి 3న ఉత్తర నక్షత్రాన్ని పురస్కరించుకుని సాయంత్రం 5.30 గంటలకు ఉభయనాంచారులతో కలిసి శ్రీగోవిందరాజస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తు లకు దర్శనమిస్తారు. మార్చి 13న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగ నుంది. మార్చి 14న శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని సాయంత్రం 5.30 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. మార్చి 18న ఉగాది రోజున శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజస్వామివారికి సాయంత్రం 5.30 నుంచి 7గంటల వరకు ఆస్థానం నిర్వహిస్తారు. మార్చి 23న రోహిణి నక్షత్రాన్ని పురస్కరించుకుని సాయంత్రం 5.30 గంటలకు రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ పార్థసారధిస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు అభయమిస్తారు.

అసెంబ్లీ సమావేశాలకు పటిష్ఠ బందోబస్తు



గుంటూరు, సూర్య ప్రతినిధి : త్వరలో జరుగనున్న అసెంబ్లీ సమావేశాలను దృష్టిలో ఉంచుకుని పోలీసు అధికారులు అప్రమత్తం కావాలని ఎల్ అండ్ వో అదనపు డీజీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశించారు. ఈ మేరకు ఆయన మంగళగిరిలోని డీజీపీ కార్యాలయం నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఐజీలు, డీఐజీ లు, ఎస్పీలతో వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఐజీ కేవీవీ గోపాలరావు, అర్బన్, రూరల్ ఎస్పీలు విజయరావు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో అర్బన్, రూరల్ ఎస్పీలు మరింత అప్రమత్తం కావాలన్నారు. సమావేశాలు ముగిసే వరకు పోలీసు అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో ఏమైనా ఆందోళనలు ఉంటే వాటిపై ముందే తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నివారించేందుకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. దీనికి సంబంధించిన యాప్‌లో సమాచారం పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌తో పాటు బ్లాక్ స్పాట్స్ వద్ద జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. వీడియోకాన్ఫరెన్స్‌లో అదనపు ఎస్పీలు, డీఎస్పీలు పాల్గొన్నారు.



జీవిత విలువలు చాటే..
రంగేళీ... హోళీ...

హోళీ అనగానే మనకు గుర్తొచ్చేది రంగులు చల్లుకోవడం. బృందావనంలో శ్రీ కృష్ణుడు కూడా గోపికలతో హోళీ ఆడినట్లు పురాణ కథనాలు ఉన్నాయి. చారిత్రక ప్రాధాన్యమున్న ఈ హోళీ వేడుకలతో హృదయం నిండా ఆనందం నింపుకొనేందుకు కొన్ని జాగ్రత్తలు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు. మార్చి ఒకటిన జరిగే హోళీ పండుగను పురస్కరించుకుని నగరంలోని వివిధ ప్రాంతాలలో హోళీ సామాగ్రి అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ప్రధానంగా మార్కెట్లో రసాయన రంగులు విరివిగా లభిస్తున్నాయి. వీటిలో లెడ్ ఆక్సైడ్, అల్యూమినియం, బ్రోమైడ్, మెర్క్యూరీ సల్ఫైడ్, కాపర్ సల్ఫైడ్ వంటి రసాయనాలు ఉంటాయి. వాటి గాఢతను బట్టి అవి కళ్లలో పడితే చూపు పోయే ప్రమాదం ఉంది. గులాల్ వంటి రంగులు, పొడులతో ఆస్తమా, చర్మ సంబంధిత వ్యాధులు సంభవిస్తాయి. రసాయనాలతో తయారు చేసిన రంగులు కాకుండా ప్రకృతి నుంచి సహజ సిద్ధంగా లభించే పువ్వులు, ఆకులు, తదితర వాటితో తయారయ్యే రంగులను హోళీ రోజున వినియోగించాలని పర్యావరణవేత్తలు సూచిస్తున్నా రు. వినాయకచవితి రోజు వినియోగించే గోగి పువ్వులను నీటిలో మరిగిస్తే కాషాయం రంగు వస్తుంది. అదే విధంగా పలు రకాల పూలు, ఆకుల తో రంగుల్ని ఇంట్లోనే తయారు చేసుకోవచ్చని వారు సూచిస్తున్నారు



చిన్నాపెద్దా ఆడామగా పేదాగొప్పా తేడా లేదు. హోళీ వచ్చిందంటే చాలు అందరిలో ఒకటే హుషారు. ఒకరిమీద ఒకరు రంగులు చల్లుకుంటూ కేరింతలు కొట్టాల్సిందే. నిజమే జీవితంలో అనేక ఘటనలు, ఆసక్తులు అన్నింటికీ ఒక్కోరంగు చిహ్నంగా నిలుస్తున్న నేపథ్యంలో అన్నింటిని ఓచోట చేర్చి అద్భుత ఆనందాన్ని పొందటం అంటే అది ఆ రంగుల మహాత్యమే అని చెప్పాలి. మిందూ పండుగలలో ప్రత్యేక ఆనంద డోలికల నడుమ జరుపుకునే హోళీ పండగ ఇప్పుడు దేశ సరిహద్దుల్ని దాటి అంతర్జాతీయంగానూ రంగుల్ని విరజిమ్ముతోంది. అమెరికా, బ్రిటన్, కెనడాల్లో ఉన్న మన వాళ్లనే కాదు, విదేశీ యుల్నీ ఈ రంగులు చిమ్ముకోవడం బాగా ఆకర్షించింది. దాంతో ఆయా దేశాల్లో సందర్భాను సారంగా తమ ఆనందాలను పంచుకునేందుకు ఏకంగా ప్రధాన వేదికలను ఏర్పాటుచేసుకుని మరీ హోళీ ఆడుతున్నారు. ముఖ్యంగా విదేశాలలో హిందూదేవాలయాల దగ్గర హోళీ ఆడుకునేందుకు ప్రత్యేక వేదికలు ఏర్పాటు జరుతున్నాయి.సంగీతవేడుకల్లా ఈ రంగులపండగని జరువుకుంటుండటం విశేషం.

భారతీయ హిందూ సాంప్రదాయ,ఆచార వ్యవహారాలలో పండగలు అనేవి ఆయా పర్వ దినానికి సంబంధించిన ఒక ప్రత్యేక తిధి,నక్షత్ర రోజులలో తెలుగు నెలల ఆధారంగా వేడుక జరువుకోవడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం ఇది వునారావృతం అవుతుంది.ఒక ప్రత్యేకమైన పండుగను అదే ప్రత్యేకమైన రోజునాడు ఎందుకు జరువు కోవాలి అనేది జ్యోతిష ఆధారంగా తెలుస్తుంది. ప్రస్తుత హోళీ పండగ అనేది ఎప్పు డు,ఏలా జరువుకోవాలి అనే విషయంలో ధర్మసింధు,నిర్ణయ సింధు మొదలగు ప్రామాణిక గ్రంధాల ఆధారంగా వివరణ పరిశీలించి చూడగా కామదహనం అనేది పాల్గుణ మాస, పౌర్ణిమ రోజు చేయాలని నిర్ణయం చేసారు,అందుకే కాముని వున్నమి అనే పేరు వచ్చింది.ఈ పండగను యావత్ భారత దేశ ప్రజలు అన్ని ప్రాంతలవారు ఆనందంగా జరువుకుంటారు.

ఇది దేవతల పండుగ :

దేవతలందరూ వసంతోత్సవం జరువునే హోళీ పండగ గురించి దాని వెనుక కథ ఇది. ఒకానొక సమయములో కైలాసములో శివుడు, సతీ దేవీ కూర్చొని ఉండగా దేవతలంతా అటు వైపుగా వేడుకకు వెళ్తుండటం చూసిన సతీ దేవీ, వీరంతా ఎక్కడికి వెళ్తున్నారని ఆరా తీస్తుంది. వారంతా దక్షయజ్ఞా నికి వెళుతున్నట్లు తెలుసుని ఆశ్చర్యపోతుంది. పరం శివుడు దక్షుడు తమను కించపరుస్తున్నాడని, తమను ఆహ్వానించలేదని తెలపటం, అయినా సతీ దేవీ అక్కడకు వెళ్లి అవమానం భరించలేక ఆత్మాహుతీ అవ్వటం మనకు తెలిసిన విషయమే. ఆ విషయం తెలిసిన శివుడు ఆగ్రహంతో వీరభద్రుడై అందరిని సంహరించి సతీ వియోగంతో శివుడు వెళ్లి తపస్సు చేస్తూ ఉంటాడు. ఈ విషయం తెలిసిన రాక్షసులు ఇక రెచ్చిపోయి ఘోరాలు చేస్తూ ఉంటారు. దేవతలకు విషమ పరిస్థితులు ఎదురయ్యాయి, వారికి ఏమిచెయ్యాలో పాలు పోని స్థితిలో అందరు ఆలోచించి, విరాగి అయిన శివుణ్ణి తపస్సు నుంచీ తప్పించి, వారి దృష్టిని మరల్చాలని ఆశించి, దానికి ఒక్క మన్మదుడే దిక్కని తోచి మన్మధుడిని ప్రేరేపించి, శివుడి మీద మన్మధబాణాలేసి వారి దృష్టిని మార్చాలని కోరారు. దేవతలంతా ఆ విధంగా కోరగా, మన్మధుడు ఇక వారి మాట వినక తప్పక అదే తడవుగా మన్మదుడు శివునిపైకి బాణాలు వెయ్యటం జరిగింది. తీవ్ర తపస్సులో వున్నా శివుడి తప స్సుకి భంగం కలిగింది. అతిరుద్రుడై కళ్ళు తెరచి చూశాడు, మన్మధుడు వరుసగా బాణాలు విసురుతు న్నాడు. శివుడికి విపరీతమైన కోపం కలిగింది, క్షణాల్లో ఏం జరిగిందో ఉహించేలోగా శివుడి కోపాగ్నికి మన్మధుడు బూడిదవ్వడం జరిగిపోయింది.

కామదహనం:

మాగః శుక్ల త్రయోదశినాడు జరిగినదీ కామదహనం అనగా మన్మధదహనం. మానవ జీవితానికి కోరికలే మొదటి శత్రువులు. కోరికలను కలిగించు కాముడే మన్మధుడు. శివునిచే జరిగిన ఈ కామదహనం ఓ పర్వదినంగా జరువుకోవడం అనాదిగా ఆచారంగా మారింది. కామదహనం జరిగిన తరువాత మన్మధుని భార్య అయిన రాతీదేవీ వచ్చి విషయం తెలుసుకొని తన భర్త భాస్మంగా మారడం చూచి దిగ్భ్రాంతి చెంది తన భర్త కోసం శోకించటం మొదలుపెట్టింది. దేవతలందరినీ పిలిచి మీరేనా నా భర్తను శివునిపైకి పంపారు. ఇప్పుడు ఇలా అయ్యింది. అంటూ భాధపడింది. దేవతలందరూ రతీదేవిని తీసుకొని శివుని దగ్గర చేరి ప్రార్ధించి తిరిగి మన్మధుని బతికించారు. మన్మధునికి శరీరం లేకపోయినా ఆయన చెయ్యవలసిన బాధ్యతలు అంటే దేవతలలు మానవులకు కోరికలు ప్రేరేపించడం జరుగుతుందని భార్య రాతీదేవికి మాత్రం శరీరంతోనీ కనిపిస్తాడని శివుడు వరం ఇచ్చాడు. అలా కాముడైన మన్మధుడు తిరిగి బ్రతికినందుకు వసంతోత్సవం ఆనందంతో చేసుకున్నారని అదే హోళీ అనీ, అదే వసంతోత్సవం అని అంటాము. ఆనాడు రతీమన్మధులను పూజిస్తే కుటుంబానికి సౌభాగ్యం ఆనందం కలుగుతుందని నమ్మకం. దేవతలందరూ వసంతోత్సవం జరువు కుంటారు అదే హోళీ పండుగ. ఈరోజే బ్రహ్మసావర్ణి మన్వాది కూడా. అంటే బ్రహ్మ సావర్ణి దేవీ ఉపాసనతో మనువుగా వరం పొందిన గొప్ప రోజు.

రాధ మరియు గోపికల హోళీ :

ఈ పండుగను భగవంతుడైన కృష్ణుడి పెరిగిన ప్రాంతాలైన మధుర మరియు బృందావనంలలో 16 రోజులపాటు ఘనంగా జరువుకొంటారు. కృష్ణుడు గోపికలతో తన చేష్టల ద్వారా ఈ పండుగ ప్రసిద్ధికెక్కేలా చేశాడని నమ్ముతారు. కృష్ణుడు తన తల్లితో అతని యొక్క నల్లని శరీర రంగు మరియు రాధ యొక్క శరీర రంగు మధ్యవ్యత్యాసం గురించి ఫిర్యాదు చేశాడని నమ్ముతారు. కృష్ణుడి తల్లి రాధ ముఖానికి రంగు పూయాలని నిర్ణయించుకుంది. అధికారికంగా ఈ ఉత్సవాలు వసంతఋతువులో అంటే ప్రేమ వికసించే మాసంలో జరువుకుంటారు.



ఉత్తర ప్రదేశ్ లోని మధురకు దగ్గర ఉన్న బర్సన్‌లో హోళీ వేడుక

వివిధ ప్రాంతాల్లో హోళీ ...

ఒరిస్సా : ఒరిస్సాలోని జగన్నాథ, పూరీ ఆలయాలలో జగన్నాథరూపుడైన కృష్ణుడు, రాధ విగ్రహాలు ఉంచి ప్రత్యేక పూజలు జరిపించి ఆ తరువాత వేడుకలు ప్రారంభిస్తారు.

గుజరాత్ : గుజరాత్ లో ఈ పండగను అత్యంత ఆనందోత్సాహాల మధ్య జరువుకుంటారు. చెడు మీద మంచి సాధించిన విజయానికి గుర్తుగా మంటలు వేసి దాని చుట్టూ చేరి నృత్యాలు చేస్తూ, పాటలు పాడుతూ ఆనందిస్తారు. అందరూ పెద్ద మైదానం లాంటి ప్రదేశం వద్ద గుమికూడి సామూహికంగా కూడా మంటలు వేస్తారు. ఈ మంటల్లో ఇంట్లో ఉన్న పాత చెక్కసామానులన్నీ తీసుకొచ్చి వేస్తారు.

మహారాష్ట్ర : మహారాష్ట్రలో హోళీక దిష్టిబొమ్మను దహనం చేస్తారు. హోళీ వేడుకకు ఒక వారం ముందు యవకులు ఇంటింటికి తిరిగి పాత చెక్క సామానులు సేకరిస్తారు. ఉదయం వేసిన మంటలు సాయంత్రం దాకా మండుతూనే ఉంటాయి. అంత పెద్ద ఎత్తున మంటలు వేస్తారు. ఈ మంటలకు ప్రత్యేకంగా చేసిన స్వీట్లను నైవేద్యంగా సమర్పిస్తారు.



మణిపూర్ : మణిపూర్ లో ఓ ఆచారం ఉంది. మగపిల్లలు ఆడపిల్లలకు డబ్బులు ఇస్తేనే ఆడపిల్లలు వారి మీద రంగులు చల్లుతారు. రాత్ర సమయంలో చిన్నాపెద్దా అందరూ కలిసి ఒక చోట చేరి మంటల చుట్టూ తిరుగుతూ నృత్యం చేస్తారు. ఇక్కడ వారం రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తారు. చివరిరోజు కృష్ణుడి ఆలయం వరకు ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తారు.

కాశ్మీర్ : సైనికుల పహారాలో, తుపాకుల చప్పళ్ళతో ఉద్రిక్తంగా ఉండే అందాల కాశ్మీర్ లో సైనికులతో సహా అందరూ హోళీ ఉత్సవాలలో పాల్గొంటారు. ఆటపాటలతో రంగు నీటిని ఒకరిమీద మరొకరు చల్లుకుంటారు.

ఉత్తర ప్రదేశ్ : ఉత్తర ప్రదేశ్ లోని మధురకు దగ్గరగా ఉన్న బర్సన అనే ఊళ్ళో హోళీని వెరైటీగా జరువుకుంటారు. అక్కడ హోళీ సందర్భంగా మహిళలు మగవారిని లాఠీలతో పిచ్చ కొట్టుడు కొడతారన్న మాట. దీన్నే వారు లఠ్ మార్ హోళీ అని ముద్దుగా పిలుచుకుంటారు. లఠ్ అంటే లాఠీ అని అర్థమట. దీనికి ఓ ప్రత్యేక కారణముంది. పురాణ కాలములో చిలిపి క్రిష్ణుడు, తనకెంతో ఇష్టమైన రాధ గ్రామానికి వచ్చి, అక్కడ ఆమెను, ఆమె స్నేహితురాళ్ళను ఆట పట్టించాడట. దీనిని తప్పుగా భావించిన ఆ గ్రామం మహిళలు, కర్రలతో క్రిష్ణయ్యను వెంట తరిమారట. అప్పటి నుండి, ఈ పండగ ఇలా జరువుకోవాడం జరుగుతోంది. పక్కనే ఉన్న క్రిష్ణుడి గ్రామం, నంద్గావ్ నుండి మగ వారు హోళీ ఆడడానికి ఈ గ్రామం రావడం, హుషారుగా హోళీ పాటలు పాడడం, ఆడవారిని రెచ్చగొట్టడం వారిచేతిలో లాఠీ దెబ్బలు తినడం ఆనవాయితీ. కాకపోతే, ఆడవారు కొట్టే దెబ్బలను వారు ఢాలు వంటి దానిని ఉపయోగించి తప్పించుకోవచ్చు. ఆడవారు కూడా వారిని ఢాలు మీదనే ఎక్కువగా కొడతారు. ఈ హోళీకి అక్కడ ఒక నెల రోజుల ముందు నుండే జరుగుతుంది. అత్తలు తమ కోడళ్ళకు ఆ నెల రోజు మంచి పౌష్టిక ఆహారం పెడతారట, బాగా కొట్టడానికి. ఇక్కడ కొట్టడం అనేది వారి పట్ల తమ ప్రేమను చెప్పడానికి మాత్రమే అని చెబుతారు గ్రామస్తులు. ఇలాంటిదే మరో హోళీ హర్యానాలో జరుగుతుంది. దాని పేరు కరోర్ మార్ హోళీ. ఇక్కడ వదినలు (మరదళ్ళూ కూడానేమో) మరిదిని (బావను కూడా అని నా అనుకోలు) పిచ్చ కొట్టుడు కొట్టడం స్పెషాలిటీ. సంవత్సరమంతా వారు తమ మీద వేసిన జోకులకూ సెటైర్లకూ, టీజింగులకు ఆరోజు కసి తీర్చుకుంటారన్న మాట. ఇది కేవలం కుటుంబమంతా తమ విభేదాలను మర్చిపోయి, కలిసి మెలసి జీవించడనికి చేసుకునే పండగ అని, ఇది అనాదిగా వస్తున్న సాంప్రదాయమనీ చెబుతున్నారు. విశేషమేమిటంటే, లాఠ్ మార్ హోళీ లా ఇక్కడ మగవారు ఢాలు లాంటివి తెచ్చుకోరు. ఇదండీ హోళీ విశేషం.





రంగులొదిలించుకోండి ఇలా..

రంగుల పండగ హోళీ వస్తోందంటే చిన్నారుల నుంచి పెద్ద వాళ్ల వరకు హడావిడి అంతా ఇంతా కాదు. ఎక్కడెక్కడో ఉం డే బంధువులు, స్నేహితులు ఒకదగ్గర చేసి కలిసి రంగులతో ఆడుకోవడం చాలా సరదాగానే ఉంటుం ది. రంగులు జల్లుకోవటం వరకు బాగానే ఉంటుంది కానీ హోళీ అనంతరం చర్మానికి, జుట్టుకి అంటుకున్న రంగులు పెట్టే ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. అందుకే చాలా మంది ఇంట్లో కుటుంబమంతా హోళీ ఆడుకుంటుం టే తాము మాత్రం గతంలో పాల్గొన్న సంబరాలను గుర్తు చేసుకుంటూ, చర్మం గురించి బాధపడుతూ ఉంటారు.

హోళీలో వాడే కఠినమైన రంగులు,చర్మాన్ని మరియు జుట్టుని పొడి బార్చి, పొరలుబారేలా చెస్తాయి. అది జరగకుండా ఉండటానికి కొన్ని చిట్కాలు ఉన్నాయి. హోళీ రంగులు మీ ముఖానికి కొన్ని రోజులు అంటుకొని ఉంటాయి.కానీ మా చిట్కాల వలన చాల తక్కువ రంగు మిగులుతుంది.ప్రాకృతిక మరియు మూలికాపరమైన రంగులు ఎక్కువ సేపు చర్మం మీద ఉండటం మంచి ఆలోచనే కానీ వర్ణరసాయ నాలు కలిసిన ఈ కృత్రిమ రంగులు కాదు.వాటిలో ఎక్కువ శాతం రసాయనాలు ఉండటం వలన, అవి మన ముఖంలో మెరువుని తొలగించడమే కాకుండా, దద్దుర్లకి మరియు చర్మం పగిలిపో డానికి కూడా కారణం కావచ్చు. కనుక ప్రకృతి సంబంధిత మరియు సహజ సిద్దమైన రంగులు వాడటానికి ప్రయత్నించండి. హోళీ తదుపరి మీ చర్మంపై రంగులలో ఉండే రసాయనాలు ఇబ్బందులు పెట్టకుండా చూసుకోవాటానికి ఇవి తప్పని సరిగా పాటించాల్సి ఉంటుంది.

దుస్తులు : మీ శరీరాన్ని ఎంత కుదిరితే అంత కప్పుకోండి.ఇది రంగులు మీ శరీరాన్ని నేరుగా తాకకుండా కాపాడుతుంది.సినిమాల్లో చిన్న చిన్న బట్టలు వేసుకోని హోళీ ఆడటం మనం చూస్తాం.ఇది సరైంది కాదు, ఎందుకంటే శరీరంలో చాల భాగా లు కఠినమైన రంగులకి బహిర్గతం అవుతాయి.పల్చగా ఉండే, పొడుగు చేతుల బట్ట లు, కుదిరితే కాటన్ ఫాబ్రిక్ వి వేసుకోండి.

ఆయిల్ : హోళీ ఆడడానికి వెళ్ళే ముందు, ఒంటికి నూనె రాసుకోని వెళ్ళండి.బయటకు కనిపించే భాగాలకే కాకుండా శరీరంలో అన్ని భాగాలకి రాసుకోని వెళ్ళండి.ఇది చర్మాన్ని జిడ్డుగా చేసి ఏ రంగు లోపలికి వెళ్ళకుండా కాపాడుతుంది.ఈ నూనె చర్మానికి, ఆ కఠినమైన రంగులకి ఒక అడ్డంకిలా పనిచేస్తుంది.ఈ చిట్కాని వాడి చూడండి,మీ ముఖం మరియు చర్మానికి ఉన్న రం గులు అతితక్కువ సమయంలో వెంటనే పోతాయి.కొబ్బరి నూనె, ఆలివ్ నూనె లంటి మంద పాటి నూనెలు మీ చర్మంలో కరగవు కాబట్టి అవి సూచిస్తాం. పెట్రోలియం జెల్లీ కొంచెం మందంగా మీ పెదాల మీద రాసుకోండి, రంగులు మీ పెదాల కింద లోపలి పొరల్లో కి చొచ్చుకు పోకుండా కాపడుతుంది.నూనె చేరలేని మెడ వెనుక,చెవుల మధ్య లో,వేళ్ళ మధ్య వంటి ప్రదేశాలకి పెట్రోలియం జెల్లీ రాయాలని గుర్తుం చుకోండి.పెట్రోలియం జెల్లీకి ఉండే మందపాటి స్వభావం వలన,హోళీ ఆడటానికి బయటకు వెళ్ళేప్పుడు లిప్ బాం కంటే ఇదే వాడటం మంచిది.

సన్ స్క్రీన్స్ : మీ శరీరం అంత బట్టలతో కప్పి ఉంది కదా అని, సన్ స్క్రీన్ రాయడం మానద్దు.హోళీ సమయంలో చర్మం నల్లబడటం చాలా సులభం.ఎస్ పి ఎఫ్ ఉన్న ఉత్పత్తి వాడండి మరియు నూనె రాసే ముందు ఇది రాయాలని గుర్తుంచుకోండి, ఎందుకం టే నూనెలు సన్ స్క్రీన్ ని చర్మం పీల్చుకోకుండా నిరోధిస్తాయి.ఉత్తమమైన ఫలితాల కోసం ఎస్ పి ఎఫ్ 30 ఉన్న ఉత్పత్తి మాత్రమే వాడండి. సన్ స్క్రీన్ మరియు నూనే రాసే ముందు ఖచ్చితంగా మొహం శుభ్రంగా ఉండేలాగా చూసుకోండి,ఎందుకంటే ముందర నుంచి దుమ్ము,మట్టి ఉన్న చర్మం,శుభ్రంగా ఉన్న చర్మం కంటే ఇంకా నష్టం కలిగిస్తుంది. సన్ స్క్రీన్ మరియు నూనే రాసే ముందు ఖచ్చితంగా మొహం శుభ్రంగా ఉండేలాగా చూసుకోండి,ఎందుకంటే ముందర నుంచి దుమ్ము,మట్టి ఉన్న చర్మం, శుభ్రంగా ఉన్న చర్మం కంటే ఇంకా నష్టం కలిగిస్తుంది.

సబ్బులు వాడొద్దు

రంగులని తీసేయడానికి సబ్బులు వాడటం అంత మంచిది కాదు,ఎందుకంటే సబ్బులు, రంగుల తో బాధ పడుతున్న చర్మాన్ని ఇంకా కఠినత్వానికి గురిచేస్తాయి.సబ్బులో ఉండే ఆల్కలీన్ మీ శరీరాన్ని ఇంకా ఎ ం డ ి



బారుస్తుంది. మొదటి గా ముఖం మీద రంగులకి ఏదైనా శుభ్రపరిచే నూనె కానీ బాంతో కానీ కడగాలి. శుభ్ర పరిచే నూనెలు , బాలు చర్మానికి ఏ హానీ జరగకుం డా ,భారీ మేకప్ తీయడానికి వాడ తారు. చర్మంలోని నూనె జిడ్డుతనం పోకుండా,మీ ముఖం నుంచి రంగులని తీసేస్తుంది. ముఖం మీద ఎక్కువ సేపు రంగులు ఉండి పోవడం చిరాకుగానే ఉంటుంది, కానీ చర్మం పొర లు ఊడేలాగా రుద్దకండి. ఎందుకంటే ఈ సమ యం లో చర్మం అసలే సున్నితం గా ఉంటుంది.చర్మం మీద నుంచి రంగులుపోయేదాకా ,శుభ్రపరిచే నూనెలు బాం లు వాడండి. శరీరం అంతా ఉండే చర్మానికి తేమ చాలా అవసరం.హైయలురోనిక్ ఆమ్లం ఉండే ముఖ క్రీముని వాడండి,ఎందుకంటే దానిలోని యాసిడ్ పర్యావరణంలోని తేమని పీల్చుకొని, చర్మంలోకి పంపిస్తుంది.రంగులు చర్మాన్ని పొడిబార్చడం వలన, ఎంత తేమ వీలైతే అంత చర్మానికి అవసరం. మీ శరీరం మీద ఉన్న చర్మానికి ఎక్కువ తేమకోసం, షియా బటర్ మరియు కోకో వెన్న ఉన్న మాయిశ్చరైజర్ వాడండి, ఎందుకంటే అవి మీ చర్మాన్ని అత్యంత తేమగా ఉంచుతాయి.

మీ చర్మం తిరిగి యథాతథ స్థితికి వచ్చి తేమని వెనక్కు తెచ్చుకోనివ్వాలి. మీరు రోజు చేసుకోనే సాధారణ పనులు అన్ని చేసుకుంటునే, రంగులను పూర్తిగా తొలగించుకొనేలా చూడాలి. లేని

cinema@suryaa.com

సూర్య సినిమా

మార్చి 6న మజా రానున్నది!



సూపర్‌స్టార్ మహేష్‌బాబు, సూపర్ డైరెక్టర్ కొరటాల శివ కాంబినేషన్‌లో శ్రీమతి డి.పార్వతి సమర్పణలో డి.వి.వి. ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై స్టార్ ప్రొడ్యూసర్ దానయ్య డి.వి.వి. నిర్మిస్తున్న భారీ చిత్రం 'భరత్ అనే నేను'. ఈ చిత్రం ఏప్రిల్ 20న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతున్న విషయం తెలిసిందే. కాగా, ఈ చిత్రానికి సంబంధించి 'ది విజన్ ఆఫ్ భరత్'ను మార్చి 6న విడుదల చేయనున్నారు!!

సినిమాలకు సెలవు

సాధారణంగా సెలవు వచ్చిందంటే చాలు జనాలు సినిమా థియేటర్లకు బారులు తీస్తారు! అయితే అలాంటి సినిమాలు ఇప్పుడు సెలవు తీసుకుంటున్నాయి!!

మార్చి 2 నుంచి సౌతిండియా వ్యాప్తంగా దక్షిణ భారత చలన చిత్ర పరిశ్రమ జాయింట్ యాక్షన్ కమిటీ థియేటర్లలో సినిమాల నిలిపివేతకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్లు (డిఎస్‌పి) అధికమొత్తంలో ధరల వాత వేయడం వల్ల నిర్మాతలు, పంపిణీదారులకు భారం తప్పడం లేదన్నది వాదన.. డిఎస్‌పీలు థియేటర్లను గుప్పిట్లో పెట్టుకుని కాంట్రాక్టుల పేరుతో భారీ మొత్తాల్ని గుంజుతున్నారన్న అభియోగంతో బంద్‌కు జేగంట మోగింది. ఇప్పటికే పలుమార్లు డిజిటల్ సర్వీస్ ప్రొడైడర్ల యాజమాన్యలతో దక్షిణ భారత చలన చిత్ర పరిశ్రమ జాయింట్ యాక్షన్ కమిటీ చర్చలు జరిపినా విఫలమవ్వడంతో సమరశంఖం పూరించారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం హైదరాబాద్ ఫిల్మ్ ఛాంబర్‌లో తెలుగు ఫిల్మ్ ఛాంబార్ ఆఫర్ కామర్స్ డిజిటల్ కమిటీ చైర్మన్ దామోదర్ ప్రసాద్, సెక్రటరీ ముత్యాల రామదాసు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు.

తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ ముత్యాల రామదాసు మాట్లాడుతూ.. 'మార్చి 2 నుంచి థియేటర్లలలో సినిమా ప్రదర్శనను నిలిపివేస్తున్నాం. రెండు నెలల నుంచి డిజిటల్ ధరలు భయంకరంగా పెంచేశారు. ఈ నేపథ్యంలో జాయింట్ యాక్షన్ కమిటీ ఒకటి ఏర్పాటు చేశాం. కమిటీ చైర్మన్‌గా డి.సురేష్‌బాబు, కన్వీనర్‌గా పి.కిరణ్ బాధ్యతలు తీసుకున్నారు. దీనికి ముందు ఆరు సంవత్సరాల నుంచి సురేష్‌బాబు, సి.కల్యాణ్, ఎన్. వి ప్రసాద్ తదిత రులంతా కలిసి పోరాటం చేసినా డిజిటల్ యాజమాన్యాలు దిగిరాలేదు. చివరికి సమావేశాలకు సైతం గౌర్హాజరయ్యేవారు. ఇలాంటి పరిస్థితుల్లోనే జాయింట్ యాక్షన్ కమిటీ (సౌత్ లో ఫిల్మ్ ఇండస్ట్రీ) ఏర్పాటు చేశాం. దాని ఆధ్వర్యంలో హైదరాబాద్, చైన్నై, బెంగుళూరులో డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్ల యాజమన్యాలతో పలు దఫాలు చర్చలు జరిపాం. అవి విఫలమయ్యాయి. అలాగే తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ దృష్టికి ఈ విషయం తీసుకెళ్లాం. ఆయన కూడా సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వం తరువున ఎల్లవెళలా సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. మా పోరాటానికి ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో ఉన్న అన్ని థియేటర్ల యాజమాన్యాలు పూర్తిగా మద్దతునిచ్చాయి. నిర్మాతలు, ఎగ్జిబిటర్లు, పంపిణీదారులు అంతా ఒకే తాటిపైకి వచ్చి పోరాటం చేయడానికి సిద్ధమయ్యాం. థియేటర్ల నిలిపివేత అన్నది ఎన్ని రోజులు కొనసాగుతుందో చెప్పలేం. మా పోరాటానికి ప్రేక్షకులకు కూడా సహకరిస్తారని కోరుకుంటున్నాం' అని అన్నారు.

తెలుగు ఫిల్మ్ ఛాంబార్ ఆఫర్ కామర్స్ డిజిటల్ కమిటీ చైర్మన్ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ.. 'ఇప్పటివరకూ జరిగిన సమావేశాల్లో ప్రధానంగా మూడు అంశాలపై చర్చలు జరిగాయి. 1) వి.పి.ఎఫ్ ఛార్జెస్ కట్టేది లేదని.. 2) రెండు సినిమా ట్రయిలర్స్ ఫ్రీగా టెలికాస్ట్ చేయాలని. 3) కమర్శియల్ యాడ్లు 8 నిమిషాల నిడి కంటే ఎక్కువ ఉండకూడదనే నిబంధనలను వాళ్ల ముందుంచాం. వరల్డ్ వైడ్ వి.పిఎస్ ఛార్జెస్ 5 ఏళ్లు మాత్రమే అనుకున్నాం. తర్వాత పూర్తిగా నిషేధించాలని ముందుగా అనుకున్నాం. కానీ ఇప్పటికి అదే విధానం కొనసాగుతోంది. దీనిపై జరిగిన చర్చలన్నీ విఫలమయ్యాయి. క్యూబ్‌కు సంబంధించిన ఓ వ్యక్తి అయితే చివరి సమావేశంలో 'ఆల్ ది బెస్ట్ టు ఇండస్ట్రీ' అంటూ వ్యంగ్యంగా మాట్లాడి అంతమంది పెద్దల ముందే లేచి వెళ్లిపోయాడు. మా సినిమా ఇండస్ట్రీ మీద ఆధారపడి బ్రతికే వ్యక్తే అలా మాట్లాడడం ఎంతవరకూ సంస్కారమో అతనికే తెలియాలి. ఇక ఉపేక్షించేది లేదు. దక్షిణాది అన్ని చలన చిత్ర పరిశ్రమల నుంచి పూర్తిగా మద్ధతు లభించింది. మార్చి 2 నుంచి సినిమా ప్రదర్శనలను నిలిపివేయడానికి నిర్ణయం తీసుకున్నాం. కావున ప్రేక్షకులంతా సహకరించాలని కోరుకుంటున్నాం' అని అన్నారు!!

దండుపాళ్యం-4లో ఆ అంశాలు దట్టిస్తున్నాం!

ఇగోల వల్ల 'దండుపాళ్యం-2'లో కొన్ని తప్పులు దొర్లాయి!!



వెంకట్ మూవీస్ బ్యానర్‌పై కె.టి.నాయక్ దర్శకత్వంలో వెంకట్ నిర్మిస్తున్న చిత్రం 'దండుపాళ్యం 4'. ఈ సినిమా షూటింగ్ మార్చి 8న ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో..

నిర్మాత వెంకట్ మాట్లాడుతూ.. 'దండుపాళ్యం పార్ట్-1, పార్ట్2లను తెలుగు ప్రజలు ఆదరించారు. వారిచ్చిన ప్రోత్సాహంతో 'దండుపాళ్యం-4'ను ప్రారంభించాం. దర్శకుడు కె.టి.నాయక్ మంచి ఇంటెలిజెంట్.. హార్డ్‌వర్కర్. ఈయనకు క్రైమ్ జోనర్‌లో సినిమాలు చేయాలంటే చాలా ఇష్టం. ఆయన ఎలా దండుపాళ్యం 4 చేయవచ్చో చెప్పిన తీరు నాకు నచ్చింది. మార్చి 8న సినిమా షూటింగ్ స్టార్ట్ అవుతుంది. దండుపాళ్యం4లో రెండు గ్యాంగ్‌లుంటాయి. మొదటి రెండు పార్ట్స్‌లో నటించిన నటీనటులతో పాటు వేరే గ్యాంగ్ కూడా ఇందులో కనపడుతుంది' అన్నారు.

దర్శకుడు కె.టి.నాయక్ మాట్లాడుతూ- 'నేను నిజామాబాద్ ఆర్మూర్‌లో పుట్టి పెరిగాను. కానీ కర్ణాటకలో స్థిరపడ్డాను. నాపై పెట్టిన బాధ్యతలను 100 శాతం నేరవేరుస్తాను' అన్నారు.

ముఖ్య అతిధిగా విచ్చేసిన హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ- 'నా సినిమాల్లో కూడా మహాత్మ 2. పెళ్లి సందడి 2 వంటి సినిమాలు చేయాలని చాలా మంది అనుకున్నారు. ఇక దండుపాళ్యంకు ఉన్న క్రేజ్... ముందు విడుదలైన సినిమాలు ఎంత పెద్ద సక్సెస్‌ను సాధించాయో అందరికీ తెలిసిందే. నిజంగా జరిగిన ఘటనల ఆధారంగా చేసిన సినిమాలు ఇవి. దండుపాళ్యం 4 పెద్ద విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను' అన్నారు.



ప్రేమికుడు వస్తున్నాడు

రాజ్‌తరుణ్-దిల్‌రాజు కాంబినేషన్‌లో 'అలా ఎలా' ఫేమ్ అనీష్ కృష్ణ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'లవర్'. ఈ చిత్రం ద్వారా రిద్ధి కుమార్‌ని హీరోయిన్‌గా పరిచయం చేస్తున్నారు. సమీర్‌రెడ్డి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. ప్రవీణ్ పూడి ఎడిటింగ్ చేస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరువుకుంటోన్న ఈ సినిమాను జూన్ 14న విడుదల చేయడానికి నిర్మాత దిల్‌రాజు సన్నాహాలు

నిండైన నివాళి!

తరలి వచ్చిన తారాలోకం

బారులు తీరిన అభిమాన జనం















ఒక సూపర్‌హిట్ సినిమాలోని ట్విస్టులను తలపిస్తూ. అడుగడుగునా ఉత్కంఠ రేకెత్తిస్తూ వచ్చి.. చివరికి విగతజీవిగా ముంబయి చేరుకున్న శ్రీదేవిని కడసారి చూసేందుకు ఆమె అభిమానులు పోటెత్తారు. టాలీవుడ్, బాలీవుడ్‌కి చెందిన తారాలోకం తరలి వచ్చింది.

ఇంతకుముందే కోలీవుడ్ సూపర్‌స్టార్స్ రజనీ కాంత్, కమల్‌హాసన్ అనిల్ కపూర్ నివాసానికి వచ్చి శ్రీదేవి మరణం పట్ల కపూర్ ఫ్యామిలీకి సంతాపం తెలియజేశారు.

వేలాదిగా వచ్చిన అభిమానులకు కంట్రోల్ చేయడం ఒక దశలో పోలీసుల వల్ల కాలేకపోయింది. తమ ఆరాధ్య దేవతను కడసారి వీడ్కోలు పలికేందుకు తమ పనులన్నీ మానుకొని గంటల తరబడి నిరీక్షించిన అభిమాన జనంతో అనిల్ కపూర్ ఇంటి పరిసరాలన్నీ కిక్కిరిసిపోయాయి.

శ్రీదేవి ఆకస్మిత మృతి చెందిందన్న వార్త తెలిసినప్పటి నుంచి షూటింగ్స్ అన్నీ బంద్ చేసుకొన్న చిత్ర ప్రముఖులు అనిల్ కపూర్ ఇంటికి వచ్చి.. శ్రీదేవి అంతిమ సంస్కారంలో పాల్గొన్నారు.

చిరంజీవి, వెంకటేష్, ప్రకాష్‌రాజ్ వంటివారు టాలీవుడ్ నుంచి హాజరు కాగా.. సల్మాన్‌ఖాన్, అజయ్ దేవగన్-కాజల్, షాహిద్ కపూర్, అర్బాజ్‌ఖాన్, అక్షయ్‌కుమార్, జాన్ అబ్రహాం, వివేక్ ఒబరాయ్, జితేంద్ర, సంజయ్‌లీలా భన్సాలీ, హేమమాలిని, దీపిక పదుకొనె, టబు, మాధురి దీక్షిత్, ఐశ్వర్య రాయ్, సుస్మితాసేన్, సోనమ్ కపూర్ తదితర బాలీవుడ్ ప్రముఖులు శ్రీదేవికి నివాళులర్పించారు.

శ్రీదేవి భౌతికంగా దూరమై అయిదు రోజులవుతున్నప్పటికీ ఆమె అభిమానులు ఆ షాక్ నుంచి ఇంకా తేరుకోలేకపోతున్నారు.

శ్రీదేవి మరణం ఒక మిస్టరీ అంటూ మీడియాలో వెలువడిన కథనాలపై ఖిన్నులైన అభిమానులు ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్ధనలు చేశారు.


శ్రీదేవి అంతిమ సంస్కారానికి మహారాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. శ్రీదేవికి గల ఫ్యాన్ ఫాలోయింగ్‌ని కరెక్ట్‌గా అంచనా వేసి, అవాంఛనీయ సంఘటనలేవీ చోటు చేసుకోకుండా అధికారులను అప్రమత్తం చేసింది.

అంతిమ వీడ్కోలులో పాలుపంచుకొన్న అభిమానులకు, అతిరథమహారధులకు బోనీ కపూర్ కృతజ్ఞతలు తెలియజేశారు!!































మరి 20 ఏళ్లలో అరుణ గ్రహంపైకి మానవులు

హ్యూస్టన్ : అరుణ గ్రహంపై మానవ జీవనానికి సాధ్యాసాధ్యాలను తెలుసుకునేందుకు నాసా, ఇస్రో వంటి అంతరిక్ష పరిశోధన సంస్థలు ఇప్పటివరకు ప్రయోగాలు చేపట్టాయి. ఇవన్నీ మానవరహితమైనవి. అయితే వచ్చే 20 ఏళ్లలో మానవులు అంగారక గ్రహంపై అన్వేషణలు సాగించగలరని బ్రిటిష్ వ్యోమగామి టిమ్ పీక్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మిస్టర్ మస్క్‌కు చెందిన స్పేస్ ఎక్స్ సంస్థ ఈ నెల మొదట్లో 'ఫాల్కన్ హెవీ' పేరుతో చేపట్టిన భారీ రాకెట్ ప్రయోగం విజయవంతమైన నేపథ్యంలో ఆయన ఈ మేరకు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ప్రయోగం సక్సెస్ కావడం ద్వారా అంతరిక్ష పరిశోధనల్లో ఓ నూతన శకం ఆవిష్కృతమైందని మేజర్ పీక్ అన్నారు. ఫాల్కన్ హెవీ రాకెట్‌ను ఫ్లోరిడాలోని కేప్ కనావెరాల్ నుంచి ఈ నెల మొదట్లో విజయవంతంగా ప్రయోగించిన సంగతి తెలిసిందే. 2030 ఆఖర్లో అంగారక గ్రహంపై మనుషులు కాలు మోపే అవకాశముందని ప్రభుత్వ అంతరిక్ష ప్రయోగ సంస్థలు అంచనా వేశాయని, అయితే, ఫాల్కన్ హెవీ ఎయిర్‌క్రాఫ్ట్ వల్ల ఆ శుభతరుణం అంత కన్నా ముందే సాధ్యం కాగలదని ఆయన అంటున్నారు. మరో వైపు అంగారక గ్రహంపైకి మానవసహిత ప్రయోగాల కోసం పలు దేశాల అంతరిక్ష పరిశోధన సంస్థలు సంయుక్తంగా చేపడుతున్న 'డీప్ స్పేస్ గేట్‌వే (డీఎస్‌జీ)' అంతరిక్ష కేంద్రం ప్రాజెక్టు కూడా రోదసిలో భవిష్యత్‌లో మానవ పరిశోధనలకు కీలకం కానున్నదని ఆయన అన్నారు. డీఎస్‌జీ నిర్మాణ పనులు బహుశా 2022లో మొదలయ్యే అవకాశముందని ఆయన భావిస్తున్నారు.

శ్రీదేవికి అభిమానుల తుది వీడ్కోలు

ఆ పాట అంత్యక్రియలకు కూడా పనికొస్తుందని అనుకోలేదు

ముంబయి : తన అభిమాన నటి శ్రీదేవి మరణం తాలూకు విషాదం నుంచి దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ఇంకా బయటకు రాలేకపోతున్నారు. తాజాగా శ్రీదేవిని ఉద్దేశిస్తూ మరో ట్వీట్ చేశారు. 'గోవిందా గోవిందా' సినిమాలో 'అమ్మ బ్రహ్మ దేవుడో... కొంప ముంచినావురో' అంటూ నాగార్జున పాడే పాట... శ్రీదేవిని కీర్తించడంలో అత్యున్నతమైనదని అన్నారు. శ్రీదేవిని పుట్టించినందుకు బ్రహ్మను కీర్తిస్తూ పాడే పాట అది. అయితే, అదే పాటను అంత్యక్రియలకు కూడా వాడతారనే విషయాన్ని తాను ఎన్నడూ ఊహించలేకపోయానని అన్నారు. అంతకు ముందు నాగార్జున కూడా ఓ ట్వీట్ చేశారు. 'అనుకున్నామని జరగవు అన్నీ... అనుకోలేదని ఆగవు కొన్ని..' అని ట్విట్టర్ ద్వారా వ్యాఖ్యానించారు.



దర్శకుడు రామ్ గోపాల్ వర్మ శ్రీదేవి గురించి ట్వీట్లు చేస్తూ ఆమెకు నివాళులు అర్పిస్తున్నారు. సినీ రచయిత లక్ష్మీ భూపాల్ రాసిన శ్రీదేవికి వీడ్కోలు లేఖను వర్మ తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశారు. బాల్యం నుంచే శ్రీదేవి చాలా కోల్పోయిందని అందులో ఉంది. 'నాలుగేళ్ల వయసు నుంచే బాల్యాన్ని కోల్పోయావ్, అమ్మానాన్నలని బిడ్డల్లా పోషించావు. 16 ఏళ్ల వయసులోనే కృతిమ వెలుగుజిలుగుల మధ్య సున్నితత్వాన్ని కోల్పోయావ్. నీ కోసం నీవెప్పుడూ బతకలేదనే విషయాన్ని కూడా మర్చిపోయావ్. వచ్చే జన్మలో అయినా నీవు నీ కోసం పుట్టమ్మా' అని రాసిన ఆ లేఖ అందర్నీ కన్నీరు పెట్టిస్తోంది. 'అమ్మా శ్రీదేవి' అంటూ అతిలోక సుందరిని అందులో సంబోధించారు.

'గుడ్‌బై మై ఫ్రెండ్' : హేమమాలిని భావోద్వేగం




బాలీవుడ్ ప్రముఖ నటి, బీజేపీ ఎంపీ హేమమాలిని భావోద్వేగానికి లోనయ్యారు. హఠాన్మరణం చెందిన శ్రీదేవి భౌతికకాయానికి నివాళులు అర్పించేందుకు వచ్చిన ఆమె దాదాపు కంటతడి పెట్టుకున్నారు. 'మరణం లోనూ నిర్మలంగా ఎరుపు చీరలో చాలా అందంగా కనిపిస్తూ శ్రీదేవి పవళిస్తోంది' అంటూ హేమ భావోద్వేగంతో నిండిన ట్వీట్ చేశారు. శనివారం శ్రీదేవి అకాల మరణం చెందిన విషయం తెలిసిందే. తొలుత గుండెపోటుతో చనిపోయారని చెప్పినా బాత్ టబ్‌లో పడి ఆమె ఊపిరి ఆడక చనిపోయారని దుబాయి పోలీసులు, ఫోరెన్సిక్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ తేల్చేసిన విషయం విదితమే. ప్రస్తుతం ఆమె అంతిమయాత్ర కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే కడసారి ఆమెను చూసేందుకు హేమమాలిని వచ్చారు. 'నా నివాళులు అర్పించాను. మొత్తం చిత్ర పరిశ్రమ అక్కడే శోకసంద్రంలో మునిగిపోయి ఉంది. అది ఆమెకు ఉన్న తేజస్సు, ఆమె నటించిన చిత్రాల మ్యాజిక్, ఎర్ర చీరలో ఆమె చాలా అందంగా కనిపిస్తూ అక్కడ ప్రశాంతంగా పవళిస్తోంది. ఏర్పాట్లు అన్నీ చాలా బాగా చేశారు. గుడ్‌బై మై డియర్ ఫ్రెండ్' అని హేమమాలిని ట్వీట్ చేశారు.

ముంబయిలో ల్యాండ్ అయిన చిరంజీవి , శ్రీదేవి చివరి చూపులకు ఐశ్వర్యరాయ్, సుస్మితాసేన్, రానా, మాధురి



తాను ఎంతో అభిమానించే శ్రీదేవిని కడసారి చూసేందుకు మెగాస్టార్ చిరంజీవి ముంబయి వెళ్లారు. బుధవారం ఉదయం ఆయన ముంబయి విమానాశ్రయంలో ల్యాండ్ అయ్యారు. అక్కడి నుంచి నేరుగా సెలెబ్రేషన్స్ క్లబ్‌కు బయలుదేరారు. మరో వైపు, శ్రీదేవిని కడసారి చూసేందుకు సినీ ప్రముఖులు భారీ ఎత్తున తరలి వస్తున్నారు. మాధురీ దీక్షిత్, ఐశ్వర్యారాయ్, సుస్మితాసేన్, రానా క్లబ్‌కు చేరుకున్నారు. మధ్యాహ్నం శ్రీదేవి అంతిమయాత్ర జరగనుంది. ఈ కార్యక్రమంలో సినీ ప్రముఖులు భారీ ఎత్తున పాల్గొనే అవకాశం ఉంది.



ఇటువంటి ప్రశ్నలు అడగడం మీడియా విధి



సినీ నటి శ్రీదేవి దుబాయిలోని హోటల్‌లో బాత్ టబ్‌లో పడి మృతి చెందిన ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్న విషయం తెలిసిందే. 'బాత్ టబ్‌లో పడితే ఎలా చనిపోతారు? ముందు గుండెపోటు వచ్చిందని ఎందుకు చెప్పారు?' అంటూ మీడియా అడుగుతున్న ప్రశ్నల పట్ల బాలీవుడ్ నటుడు అన్నూ కపూర్ స్పందించారు. ముంబయిలోని సెలబ్రేషన్ స్పోర్ట్స్ క్లబ్‌లో శ్రీదేవికి ఆయన నివాళులు అర్పించి మీడియాతో మాట్లాడారు. ఇటువంటి ప్రశ్నలు అడగడం మీడియా విధి అని, వాటిని డస్ట్ బిన్‌లో పడేయాలా? వద్దా? అన్నది ప్రజలు నిర్ణయించుకుంటారని అన్నూ కపూర్ వ్యాఖ్యానించారు. కాగా, శ్రీదేవి కుటుంబం చాలా బాధలో ఉందని ఆయన అన్నారు. చిన్న వయసులోనే శ్రీదేవి కుమార్తెలు తమ తల్లిని కోల్పోయారని ఆయన విచారం వ్యక్తం చేశారు.

శ్రీదేవికి అప్పులు కానీ, ఆరోగ్య సమస్యలు కానీ లేవు



శ్రీదేవి చనిపోయిన విషయం తనకు బోనీ కపూర్ స్వయంగా ఫోన్ చేసి చెప్పారని సమాజ్‌వాదీ పార్టీ మాజీ నేత అమర్ సింగ్ తెలిపారు. శనివారం రాత్రి బోనీ తనకు ఫోన్ చేశారని, వదిన చనిపోయిందని చెప్పారని పేర్కొన్నారు. శ్రీదేవి చనిపోయిన విషయం బహుశా తొలుత తనకే ఫోన్ చేసి చెప్పి ఉంటారన్నారు. బోనీ ఆ మాట చెప్పిన తరువాత నోట మాట రాలేదని, షాక్‌కు గురయ్యానని ఆయన తెలిపారు. శ్రీదేవికి ఎటువంటి ఆరోగ్య సమస్యలూ లేవని, ఆమెకు అప్పుల బాధలు కూడా లేవని పేర్కొన్నారు. ఇది చాలా బాధాకరమైన విషయమని, నిజంగా దురదృష్టకరమని అమర్ ఆవేదన వ్యక్తం చేశారు. అమర్ సింగ్, శ్రీదేవి కుటుంబాలకు ఏళ్లుగా మంచి అనుబంధం ఉంది. అమర్ సింగ్ ఇంట్లో ఏ శుభకార్యం జరిగినా శ్రీదేవి కుటుంబం ఉండాల్సిందే. ఇరు కుటుంబాల మధ్య అంత స్నేహ బంధం ఉంది. శ్రీదేవి మరణ వార్త తెలిసినప్పుడు ఆయన షాక్‌కు గురయ్యారు. కాగా, దుబాయి ప్రాసిక్యూషన్ అధికారుల అనుమతి అనంతరం ప్రత్యేక విమానంలో శ్రీదేవి పార్థివ దేహాన్ని ముంబయి తరలించారు. అభిమానుల సందర్శనార్థం సెలబ్రేషన్స్ స్పోర్ట్స్ క్లబ్‌లో ఆమె భౌతిక కాయాన్ని ఉంచారు. మధ్యాహ్నం 2 గంటలకు అంతిమ యాత్ర ప్రారంభమైంది.

శ్రీదేవిని కడసారి చూడలేకపోతున్నందుకు బాధగా ఉంది



శ్రీదేవిని కడసారి చూసేందుకు రాలేకపోతున్నందుకు తాను చాలా బాధపడుతున్నానని ప్రముఖ బాలీవుడ్ నటి ప్రీతీ జింటా ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ పోస్ట్ చేసింది. తాను రాలేకపోవడానికి గల కారణాన్ని ఈ పోస్ట్‌లో వివరించింది. 'శ్రీదేవికి అంతిమ వీడ్కోలు చెప్పేందుకు దాదాపు అందరూ ముంబయికి వెళ్లారని నాకు తెలుసు. ఈ భూగోళానికి మరో వైపున నేను ఉన్నాను. ఇప్పుడు అర్ధరాత్రి సమయం. నాకు నిద్ర పట్టడం లేదు. నా చిన్ననాటి జీవితంలో భాగమైన, మై ఐకన్ శ్రీదేవి వెళ్లిపోతోంది. కాలి బూడిద కాబోతోంది. నా కళ్లు మూసుకుంటే హవా హవాయి నన్ను చూసి చిరునవ్వులు చిందిస్తోంది. ఆమె ఎప్పటికీ నా మనసులో ఉంటుంది. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నా. ఆమెకు గుడ్‌బై చెప్పలేకపోతున్నందుకు చాలా బాధ పడుతున్నాను. శ్రీదేవి మరణంపై మీడియా చేస్తున్న సర్కస్ చూసి ఇంతలా దిగజారిపోతున్న వారిని చూసి కోపం, బాధ తన్నుకు వస్తున్నాయి. శ్రీదేవీ ఎప్పటికీ ధ్రువ తారే. ఆమె ఎప్పటికీ నా హవా హవాయినే. ఐ లవ్ యూ శ్రీదేవి!' అని ప్రీతి జింటా ఆవేదన వ్యక్తం చేసింది.

శ్రీదేవికి స్థానికుల నివాళి : హోలీ వేడుకలు రద్దు



ముంబయిలో శ్రీదేవి నివాసం ఉండే గ్రీన్ ఏకర్స్ ప్రాంత వాసులు తమ అభిమాన నటికి నివాళి అర్పించారు. శ్రీదేవి మృతికి సంతాపంగా మార్చి 2న హోలీ వేడుకలను రద్దు చేస్తూ గ్రీన్ ఏకర్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. 'మా సభ్యురాలు శ్రీదేవి విషాద మరణం నేపథ్యంలో, తన నటనతో మాకు వినోదాన్ని పంచిన ఆమె పట్ల గౌరవ సూచకంగా మార్చి 2న హోలీ వేడుకలను రద్దు చేయాలని నిర్ణయించాం. దీనితో ఆ రోజు సంగీతం, రెయిన్ డ్యాన్స్, రంగు నీళ్లు చిమ్ముకోవడాలు వంటివి ఏవీ ఉండవు' అని సొసైటీ తన ప్రకటనలో తెలియజేసింది.

శ్రీదేవి పార్థివదేహం త్వరగా స్వదేశానికి చేరుకున్నది ఆ భారతీయుడి వల్లే!

- పోలీసులు, అధికారులతో మాట్లాడి లాంఛనాలు వేగంగా పూర్తి చేసిన అష్రఫ్
- మెకానిక్‌గా పని చేస్తూ సేవా కార్యక్రమాలు
- దుబాయిలో మరణించిన విదేశీయుల దేహాలను తిరిగి పంపేందుకు తోడ్పాటు
- శ్రీదేవి ఘటనలో పేపర్ వర్క్ అంతా చూసుకున్నది ఆయనే



దుబాయి : కోట్లాది మంది హృదయాల్లో స్థానం సంపాదించిన నటి శ్రీదేవి మరణించారన్న వార్త విని అభిమానులెవరూ తట్టుకోలేకపోయారు. ఆమెను కడసారి చూసుకోవాలని ఎదురుచూశారు. కానీ ఆమె మరణించింది దుబాయిలో. పార్థివ దేహాన్ని తిరిగి స్వదేశానికి పంపడానికి ఎన్నో నిబంధనలు, చట్టాలు. అలాంటి పరిస్థితిలో లాంఛనాలన్నీ వేగంగా జరిగేలా తోడ్పడి శ్రీదేవి పార్థివ దేహం త్వరగా ముంబయికి చేరుకోవడానికి సహకరించినది అక్కడి ఓ భారతీయుడు. 44 ఏళ్ల వయసు ఉన్న ఓ మెకా నిక్. అధికారిక పత్రాల్లో ఆయన పేరు అష్రఫ్. పూర్తి పేరు అష్రఫ్ షెర్రీ థమ రాసెరీ. స్వస్థలం కేరళలోని థమరాసెరి. ఇబ్బందుల్లో ఉన్నవారికి సాయం చేయాలన్న మానవతా దృక్పథం నిండుగా ఉన్న మనిషి అష్రఫ్. పొట్టకూటి కోసం దుబాయికి వలస వచ్చి సహజంగానో, ప్రమాదవశాత్తునో ప్రాణాలు వదిలిన విదేశీయుల దేహాలను తిరిగి వారి స్వదేశాలకు పంపేందుకు తోడ్పడుతూ ఉంటారు. దీంతో దుబాయిలో ఎవరైనా విదేశీయులు మరణిస్తే అధికారులు, స్థానికులు ఆయనకు సమాచారం ఇస్తుంటారు. నటి శ్రీదేవి మరణించిన రోజున కూడా ఆయనకు సమాచారం వచ్చింది. వెంటనే తన మెకానిక్ షాపు నుంచి శ్రీదేవి మరణించిన హోటల్ వద్దకు వచ్చారు. పోలీసులు, స్థానిక అధికారులతో మాట్లాడి లాంఛనాలన్నీ వేగంగా జరిగేలా చూశారు. మార్చురీ వద్ద, ఇతర అధికార కార్యాలయాల్లో ఏమేమి వివరాలు ఇవ్వాలి, భౌతిక కాయాన్ని తిరిగి స్వదేశానికి తరలించేందుకు ఏమి చేయాలన్న పేపర్ వర్క్ అంతా స్వయంగా చూసుకున్నారు. చివరిగా ఆసుపత్రి మార్చురీ నుంచి శ్రీదేవి పార్థివ దేహాన్ని అంబులెన్స్‌లో విమానాశ్రయానికి పంపే వరకు అక్కడే ఉన్నారు. శ్రీదేవి మృతి చెందినప్పటి నుంచి తనకు వందలాది మంది జర్నలిస్టులు, అధికారులు ఫోన్లు చేసి వివరాలు అడిగారని, భారతీయ అధికారులు ఫోన్ చేసి అవసరమైన వివరాలు అందజేశారని అష్రఫ్ థమరాసెరీ చెప్పారు. ఆసుపత్రిలో ఉన్న సమయంలో అక్కడ ఉన్న కొందరు తెలుగువారు తనతో మాట్లాడారని, శ్రీదేవి అంటే ఎంత అభిమానమో చెప్పారని వెల్లడించారు. సేవాభావానికి ప్రతీకగా నిలిచిన అష్రఫ్ ఇప్పటి వరకు 38 దేశాలకు చెందిన 4,700 మంది దేహాలను స్వదేశాలకు తిరిగి పంపేందుకు అవసరమైన సహాయాన్ని అందజేశారు. అంత ఎందుకు నటి శ్రీదేవి మరణం నుంచి తిరిగి ముంబయికి పంపే మధ్య సమయంలోనే ఆయన మరి ముగ్గురికి సంబంధించి కూడా రీపాట్రియేట్ (మరణించిన వారి దేహాలను తిరిగి స్వదేశానికి పంపడం) ప్రక్రియకు సహకరించడం గమనార్హం. అష్రఫ్ చేసిన సేవలకు ఎన్నో అవార్డులు కూడా వచ్చాయి. ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా కూడా సత్కారం పొందారు. 'విదేశాలకు వచ్చిన వారికి ఇక్కడ ఏదైనా అయితే ఏమి చేయాలి, ఎవరిని సంప్రదించాలన్నది తెలియదు. వారి బంధువులు, తెలిసినవారు కూడా బాధలో ఉంటారు. అలాంటి వారికి తోడుగా నిలవాలన్నదే నా ఉద్దేశం' అని అష్రఫ్ తెలిపారు.

హోలీ వేడుకల్లో దారుణం



న్యూఢిల్లీ : దేశ రాజధానిలో హోలీ వేడుకలు శ్రుతి మించాయి. హోలీ పేరుతో కొందరు దుండగులు తమపై వీర్యం నింపిన బెలూన్‌లను విసిరివేస్తూ వేధిస్తున్నారని లేడీ శ్రీరామ్ కాలేజ్ విద్యార్థినులు ఫిర్యాదు చేయడం కలకలం రేపింది. ద్రవపదార్థం నిండిన బెలూన్‌ను తనపై కొందరు విసిరివేశారని, అది తన దుస్తులపై పడిందని ఓ విద్యార్థిని తన ఫ్రెండ్‌తో చెప్పగా, అయితే, అవి రంగు నీళ్లు కాదని, వీర్యమని గుర్తించిన వారు కళాశాల యాజమాన్యానికి ఫిర్యాదు చేశారు. కాగా ఇలాంటి ఘటనలు పలువురు విద్యార్థినులకు ఎదురయ్యాయని కాలేజ్ విమెన్ డెవలప్‌మెంట్ సెల్ విచారణలో వెల్లడైంది. తమపై కొందరు ఇలాంటి బెలూన్లు విసిరారని ముగ్గురు విద్యార్థినులు చెప్పారని కళాశాల వర్గాలు పేర్కొన్నాయి. ఈ ఘటనపై కళాశాల విద్యార్థి సంఘం, కళాశాల అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వేధింపు ఘటనలపై తమకు ఫిర్యాదు చేయాలని విద్యార్థినులకు పోలీసు అధికారులు ఓ మొబైల్ నంబర్‌ను అందుబాటులో ఉంచారు. మరో వైపు విద్యార్థినులపై వేధింపులు నివారించేందుకు అన్ని చర్యలూ తీసుకుంటున్నామని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (విమెన్)ను కలిసి ఫిర్యాదు చేశామని లేడీ శ్రీరాం కాలేజ్ ప్రిన్సిపాల్ చెప్పారు.

గోరఖ్‌పూర్ జైలులో 'హెచ్‌ఐవీ' ఖైదీలు

- 23 మంది విచారణ ఖైదీలకు వైరస్ ఉన్నట్లు వెల్లడి



గోరఖ్‌పూర్ : గోరఖ్‌పూర్ జైలులో దాదాపు 23 మంది ఖైదీలకు హెచ్‌ఐవీ సోకినట్లు గుర్తించామని అధికారులు వెల్లడించారు. ఉత్తర ప్రదేశ్‌లోని ఉన్నావో జిల్లా బంగార్‌మావు తాలూకా పరిధిలోని మూడు గ్రామాల్లో 58 మంది ఈ వ్యాధి బారిన పడినట్లు ప్రకటించిన కొద్దిసేపటికే జైలు ఖైదీలకు కూడా హెచ్‌ఐవీ ఉందన్న విషయం బహిర్గతం కావడం గమనార్హం. హెచ్‌ఐవీ ఖైదీల్లో ఎక్కువ మంది విచారణ ఖైదీలేనని అధికారులు తెలిపారు. గత కొన్ని నెలలుగా జైలులోని ఖైదీలకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే 23 మందికి ఈ వ్యాధి సోకినట్లు గుర్తించారు. యూపీ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (యూపీఎస్ఏసీఎస్) సిబ్బంది పర్యవేక్షణలోనే ఈ పరీక్షలు నిర్వహించామని గోరఖ్‌పూర్ జైలు సూపరింటెండెంట్ రంధానీ మిశ్రా తెలిపారు. హెచ్‌ఐవీ పాజిటివ్ ఉన్నట్లు తేలిన 23 మంది ఖైదీల్లో ఓ మహిళ కూడా ఉందని ఆయన చెప్పారు. వారందరూ ప్రస్తుతం బీఆర్‌డీ వైద్య కళాశాలలోని ఏఆర్‌టీ కేంద్రంలో చికిత్స తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. జైలులోని విచారణ ఖైదీలకు అసలు హెచ్‌ఐవీ సోకడానికి గల కారణాలను మాత్రం చెప్పలేకపోతున్నామని మిశ్రా అన్నారు. మరో వైపు యూపీలోని అన్ని జైళ్లలో ఇలాంటి ఖైదీలను గుర్తించి, సంబంధిత నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయనున్నట్లు జైళ్ల శాఖ ఐజీ ప్రమోద్ కుమార్ మిశ్రా తెలిపారు.

ట్రంప్ అల్లుడికి షాక్



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అల్లుడు జేర్డ్ కష్నర్‌కు గట్టి షాక్ తగిలింది. ఆయన టాప్ లెవల్ సెక్యూరిటీ క్లియరెన్స్‌లో విఫలమయ్యారు. అంటే అమెరికాకు చెందిన అత్యంత కీలకమైన రహస్య సమాచారాలను తెలుసుకునే అనుమతి ఉండదు. ట్రంప్ కుమార్తె ఇవాంక ట్రంప్ భర్త కుష్నర్. 37 ఏళ్ల కుష్నర్ ట్రంప్ యంత్రాంగంలో కీలక వ్యక్తిగా పని చేస్తున్నారు. ట్రంప్‌కు సలహాదారుగా వ్యవహరిస్తున్నారు. అయితే, కుష్నర్ ఉన్నత స్థాయి సెక్యూరిటీ క్లియరెన్స్‌లో విఫలం కావడం చర్చనీయంగా మారింది. ఆయన టాప్ సీక్రెట్/ సెన్సిటివ్ కంపార్ట్‌మెంటెడ్ ఇన్ఫర్మేషన్ తెలుసుకునే అవకాశం కోల్పోయారని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. కానీ వైట్ హౌస్ గానీ, అధ్యక్షుడు ట్రంప్ గానీ దీనిపై స్పందించలేదు. కుష్నర్ ఉన్నత స్థాయి భద్రతపరమైన క్లియరెన్స్‌లో విఫలం కావడం అందరికీ పలు అనుమానాలు కలిగిస్తోంది. వైట్ హౌస్‌లో ఏమి జరుగుతుందోనని అనుకుంటున్నారు. కుష్నర్ మధ్య ప్రాచ్యంలో శాంతి నెలకొల్పేందుకు చర్చలు జరుపుతున్నారు. ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య రాజీ చేసేందుకు ప్రయత్నిస్తున్న వారిలో కుష్నర్ ముఖ్యమైన వారు. అయితే, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వైట్‌హౌస్ పర్యటనకు వచ్చిన కొద్ది రోజుల్లోనే కుష్నర్ విషయంలో ఇలాంటి నిర్ణయం తీసుకోవడం గమనార్హం. అయితే, ఈ మార్పు వల్ల కుష్నర్ పదవిపై ఎలాంటి ప్రభావమూ పడదని అధికారులు చెప్పినట్లు తెలుస్తోంది. ట్రంప్ యంత్రాంగంలోని ప్రముఖ సహాయకుడు రాబ్ పోర్టర్ పూర్తి సెక్యూరిటీ క్లియరెన్స్ లేకుండానే కొన్ని నెలల పాటు పని చేయడంతో వైట్‌హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ జాన్ కన్నొల్లీ క్లియరెన్స్ సిస్టమ్‌లో మార్పులు చేయాలని ఆదేశించారు. ఇటీవల దక్షిణ కొరియాకు వెళ్లిన ఇవాంక ఆ దేశ అధ్యక్షుడు మూన్ జే ఇన్‌తో ఉత్తర కొరియాపై తాజా ఆంక్షల గురించి మాట్లాడారట. దీనితో ఇవాంక ట్రంప్ సెక్యూరిటీ క్లియరెన్స్ కూడా ప్రశ్నార్థకంగానే ఉందని సమాచారం.

శవాలదిబ్బగా మారిన సిరియా

- ఎటు చూసినా మృతదేహాలే
- మొదటి ప్రపంచ యుద్ధాన్ని తలపిస్తున్న వైనం
- గౌటాలో రక్తపుటేరులు పారిస్తున్న సైన్యం
- గాల్లో కలిసిపోతున్న పౌరుల ప్రాణాలు
- మృతుల్లో చిన్నారులు, మహిళలే అధికం
- సమితి భద్రతా మండలి తీర్మానాన్ని తుంగలో తొక్కిన రష్యా




డమాస్కస్ : సిరియాలోని గౌటా నగరం శవాల దిబ్బగా మారింది. గత ఎనిమిది రోజులుగా నగరంలో రక్తం ఏరులై పారుతోంది. పౌరుల్లో కలిసిపోయిన ఉగ్రవాదులను ఏరివేసేందుకు ప్రభుత్వ దళాలు బాంబులతో విరుచుకుపడుతున్నాయి. వైమానిక దాడుల్లో వందలాది ఇళ్లు నేలమట్టమయ్యాయి. ఈ దాడుల్లో ఇప్పటి వరకు కనీసం 540 మంది వరకు ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఈ సంఖ్య 700కు పైనేనని అంతర్జాతీయ సమాజం చెబుతోంది. మృతుల్లో ఎక్కువ మంది ముక్కుపచ్చలారని చిన్నారులు, మహిళలు ఉన్నారు. నిజానికి ఇక్కడ నెల రోజుల పాటు కాల్పుల విరమణ పాటించాలని ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి తిరుగుబాటు దళాలు, సైన్యానికి సూచించింది. రష్యా- సిరియా బలగాలు దానిని తోసిరాజని వైమానిక దాడులతో విరుచుకుపడుతున్నాయి. ప్రస్తుత సిరియా పరిస్థితిపై అంతర్జాతీయ సమాజం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. నిజానికి గౌటా గత ఐదేళ్లుగా ప్రభుత్వ బలగాల అధీనంలోనే ఉంది. అయితే, రష్యా, సిరియా దాడులతో బిక్కచచ్చిపోయిన ఉగ్రవాదులు నగరంలోకి చొచ్చుకువచ్చి పౌరుల్లో కలిసిపోయారు. దీనితో పరిస్థితి మరింత విషమించింది. ఇక ఇక్కడి ప్రజల పరిస్థితి ముందు నుయ్యి, వెనక గొయ్యి చందాన తయారైంది. ఓ వైపు మిలిటెంట్లు, మరో వైపు ప్రభుత్వ బలగాల దాడులతో నలిగిపోతున్నారు. ఇక్కడ ఇంకో ముఖ్య విషయం ఏమిటంటే, ఇటీవల ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి సిరియాలో కాల్పుల విరమణ ఒప్పందాన్ని అమలు చేయాలని తీర్మానం చేసింది. దీనికి రష్యా అనుకూలంగా వోటు వేసింది. అయితే, విచిత్రంగా ఇప్పుడు అదే రష్యా బాంబు దాడులతో విరుచుకుపడుతూ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. గౌటాలో ప్రస్తుతం 3.93 లక్షల మంది చిక్కుకుపోయినట్టు అంచనా. ప్రస్తుతం గౌటాలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. ఎటు చూసినా బాంబులే. ఉండడానికి చోటు లేక, తినడానికి తిండి లేక, పీల్చేందుకు స్వచ్ఛమైన గాలి కూడా లేక ప్రజలు దుర్భర పరిస్థితి అనుభవిస్తున్నారు. పరిస్థితి మొదటి ప్రపంచ యుద్ధాన్ని తలపిస్తోందని జాద్ అనే వైద్యుడు తెలిపారు.

ఎన్‌డీఏకు మాంఝీ గుడ్‌బై



పాట్నా : బీహార్ మాజీ ముఖ్యమంత్రి జితన్ రామ్ మాంఝీ ఎన్‌డీఏతో తెగతెంపులు చేసుకుంటున్నట్టు ప్రకటించారు. హిందుస్థానీ ఆవామ్ మోర్చా (హమ్) బీహార్ పాలక ఎన్‌డీఏ నుంచి వైదొలగి మహా కూటమిలో చేరుతుందని మాంఝీ వెల్లడించారు. మహా కూటమిలో ప్రస్తుతం ఆర్జేడీ, కాంగ్రెస్ ఉన్న సంగతి తెలిసిందే. ఆర్జేడీ నేతలు తేజస్వి యాదవ్, భోలా యాదవ్, తేజ్ ప్రతాప్ యాదవ్ సమక్షంలో మాంఝీ ఈ ప్రకటన చేశారు. ఎన్‌డీఏ నుంచి వైదొలగి మహా కూటమిలో ఎందుకు చేరుతున్నామో తరువాత వెల్లడిస్తామని చెప్పారు. మాంఝీ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, సామాజిక న్యాయం కోసం అలుపెరుగని పోరాటం సలిపిన మాంఝీ మహా కూటమిలోకి రావడంతో తాము మరింత బలపడతామని ప్రతిపక్ష నేత తేజస్వి యాదవ్ పేర్కొన్నారు. 2015లో నితీష్ కుమార్‌ను సీఎం పీఠంపై తిరిగి ప్రతిష్ఠించేందుకు తనను బలవంతంగా తప్పించడంతో మాంఝీ జేడీ (యూ) నుంచి వైదొలగి హిందుస్థాన్ ఆవామ్ మోర్చాను స్థాపించి ఎన్‌డీఏ భాగస్వామ్య పక్షంగా కొనసాగారు. కాగా, అప్పట్లో మహా కూటమిలో ఉన్న నితీష్ గత ఏడాది జూలైలో ఎన్‌డీఏ పంచన చేరారు.

మత సామరస్యానికి ఇంత కన్నా నిదర్శనమా?



చండీగఢ్ : ఓ మసీదు కోసం బ్రాహ్మణులు స్థలం ఇవ్వగా, దాని నిర్మాణానికి సిక్కులు డబ్బులు సమకూర్చారు. అంతే కాదు, ఆ రెండు మతస్థులు మసీదు నిర్మాణానికి శ్రమదానం కూడా చేస్తున్నారు. పంజాబ్‌లోని బర్నాలా జిల్లా మూమ్ గ్రామంలో ఈ అద్భుతమైన మత సామరస్య దృశ్యం గోచరిస్తోంది. మత సామరస్యానికి ఇది ప్రతీకగా నిలుస్తోంది. ఈ మసీదు నిర్మాణ పనులను దగ్గర ఉండి చూసుకుంటున్న 40 ఏళ్ల నజీమ్ ఖాన్ మాట్లాడుతూ, 'ఇప్పటి వరకు, మా గ్రామంలోని బాబా మొమిన్ షా మందిరం లోపల ఉన్న రెండు గదుల్లో ప్రార్థనలు చేస్తున్నాం. పండిట్ బిరాదరీ కొంత స్థలాన్ని మసీదు కోసం దానం చేయడంతో మేము నిర్మాణాన్ని మొదలుపెట్టాం. వారు స్థలాన్ని ఇవ్వడమే కాకుండా మసీదు నిర్మాణానికి తమ వంతుగా శ్రమదానం చేస్తున్నారు. డబ్బులు కూడా సమకూర్చుతున్నారు' అని సంతృప్తిని, సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ మసీదు నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న సదరు గ్రామంలో ఆయుర్వేద వైద్యుడుగా పని చేస్తున్న పండిట్ పురుషోత్తం లాల్ మాట్లాడుతూ, ఓ పంజాబీగా తమకు సంబంధించినంత వరకు మతాలకు అతీతంగా అందరూ సమానమేనని అన్నారు. రాజకీయ నేతలు వోట్ల కోసం మతాలు, కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతుంటారని, కానీ తాము వారి వలలో పడబోమని మూమ్ గ్రామస్థుడు ఒకరు స్పష్టం చేశాడు. దాదాపు 300 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర ఉన్న ఈ గ్రామానికి శాంతియుత జీవనం, మత సామరస్యత పరంగా గొప్ప చరిత్ర, పేరు ఉన్నాయి.

కోహ్లీ సేనకు జీతాలు పెరగనున్నాయ్!



ముంబయి : టీమిండియా ఆటగాళ్లు త్వరలో శుభవార్త విననున్నారు. ఇంతకీ అదేంటంటే.. టీమిండియా ఆటగాళ్లందరికీ జీతాలు పెరగనున్నాయ్. పెంచిన వేతనాలు అందించేందుకు బీసీసీఐ ఆటగాళ్లను A+, A, Bగా విభజించింది. టెస్టు, వన్డే, టీ20 మూడు ఫార్మాట్లు ఆడే ఆటగాళ్లు +లో చోటు దక్కిం చుకోనున్నట్లు సమాచారం. ఇలా చేస్తే కోహ్లీ, ధావన్, రోహిత్, పాండ్య, భువ నేశ్వర్ తదితర ఆటగాళ్లు భారీగానే వేతనాలు అందుకుంటారు. మార్చి 3న లంక పర్యటన కోసం భారత ఆటగాళ్లు బయలుదేరనున్నారు. ఆటగాళ్లు ఈ పర్యటనకు బయలుదేరే ముందు బీసీసీఐ శుభవార్త ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. మంగళవారం ముంబయిలో జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారట. టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలికిన మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనీ గతంలో అగ్ర జాబితాలో ఉండటంపై పలువురు భిన్నా భిప్రాయాలు వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఏ ఆటగాళ్లు ఏ జాబితాలో చోటు దక్కించుకుని ఎంత మేర అందుకుంటారో తెలియాలంటే బీసీసీఐ ప్రకటించే వరకు వేచి ఉండక తప్పదు.

అన్ని వేళలల్లో దూకుడు పనికిరాదు



మొనాకో : విరాట్ కోహ్లి అంటే దూకుడు.. ఆటలోనైనా సా రథ్యంలోనైనా దూకుడుగా ఉండటం టీమిండియా కెప్టెన్‌కు అలవాటు. ఐతే అన్నివేళలా దూకుడు పనికిరాదని, ఈ విషయంలో కోహ్లికి నియంత్రణ అవసరమని అంటున్నాడు ఆస్ట్రేలియా మాజీ సారథి స్టీవ్ వా. కెప్టెన్‌గా కోహ్లి నేర్చుకునే దశలోనే ఉన్నాడని, ఏది సరైందో త్వరలో తెలుసుకుం టాడని చెప్పాడు. దక్షిణాఫ్రికాలో కోహ్లిని చూశాను. అతడిలో దూకుడు మోతాదు మించిందనిపించింది. కెప్టెన్‌గా అతడు ఇంకా ఎదిగే క్రమంలోనే ఉన్నాడు. ఉత్సాహాన్ని, భావో ద్వేగాలను నియంత్రించుకో వడానికి అతడికి మరికొంత సమయం పడుతుంది. అయినా విరాట్ అంటేనే దూకుడు. అతడు ఆటను అలాగే ఆడతాడు. ఐతే.. జట్టులో అందరూ అతడిలా ఆడలేరన్న సంగతిని గుర్తించాలి. రహానె, పుజరా లాంటి ఆటగాళ్లు ఎంతో ప్రశాంతంగా ఉంటారు. జట్టులో కొందరు భిన్నంగా ఉంటారన్న సంగతి కోహ్లి అర్థం చేసుకోవాలి. అన్ని వేళలా దూకుడుగా ఉంటానంటే కుదరదు. కొన్నిసార్లు నియంత్రించుకోవాలి. కొన్ని సార్లు పెంచాలి. ఎప్పుడు ఏది సరైందన్న సంగతిని తెలుసుకోవాలి అని వివరించాడు. ఆటగాడిగా కోహ్లి అంటే తనకు ఎంతో గౌరవముందని చెప్పాడు. ప్రస్తుతం కోహ్లి జట్టును చక్కగా నడిపిస్తున్నాడు. గొప్ప నైపుణ్య మున్న ఆటగాడు. ఐతే జట్టులోని ఆటగాళ్లందరూ తనను అనుసరించాలని భావిస్తాడు. జట్టు ఎప్పుడూ సానుకూల దృక్పథంతో ఆడాలని, వీలైనంత త్వరగా విజయాన్ని అందుకోవాలని కోరుకుంటాడు అని అన్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో భారత్‌కు కోహ్లినే కీలకమని చెప్పాడు.

మరో ఏడాది కొనసాగుతా



మొనాకో : టీమిండియాసాధించిన ప్రపంచకప్ టోర్నీ మ్యాచ్‌ల్లో హీరో అయిన సిక్సర్ల వీరుడు యువరాజ్‌సింగ్ తన కెరీర్‌కు గుడ్‌బై చెప్పే యోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. మీడియాలో ఎప్పటి నుంచో వస్తున్న రిటైర్‌మెం ట్ ప్రకటనపై యువీ పెదవి విప్పాడు. 2019 తర్వాతే వీడ్కోలు గురించి నిర్ణ యం తీసుకుంటానని ప్రకటించాడు. అదే ఏడాది ఇంగ్లాండ్‌లో ఐసీసీ ప్ర పంచకప్ జరుగుతున్న సంగతి తెలిసిందే. యువీ టీమిండియా తరఫున చి వరి వన్డే 2017 జూన్‌లో ఆడాడు. ఏప్రిల్‌లో ప్రారంభమయ్యే ఇండియన్ ప్రీమియర్ లీగ్ కొత్త సీజన్‌లో మెరుపులు మెరిపించాలని పట్టుదలతో ఉన్నాడు. భారత టీ20 జట్టులో స్థానం పదిలం చేసుకోవాలని కోరుకుం టున్నాడు. మంచి ప్రదర్శనలతో 2019 ప్రపంచకప్‌లో ఆడాలని అనుకుం టున్నాడు. ఐపీఎల్‌లో బాగా ఆడాలని కోరుకుంటున్నాను. 2019 వరకు క్రికెట్ ఆడేందుకు ఐపీఎల్ నాకు కీలకం కానుంది. 2019 వరకు క్రికెట్ ఆడాలన్నది నా ఉద్దేశం. ఇప్పుడు వచ్చే అవకాశాలు, ఆడుతున్న తీరును బట్టే వీడ్కోలు నిర్ణయం తీసుకుంటా అని పద్దెనిమిదో లారెస్ వరల్డ్ స్పోర్ట్స్ అవార్డు వేడుకలకు హాజరైన యువీ అన్నాడు. ఐసీసీ 2011 ప్రపంచకప్ వరకు టీమిండియాలో క్రమం తప్పకుండా ఆడిన యువీకి టెస్టు జట్టులో అనుకున్న రీతిలో అవకాశాలు రాలేదు. నేను అత్యుత్తమంగా ఆడుతున్న తొలి 6-7 ఏళ్లలో నాకు టెస్టుల్లో ఆడే అవకాశం ఎక్కువగా రాలేదు. అప్ప ట్లో దిగ్గజాలంతా టెస్టు జట్టులో ఉండటమే అందుకు కారణం. అంతలోనే క్యాన్సర్ నన్ను వెంటాడింది. అయితే అది రావడం రాకపోవడం నా చేతుల్లో లేనిది అని యువీ వెల్లడించాడు. దక్షిణాఫ్రికా సిరీస్‌లో టీమిండియా అద్భు తంగా ఆడింది. టెస్టు సిరీస్‌లో బాగా పోరాడింది. వన్డేల్లో మాత్రం అదరగొ ట్టింది. పరుగులు చేస్తూ కోహ్లీ జట్టును ముందుండి నడిపించాడు. స్పిన్నర్లు యజువేంద్ర చాహల్, కుల్‌దీప్ యాదవ్ సఫారీలను బాగా ఇబ్బందుల్లోకి నెట్టేశారు. విదేశాల్లో మూడు సిరీస్‌లు ఆడితే రెండు గెలవడం ఆత్మవి శ్వా సం పెంచేదే. అలాగే ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌లో గెలిస్తే ప్రపంచంలోనే ఎక్కడైనా మనం విజయాలు సాధించగలం అన్న విశ్వాసం ఆటగాళ్లకు కలుగు తుంది. అప్పుడు ప్రపంచాన్ని జయించగలం. అండర్-19లో అదరగొట్టిన పృథ్వీషా, శుభ్‌మన్‌గిల్, అభిషేక్ శర్మ త్వరలోనే టీమిండియా తరఫున ఆడతారు. వారు ఎంత బాగా ఆడితే అంత ఎక్కువగా సంపాదించుకోగల రు (ఐపీఎల్‌ను ఉద్దేశించి) అని యువీ ముగించాడు.

ఐపీఎల్-పీఎస్ఎల్

దుబాయ్ : మనదేశంలో జరిగే ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపీఎల్)కు ఎంత ప్రేక్షకాదరణ ఉంటుందో ప్రత్యేకంగా చెప్పుకోనవసరం లేదు. అంతేకాదండోయ్ ప్రపంచ వ్యాప్తంగా అభిమానులను సంపాదించుకుంది. మన ఐపీఎల్ టోర్నీ విజయవంతం కావడంతో పక్కనున్న పాకిస్థాన్.. పీఎస్ఎల్(పాకిస్థాన్ సూపర్ లీగ్)ను ప్రవేశపెట్టింది. ప్రస్తుతం దుబాయ్ వేదికగా 3వ సీజన్‌లో లీగ్‌లు జరుగుతున్నాయి. కొద్ది రోజుల క్రితం ఆరంభ వేడుకలకు సంబంధించిన ఫొటోలను పంచుకుంటూ పాక్ అభిమానులు సామాజిక మాధ్యమాల్లో రెచ్చిపోయారు. ఇప్పుడు భారత్ అభిమానుల వంతు వచ్చింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో పీఎస్ఎల్‌కు సంబంధించిన ఓ ఫొటో చక్కర్లు కొడుతోంది.

కింగ్స్ ఎలెవన్ మద్రాస్



న్యూఢిల్లీ : కింగ్స్ ఎలెవన్ పంజాబ్ గురించి తెలుసు కానీ ఈ కింగ్స్ ఎలెవన్ మద్రాస్ ఏంటా అని అనుకుంటున్నారా!. ఐపీఎల్‌లో కింగ్స్ ఎలెవన్ పంజాబ్ మెంటార్‌గా వ్యవహరిస్తున్న మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ రెండు రోజుల క్రితం పంజాబ్ జట్టు కెప్టెన్‌గా రవిచంద్రన్ అశ్విన్‌ను ఎంచుకున్నట్లు ప్రకటించాడు. స్థానిక ఆటగాడు యువరాజ్ సింగ్‌ను కాదని రవిచంద్రన్ అశ్విన్‌కు అప్పగించడంపై అనేక మంది భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు అభిమానులు సామాజిక మాధ్యమాల ద్వారా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొందరు అభిమానులు మరో అడుగు ముందుకేసి కింగ్స్ ఎలెవన్ పంజాబ్‌గా ఉన్న జట్టు పేరును కింగ్స్ ఎలెవన్ మద్రాస్‌గా మార్చాలని సూచించారు. యువరాజ్‌కు కెప్టెన్సీ అందించకుండా ఫ్రాంఛైజీ మోసం చేసిందని మరికొందరు పేర్కొన్నారు. అశ్విన్‌ను ఎంపిక చేయడంపై సెహ్వాగ్ మాట్లాడుతూ..బౌలర్లు సమర్థవంతంగా జట్టును నడిపించగలరు. అందుకే అతన్ని ఎంపిక చేశాం. యువీ గురించి కూడా చర్చ జరిగింది. అందరి నిర్ణయం మేరకే అశ్విన్‌ను ఎంపిక చేశాం అని వివరణ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 7 నుంచి ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ ప్రారంభంకానుంది. ముంబయి ఇండియన్స్-చెన్నై సూపర్ కింగ్స్ మధ్య తొలి మ్యాచ్ జరగనుంది.

టోక్యో ఒలింపిక్స్ మస్కట్లు విడుదల



టోక్యో : 2020లో నిర్వహించే క్రీడల మహా సంగ్రామం ఒలింపిక్స్‌కు టోక్యో ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం ఇప్పటి నుం చే ఏర్పాట్లు మొదలయ్యాయి. ఈ మహా సంగ్రామం కోసం యావత్తు ప్రపంచంలోని క్రీడాకారులతో పాటు అభిమానులు ఆశగా ఎదురు చూస్తుంటారు. తాజాగా నిర్వాహకులు ఒలింపిక్స్ మస్కట్‌లను ఎంపి క చేశారు. సుమారు రెండు వేలకు పైగా సభ్యులు తమ బుర్రలకు పదునుపెట్టి పలు మస్కట్ల నమూనాలకు నిర్వాహకులకు అందిం చారు. వీటికి ఓటింగ్ నిర్వహించగా.. ఈ ఫొటోలో చూస్తున్న మస్క ట్లకు రికార్డు స్థాయిలో ఓట్లు దక్కాయి. జపాన్ వ్యాప్తంగా ఉన్న విద్యా ర్థులు అధిక సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొన్నారు. తెలుపు, ముదరు నీలం రంగులో ఉన్న మస్కట్ ఒలింపిక్స్‌కు, తెలుపు, గులాబీ రంగు ఉన్న మరో మస్కట్ పారాఒలింపిక్స్‌ను సూచిస్తుందని నిర్వాహకులు వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగగా ఒలింపిక్ మస్కట్లకు మంచి డిమాండ్ ఉంటుంది. కేకులు, బొమ్మలు, ఫుడ్ ఫెస్టివల్స్‌లో ఇవి సందడి చేస్తాయి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044-